Vol. VI
No. 1

Tuesday,
25th July, 1961
3rd Sravana, 1883 S. E.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

### PART II — Proceedings other than Questions and Answers.

CONTENTS

| | Pages. |
|---|---|
| Announcements : | |
| *re* : Panel of Chairmen. | 1 |
| *re* : Committee on Petitions. | 1 |
| *re* : Committee on Assurances. | 2 |
| *re* : Expunging of certain portions from the Assembly Proceedings. | 2 |
| Adjournment Motion: | |
| *re* : Closure of Colleges and Schools in the Twin Cities. | 7 |
| Papers laid on the Table of the House : | |
| The Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Validation) Ordinance 1961. | |
| The Andhra Pradesh General Sales Tax (Amedment) Ordinance 1961. | 9 |
| The Appropriation Accounts of the Government of Andhra Pradesh for 1959-60 and the Audit Report, 1961. | 9 |
| The Finance Accounts 1959-60 of the Government of Andhra Pradesh and the Audit Report, 1960. | 9 |
| The Finance Accounts of the Government of Madras for the year 1959-60 and the Audit Report, 1960. | 9 |
| The Accounts of the Andhra Pradesh State Road Transport Corporation for the period 11th January, 1958 to 31st March, 1958 and for the years 1958-59 and 1959-60. | 9 |

[P. T. O.

CONTENTS—(*Cont.*)

| | | PAGES. |
|---|---|---|
| Presentation of the Reports of the Andhra Pradesh Regional Committee. | .. | 10 |
| Announcement : | | |
| *re* : Address by the Governor. | | 10 |
| Business of the House. | .. | 10 |
| Motion on Address by the Governor. | .. | 11 |

Note:—* at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

GOVERNMENT (TELUGU) PRESS, AMEERPET, HYDERABAD.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*(Part II-Proceedings other than Questions and Answers)*

OFFICIAL REPORT.

---

*First day of the Twelfth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 25th July,* 1961.

The House met at Half Past Eight of the Clock.

*( Mr. Speaker in the Chair )*

*Questions and Answers*

*(See Part I.)*

### ANNOUNCEMENTS

#### *re*: PANEL OF CHAIRMEN

*Mr. Speaker*:—I have nominated the following to be the members of the Panel of Chairmen for the Twelfth Session:

Sri P. Narasinga Rao.

Srimati T. Lakshmikantamma.

Sri P. Rajagopal Naidu.

Sri Putchala Satyanarayana

#### *re*: COMMITTEE ON PETITIONS

*Mr. Speaker*:—I have nominated the following to be the members of the Committee on Petitions for the Twelfth Session;

The Deputy Speaker.

Sri N. C. Seshadri.

Srimati Sumitra Devi.

Sri B. Sankaraiah

Sri D. Kondaiah Chowdary.

The Deputy Speaker will be the Chairman of the Committee.

*re*: COMMITTEE ON ASSURANCES

*Mr. Speaker*:—Under Rule 202-C of the Andhra Pradesh Legislative Assembly Rules, I nominate Sri P. V. Narasimha Rao as Chairman of the Assurances Committee.

The following are the members of the Committee:—

Sri P. V. Narasimha Rao.

Sri K. Vijayabhaskar Reddy.

Sri T. V. Raghavulu.

Sri T. Jalayya.

Sri Peta Bapaiah.

Sri M. Nagi Reddy.

Sri B. V. Sivayya.

ANNOUNCEMENT

*re*: EXPUNGING OF CERTAIN PORTIONS FROM THE ASSEMBLY PROCEEDINGS.

*Mr. Speaker*:— Under Rule 251 of the Andhra Pradesh Legislative Assembly Rules, I have to announce to the House the following : ఈ మధ్య............ [illegible]

There has been an ugly controversy with regard to the motive of the Governor who is the Chancellor of the Andhra University in rejecting a panel of names sent by the Committee and in requiring a fresh panel from them, in which the Vice-President of India and his son have been involved.

I give a ruling that the President of India or Vice-President of India should not be dragged into any controversy unless there is irrebutable and admitted proof like a document or speech or statement. Mere allegations or insinuations without basis or proof should not be allowed.

Of course, Mr. Sundarayya, the leader of the Opposition did not say anything directly against the Vice-President, but the insinuations and other things involve him also directly or indirectly and also they lower the dignity and prestige of the Governor and a Justice of the Supreme Court of India, the latter being a member of the Committee. Therefore I have decided to expunge from the proceedings and records all references to the Vice-President and his son and also the allegations on one side and the replies given by the Ministers as well as the Governor in his letter. This I have done at the request of the Chief Minister, the Leader of the House.

The question is, whether I can do so, after the session is closed. I can do so. I have done already in two cases. In the case of Vysyas, when one hon. member used some defamatory language, on their petition I have ordered expunging of those portions from the records after

some years. Those speeches were made in Kurnool and I ordered expunging of all those portions after we came here, i.e., after the Andhra Pradesh Assembly was formed. In another case also, after the Assembly was closed, I have ordered expunging of the defamatory words regarding 'Vaddars' used by another hon. member. Also I find a case in Lok Sabha in which the Minister for Finance made rather undignified references about the Comptroller and Auditor-General. After the Parliament was closed, there was a representation made to the hon. Speaker of the Lok Sabha by the Comptroller and Auditor-General, and the offending words were all expunged. Therefore, there are precedents and under those precedents I have ordered expunging of all references in our proceedings and records to the Vice-President of India and his son.

I had to do this without informing the House beforehand, because the proceedings were going to the Press and then they would become permanent record. Of course, there is no obligation on me either to inform the House beforehand. The Rule only says.

"If the Speaker is of opinion that a word or words has or have been used in debate which is or are defamatory or indecent, or unparliamentary or undignified,".

At any rate, I found them as 'undignified', if not 'defamatory'

"he may in his discretion, order that such word or words be expunged from the official report of the proceedings of the Assembly and all consequential alterations made in such report.."
So, that I can do at any time—

"..and make an announcement in the Assembly of the fact of his having made such order".

So the Speaker has to announce to the House the fact of his having made such order of expunging, and it is not necessary that I should do so before making such an order. So I have made the necessary order and I am now announcing to the Assembly the fact of having made such order.

It is very unfortunate that the the "Deccan Chronicle" should have published a false report of Sri Sundarayya's speech. It is very unfortunate, very regrettable. Mr. Sundarayya did not refer to the Vice-President at all. That is what he said and also he wanted to contradict the "Deccan Chronicle's" version. It is the "Deccan Chronicle's" version that is the cause of all subsequent troubles. Really it is very bad. I give a warning to the "Deccan Chronicle" that they should be careful.

One thing:—The "Deccan Chronicle" expressed regret. I hope the House will accept the regret.

శ్రీ పి. సుందరయ్య:—(గన్నవరం) అధ్యక్షా! మీరు ఆ భాగాలు తీసివేసి, రీ–ఎడిట్ చేశారు, ఆ విధంగా రీ-ఎడిట్ చేయబడిన కాపీ ఒకటి నాకు వెనువెంటనే ఇవ్వటం అవసరము.

మిస్టర్ స్పీకరు:—గవర్నమెంటు ఇంటర్‌ఫియర్ అయిందా లేదా?—అనే విషయంలో సుందరయ్యగారికి, ప్రభుత్వానికి మధ్య నడచిన కాంట్రవర్షియల్

The Deputy Speaker will be the Chairman of the Committee.

## *re*: COMMITTEE ON ASSURANCES

*Mr. Speaker*:—Under Rule 202-C of the Andhra Pradesh Legislative Assembly Rules, I nominate Sri P. V. Narasimha Rao as Chairman of the Assurances Committee.

The following are the members of the Committee:—

Sri P. V. Narasimha Rao.

Sri K. Vijayabhaskar Reddy.

Sri T. V. Raghavulu.

Sri T. Jalayya.

Sri Peta Bapaiah.

Sri M. Nagi Reddy.

Sri B. V. Sivayya.

## ANNOUNCEMENT

## *re*: EXPUNGING OF CERTAIN PORTIONS FROM THE ASSEMBLY PROCEEDINGS.

*Mr. Speaker*:—Under Rule 251 of the Andhra Pradesh Legislative Assembly Rules, I have to announce to the House the following : ఈ మధ్య............ [illegible]

There has been an ugly controversy with regard to the motive of the Governor who is the Chancellor of the Andhra University in rejecting a panel of names sent by the Committee and in requiring a fresh panel from them, in which the Vice-President of India and his son have been involved.

I give a ruling that the President of India or Vice-President of India should not be dragged into any controversy unless there is irrebutable and admitted proof like a document or speech or statement. Mere allegations or insinuations without basis or proof should not be allowed.

Of course, Mr. Sundarayya, the leader of the Opposition did not say anything directly against the Vice-President, but the insinuations and other things involve him also directly or indirectly and also they lower the dignity and prestige of the Governor and a Justice of the Supreme Court of India, the latter being a member of the Committee. Therefore I have decided to expunge from the proceedings and records all references to the Vice-President and his son and also the allegations on one side and the replies given by the Ministers as well as the Governor in his letter. This I have done at the request of the Chief Minister, the Leader of the House.

The question is, whether I can do so, after the session is closed. I can do so. I have done already in two cases. In the case of Vysyas, when one hon. member used some defamatory language, on their petition I have ordered expunging of those portions from the records after

some years. Those speeches were made in Kurnool and I ordered expunging of all those portions after we came here, i.e., after the Andhra Pradesh Assembly was formed. In another case also, after the Assembly was closed, I have ordered expunging of the defamatory words regarding 'Vaddars' used by another hon. member. Also I find a case in Lok Sabha in which the Minister for Finance made rather undignified references about the Comptroller and Auditor-General. After the Parliament was closed, there was a representation made to the hon. Speaker of the Lok Sabha by the Comptroller and Auditor-General, and the offending words were all expunged. Therefore, there are precedents and under those precedents I have ordered expunging of all references in our proceedings and records to the Vice-President of India and his son.

I had to do this without informing the House beforehand, because the proceedings were going to the Press and then they would become permanent record. Of course, there is no obligation on me either to inform the House beforehand. The Rule only says.

"If the Speaker is of opinion that a word or words has or have been used in debate which is or are defamatory or indecent, or unparliamentary or undignified,".

At any rate, I found them as 'undignified', if not 'defamatory'

"he may in his discretion, order that such word or words be expunged from the official report of the proceedings of the Assembly and all consequential alterations made in such report. ."
So, that I can do at any time—

". . and make an announcement in the Assembly of the fact of his having made such order".

So the Speaker has to announce to the House the fact of his having made such order of expunging, and it is not necessary that I should do so before making such an order. So I have made the necessary order and I am now announcing to the Assembly the fact of having made such order.

It is very unfortunate that the the "Deccan Chronicle" should have published a false report of Sri Sundarayya's speech. It is very unfortunate, very regrettable. Mr. Sundarayya did not refer to the Vice-President at all. That is what he said and also he wanted to contradict the "Deccan Chronicle's" version. It is the "Deccan Chronicle's" version that is the cause of all subsequent troubles. Really it is very bad. I give a warning to the "Deccan Chronicle" that they should be careful.

One thing:—The "Deccan Chronicle" expressed regret. I hope the House will accept the regret.

శ్రీ పి. సుందరయ్య:—(గన్నవరం) అధ్యక్షా! మీరు సభ భాగాలు తీసివేసి, రీ-ఎడిట్ చేశారో, ఆవిధంగా రీ-ఎడిట్ చేయబడిన కాపీ ఒకటి నాకు వెనువెంటనే ఇవ్వటం అవసరము.

మిస్టర్ స్పీకరు:—గవర్నమెంటు ఇంటర్‌ఫియర్ అయిందా లేదా?—అనే విషయంలో సుందరయ్యగారికి, ప్రభుత్వానికి మధ్య నడచిన కాంట్రవర్సియల్

ఇష్యూస్ నేను ముట్టుకోలేదు. ఒక్క Vice-President and his son కు సంబంధించినవి మాత్రం ప్రతిచోటా కొట్టేశాను.

శ్రీ పి. సుందరయ్య:—గవర్నర్ యొక్క లెటర్ లో శ్రీ రాధాకృష్ణన్ గారి మీద నేనేదో ఆపాదించినట్లుగా ఏదో డక్కన్ క్రానికల్ లో వచ్చింది చూసి......

మిస్టర్ స్పీకరు:—అవన్నీ కొట్టేశాను.

శ్రీ పి. సుందరయ్య:—అది సరేనండి. రెండవభాగంలో - వెరిఫికేషన్ చేయకుండా ఇరెస్పాన్సిబుల్ గా gentleman like the leader of the opposition అని అన్నారనుకోండి. ఆ భాగం ఉన్నప్పుడు—

మిస్టర్ స్పీకర్:—బహుశా అదికూడ కొట్టేసిఉంటాను. చూస్తాను. లేకపోతే అదికూడ కొట్టేస్తాను. దానికి ఐతగా మీ (సుందరయ్యగారిమీద) మీద ఉన్నవికూడ కొట్టేస్తాను. నేను చేసింది మీకు తెలియపర్చటం తప్ప, దీనిపైన చర్చ ఏమీలేదు.

'డక్కన్ క్రానికల్' వారు చేసిన పశ్చాత్తాప ప్రకటన మీరంతా అంగీకరిస్తారని నమ్ముతున్నాను. మరునాడే "మేము పొరపాటుపడినాము" అని క్షమాపణ కోరారు కనుక ఊరుకున్నాం లేకపోతే వారిమీద action తీసుకోవలసిందే.

శ్రీ పి. సుందరయ్య:—దానినిగురించి నాకేమి అభ్యంతరంలేదు. ఒక పర్యాయం పత్రికలు పొరపాటుచేస్తే regret చేయడం అనేది ఉన్నది. Debate అంతా జరిగిన తరువాత Times of India మరల నామీద ఆరోపణ చేస్తూ report వ్రాశారు. దానిని contradict చేయమని వాళ్ళకు పంపించాను. ఇంతవరకు contradict చేయలేదు.

మిస్టర్ స్పీకరు:—నాకు చూపించండి. నేను ఆలోచిస్తాను.

శ్రీ పి. సుందరయ్య:—అదేరీతిగా Indian Express, ఆంధ్ర ప్రభ ఈ రకంగా ఆపాదించినట్లు report వ్రాశారు. House లో contradict చేసిన తరువాత కూడ వారు contradict చేయలేదు.

మిస్టర్ స్పీకరు:—నా notice లోకి రాలేదు. వచ్చినట్లయితే తప్పకుండా వాళ్ళకు notice యిస్తాను. 'Indian Express' వారు regret చేయవలె. లేకపోతే House ద్వారా శిక్ష జరుగుతుంది.

ఇక్కడ debates లో మన యిష్టం వచ్చినట్లు మాట్లాడుకుంటాము. సభ్యులు defamatory words ఉపయోగించినా శిక్షలేదు, Speaker బాగా లేదు అని oppose చేయవచ్చు. కాని అంత కంటే ఏవిధమైనటువంటి జవాబుదారీ లేదు. ఏ కోర్టుకూడ శిక్షించ జాలదు. ఎవరిని గురించి అయినా లంచం పుచ్చుకున్నారు అని చెపుతారు. బైట చెపితే defamatory. ఇక్కడ చెప్పవచ్చు.

ఎక్కువగా మాట్లాడి సంబంధం లేనిది ఉంటే అవతలి side వారు, ఇవతలి side వారు చెపుతారు. Speaker వారిని control చేస్తూ ఉంటారు. అటువంటి హక్కు యిక్కడ ఉన్నది. దీనినంతా బైట publish చేయవచ్చునా లేదా అనేది ప్రశ్న. House of Commons లో publish చేయడానికి convention ఏర్పాటుచేశారు. ఇక్కడ ఏమి జరిగినా సరే paper లలో publish చేయవచ్చును. మన proceedings మనం యిక్కడ publish చేసుకుంటాము. Publish చేయవచ్చును అన్నప్పుడు ఎంతో జాగ్రత్తగా చేయాలి. సరిగ ఉన్నది ఉన్నట్లు వ్రాయాలి. Correct reporting is essential. ఏవిధమైన పొరపాటు చేయకూడదు, తప్పు చేయకూడదు. Incorrect and false reporting చాల తప్పు. ఇంకొకటి కూడ Parliamentary practice లో ఉన్నది. ఎవళ్ళనో ఒకళ్ళను తిట్టాలని ఈ ఉపన్యాసాలను ఉపయోగిస్తూ ఉంటారు. Using this speech for defaming some body చాల తప్పు. This reporting, false reporting, unfair reporting, యివన్నీ చాల నేరము. They come under the privileges of the House. దాని క్రింద శిక్షించడానికి మనకు అధికారం ఉన్నది, ఇది చాల ముఖ్యం. లేకపోతే యివన్నీ బైటకు పోతాయేమోనని మెంబర్లను మాట్లాడ వద్దనవలసి వస్తుంది. మాట్లాడడానికి మెంబర్లకు హక్కు ఉన్నది. Reporting కూడ fair గా ఉండాలి. False reporting is a very serious offence. అటువంటిది 'current' పత్రికవారు చేశారు. దానిమీద నేను action పుచ్చుకున్నాను, వారికి notice యిచ్చాను.

"It has been brought to my notice that the 'Current', a weekly from Bombay, which has also circulation in the Andhra Pradesh State, has, in the course of publishing a series of articles under the title of 'Andhra-ki Baaten' published in its issue dated 31st May, 1961 an article from its special Correspondent entitled 'Pressure Politics reign supreme in University affairs', meaning thereby the Andhra University".—It contains certain passages which constitute a false report of Sri P. Sundarayya's speech......

"It is an absolutely false report and a wilful misrepresentation of the speech made by Sri Sundarayya on 18-3-1961 on the floor of the Andhra Pradesh Legislative Assembly Sri Sundarayya did not use in his speech any of the words attributed to him in the passage underlined above. His tape recorded speech, which is a part of the proceedings of the Assembly, does not contain any such words and it is a conclusive proof of the contents of the said passage being absolutely false. The publication of the said passage is a scandalous misrepresentation of what had been said in the debate of the Assembly. The said passage is published under colour of a report of Sri Sundarayya's speech with the malicious motive of bringing into disrepute the Vice-President of India and the Governor of the State, who is the Chancellor of the Andhra University and to commit gross libel against their character and reputation and to earn thereby cheap notoriety. I am strongly of opinion that by publishing the said passage in the Current in its issue of 31st May 1961, the Editor of the Current and its Special Correspondent, who contributed this offending article, committed the

offence of breach of privilege and contempt of the Andhra Pradesh Legislative Assembly (vide May's Parliamentary Practice, 16th Edition-pp. 118 and 119)"......

Show cause why action should not be taken against him ఇదంతా 31st March తోనే close అయింది. సుందరయ్యగారి speech మంత్రుల ఆక్షేపణా గవర్నరుగారి ఉపన్యాసం గురించి 31st March తో అయిపోతే నేను May 5th న expunge చేశాను. May 31st న మళ్ళీ మొదలుపెట్టారు. ఇది ఒక గమ్మత్తు, సరదా, cheap notoriety. ఎవరో ఒక పెద్దవాడిని అంటూఉంటే నలుగురూ నవ్వుతూ ఉంటే తమాషాగా ఉంటుంది. మీ correspondent పేరుకూడా చెప్పాలని 'Current' పత్రిక editor ను అడిగాను.

The Editor of the 'Current' has disclosed the name of the Correspondent and the Correspondent also has sent a letter of apology. They also published an apology in the Current of the 12th July 1961.

శ్రీ పి. సత్యనారాయణ:— ఆ correspondent పేరు ఏమిటి ?

మిస్టర్ స్పీకరు:— శ్రీ జైన్ అనే ఆయన. ఆయన కూడా పొరపాటు అని వ్రాశారు. వాళ్ళు డెక్కన్ క్రానికల్ రిపోర్టును basis గా తీసుకొన్నట్లున్నారు.

## "ANDHRA-KI-BAATEN."

### *"Our error and regrets."*

In the third article of our series entitled 'Andhra-ki-Baaten' published in our issue of May 31, 1961, written by a Special Correspondent, entitled 'Pressure Politics reign supreme in University affairs', our correspondent made reference to a debate on the floor of the Andhra Pradesh Legislative Assembly on University affairs in that State.

By his letter dated June 19, 1961, the Secretary of the State Legislature, has forwarded to us a copy of the proceedings of Shri A. Kaleswara Rao, Speaker of the Andhra Pradesh Legislative Assembly of the same date.

The Honourable Speaker states that Shri P. Sundarayya did not use the words attributed to him by our correspondent. He further also states that a tape record of the speech, which forms part of the proceedings of the Assembly, does not contain the words objected to. The Speaker has asked us to show cause why we should not be proceeded against for breach of privilege and contempt of the House.

We have checked this matter with this special correspondent, Mr. P. C. Jain of Hyderabad. Our correspondent admits having made an unintentional mistake, which is perhaps understandable in view of the fact that the 'Deccan Chronicle' also appears to have made a similar mistake with regard to the same speech. The 'Deccan Chronicle' expressed its regret for having published an incorrect version of this speech. This correction escaped our attention.

We have already written to the Hon'ble Speaker admitting our mistakes for which we unhesitatingly express our unconditional regret.—Editor." అని వుంది. ఆ కరెస్పాండెంటు కూడ నాకు వ్రాశారు. కనుక మీరు దీనిని అంగీకరించవలసిందిగా సభవారిని కోరుతున్నాను. I hope the House will accept this.

The House unanimously accepted the apology of the Editor of the 'Current'.

## ADJOURNMENT MOTIONS *RE*:—CLOSURE OF COLLEGES AND SCHOOLS IN THE TWIN CITIES.

మిస్టర్ స్పీకరు:—శ్రీ రావినారాయణరెడ్డి గారు, శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు గారు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు, శ్రీ రాజగోపాల్ నాయుడు గారు అడ్జర్న్‌మెంటు మోషన్స్ యిచ్చారు.

The adjournment motion given notice of by Sri Ravi Narayana Reddy, Sri CH. Rajeswara Rao and Sri B. Dharmabiksham reads as follows:—

"Under the rules of procedure of our Legislature, we move the following motion of adjournment:—

'This House stands adjourned to discuss the following matter of urgent public importance:

'The University authorities and the State Government have closed down all the educational institutions in Hyderabad and Secunderabad consequent on the college students' agitation against the fee increase by the University. The demand of the College students of the Osmania University area to bring their fees to the old level is quite a genuine and legitimate demand. The University authorities could and should have solved the problem in favour of the students. The situation arising out of the closure of the colleges and schools is extraordinary and is causing immense alarm and agitation to the people and parents of the State.' "

Sri Vavilala Gopalakrishnayya's adjournment motion reads thus:—

"I hereby give notice of my intention to ask for leave to move a motion for the adjournment of the business of the Assembly under Rule 63 of the Andhra Pradesh Legislative Assembly Rules for the purpose of discussing a definite matter of urgent public importance, namely:—

'The closure of the Colleges and Schools in the Twin Cities of Hyderabad and Secunderabad, by the Government and the Osmania University.' "

Similarly, Sri Rajagopal Naidu's adjournment motion says:—

"I beg to move for an adjournment of the business of the Assembly for the the purpose of discussing a definite matter of urgent public importance, namely, the grave situation arising out of the indefinite closure of Colleges and Schools in the twin cities of Hyderabad and Secunderabad."

విద్యాశాఖ మంత్రి (శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు):— నోటీసు యిచ్చిన తరువాత దీనిని డిస్కస్ చేస్తే బాగుంటుందనుకుంటాను.

మిస్టర్ స్పీకర్ — రేపు తీసుకుందాము.

*Sri S. B. P. Pattabhi Rama Rao*:— Sir, I shall explain the matter. The Vice-Chancellor of the University is away from the City. He is expected to return tomorrow evening. If you can take up the matter day after tomorrow, it would be better. I shall get all the latest information by then.

శ్రీ పి. సుందరయ్య:— అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు యిచ్చిన సమాధానాన్నిబట్టి దీనిని యీరోజే చర్చించడానికి అవకాశమివ్వవలసిందిగా కోరుతున్నాను. పత్రికలో మూడురోజులనుండి దీనికి సంబంధించి వార్తలు వస్తూనే వున్నాయి. వైస్-ఛాన్సిలర్ గారు విద్యామంత్రిగారు ఇద్దరూ కూర్చుని, యీ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించడంపోయి — వైస్ - ఛాన్సిలర్ వున్నప్పుడు విద్యామంత్రి లేకపోవడం, విద్యామంత్రి వున్నప్పుడు వైస్-ఛాన్సిలర్ లేకపోవడం జరుగుతున్నది. స్టూడెంట్సు వెళ్లినప్పుడు ఎవరులేరో వారిని వెళ్లి అడగమని సమాధానం వస్తున్నది. స్టూడెంట్సును వారావిధంగా ట్రీట్ చేయవచ్చునేమోగాని, అసెంబ్లీకి కూడ అదేవిధమైన సమాధానం యివ్వడం సమంజసం కాదు. వైస్-ఛాన్సిలర్ నేనేమీచేయలేనని, విద్యామంత్రి విశ్వవిద్యాలయం అటానమస్ గనుక నేనేమీ చేయలేనని సమాధానం చెప్పడంవలన లాభంలేదు. కనుక యీ సమస్యను యీ రోజే చర్చించడానికి అనుమతించవలసిందిగా నేను తమరిని కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— (నందిగామ) వారు చర్చలు జరిపారు; మంత్రిగారివద్ద ఆ సమాచారం కూడ వుంది.

మిస్టర్ స్పీకర్ :— అడ్జర్నమెంటు మోషన్‌కు, ఆ ఇన్‌ఫర్మేషన్‌కు సంబంధం లేదు. నేను యీ నోటీసు ప్రభుత్వం వారికి యిస్తున్నాను. రేపు రాగానే తీసుకుందాము అలవ్ చేయవలయునా, లేదా అనుదానికోసం నేను వాయిదా వేస్తున్నాను. వైస్‌చాన్సిలర్ రానివ్వండి, రాకపోనివ్వండి-దానితో అసెంబ్లీకి సంబంధం లేదు. ఇవాళ మీరు యిచ్చిన అడ్జర్నమెంటు మోషన్నును ప్రభుత్వానికి పంపిస్తున్నాను. రేపు సిద్ధంగా వుండండి.

శ్రీ పి. సుందరయ్య :— అడ్మిట్ చేసిన తరువాత డిస్కషనా?

*Mr. Speaker*:— They are in order. That is all. మీ యిద్దరి అభిప్రాయాలు నేను విన్నతరువాత చెప్పవలసి వుంటుంది. ఇప్పుడు అడ్మిట్ చేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య:— గవర్నమెంటు అబ్జెక్టు చేస్తున్నది, దానికి మీరు రూలింగ్ యివ్వవలసి వుంటుంది.

మిస్టర్ స్పీకర్-చూద్దాం. రేపటికి వాయిదా వేస్తున్నాను.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

The Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Validation) Ordinance, 1961.

*The Deputy Chief Minister (Sri K. V. Ranga Reddy)*:—I lay on the Table under the provisions of Article 213 (2) (*a*) of the Constitution, a copy of the Andhra Pradesh (Telangana area) Tenancy and Agricultural Lands (Validation) Ordinance 1961 (Ordinance No. III of 1961) promulgated by the Governor on 17th June, 1961 after prorogation of the Eleventh Session of the Legislative Assembly and before commencement of Twelfth Session.

*Mr. Speaker*:—Papers Laid on the Table.

*The Andhra Pradesh General Sales Tax (Amendment) Ordinance* 1961.

*The Minister for Finance ( Sri K. Brahmananda Reddy)*:—I lay on the Table under the provisions of Article 213 (2) (*a*) of the Constitution, a copy of the Andhra Pradesh General Sales Tax (Amendment) Ordinance, 1961, (Ordinance II of 1961) promulgated by the Governor after the termination of the Eleventh Session of the Legislative Assembly and before the commencement of Twelfth Session.

*The Appropriation Accounts of the Government of Andhra Pradesh for* 1959-60 *and the Audit Report,* 1961.

I lay on the Table a copy of the Appropriation Accounts of the Government of Andhra Pradesh for 1959-60 and the Audit Report 1961 under clause (2) of Article 151 of the Constitution of India read with Section 23 of the Andhra Pradesh and Madras (Alteration of Boundaries) Act, 1959 (Central Act 56 of 1959).

*The Finance Accounts* 1959-60 *of the Government of Andhra Pradesh and the Audit Report,* 1960.

I lay on the Table a copy of the Finance Accounts 1959-60 of the Government of Andhra Pradesh and the Audit Report 1960 under clauses (2) of Article 151 of the Constitution of India read with section 23 of the Andhra Pradesh and Madras (Alteration of Boundaries) Act, 1959 (Central Act 56 of 1959)

*Mr. Speaker*:—Papers Laid on the Table.

*The Accounts of the Andhra Pradesh State Road Transport Corporation for the period* 11*th January*, 1958 *to* 31*st March*, 1958 *and for the years* 1958-59 *and* 1959-60.

*The Minister for Education and Transport (Sri S. B. P. Pattabhirama Rao)*:—I beg to lay on the Table a copy of the Accounts of the Andhra

Pradesh State Road Transport Corporation for the period 11th Janauary, 1958 to 31st March 1958 and for the years 1958-59 and 1959-60.

*Mr. Speaker*:—Papers Laid on the Table.

## PRESENTATION OF THE REPORTS OF THE ANDHRA PRADESH REGIONAL COMMITTEE.

1. *Sri K. Atchuta Reddy*, (Chairman, Andhra Pradesh Regional Committee).

"Under Rule 164-K of the Andhra Pradesh Legislative Assembly Rules, I beg to present the Report of the Andhra Pradesh Regional Committee on the Andhra Slum Improvement (Acquisition of Land) (Andhra Pradesh Extension and Amendment) Bill, 1960".

2. *Sri K. Atchuta Reddy*, (Chairman, Andhra Pradesh Regional Committee).

"Under Rule 164-K of the Andhra Pradesh Legislative Assembly Rules, I beg to present the report of the Andhra Pradesh Regional Committee on the Hyderabad Municipal Corporation and the Hyderabad District Municipalities (Andhra Pradesh Amendment) Bill, 1960".

*Mr. Speaker*:—Reports presented.

## ANNOUNCEMENT RE. ADDRESS BY THE GOVERNOR.

*Mr. Speaker*:—I have to acquaint the House, that on the afternoon of yesterday viz., on the 24th July 1961, the Governor was pleased to make a speech to the members of this House of which I had, for a greater accuracy obtained a copy and placed it on the Table of the House on the afternoon of yesterday. The amendments to the motion of thanks to the Governor's address will be received by the Secretary up to 3 p.m., on 26-7-1961. The amendments given notice of will be taken up from 27-7-1961.

27 నుంచి తీసుకుందాము, ఈవేళ, రేపు general discussion. Motion of thanks, దానిని second చేయడం వుంటుంది. నాలుగురోజులిస్తాము, అవసరమైతే యింకొకరోజు పొడిగిస్తాము. తరువాత అమెండ్మెంటు మోషన్. విషయం, ఈవారంలో తక్కిన పేమీరావు.

## BUSINESS OF THE HOUSE.

శ్రీ జి. ఎల్లసుందారెడ్డి (కనిగిరి):—అధ్యక్షా, ఈ సమావేశం ఎంతవరకు వుంటుంది?

మిస్టర్ స్పీకర్ :—12 ఆగస్టుతో close చేస్తాము. 13 వ తేదీ ఆదివారం అయినది. 14 న కూడా పెట్టి లాభం లేదు. 15 స్వాతంత్ర్య దినోత్సవం అయింది కాబట్టి సభ్యులందరూ తమతమ నియోజక వర్గాలకు పోయి 15 న జెండా ప్రతిష్ఠాపన చేసుకోడానికి వీలుగా వుంటుంది. I hope the Leader of the House will agree.

ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య) :— అట్లాగే.

మిస్టర్ స్పీకర్ :—ప్రెసిడెంటుగారువస్తే అగస్టు 15 న మనమంతా యిక్కడవుండి జరుపుదామనుకున్నాము. వారు వచ్చినా త్రివేంద్రం వెడుతా మన్నారు. అందువల్ల 12 న close చేయడానికి ప్రతిపక్ష నాయకులకుకూడ అభ్యంతరం వుండదనుకొంటాను.

శ్రీ పి. సుందరయ్య:—నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, మనం తెలుగుభాషను అధికార భాషగా అంగీకరించాము. Report of the Commission for Linguistic Minorities: The total population of the State of Andhra in 1951 is 35-53 millions. Telugu is the language in Andhra area and Urdu in Telangana area. అని separate గా తెలంగాణాకు ఉర్దు అని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :—మీరు వ్రాతమూలకంగా notice యిస్తే చూద్దాము. Leader of the House, Leader of the Opposition — అంతా కూర్చుని చేద్దాము. అవసరమైతే తరువాత అసెంబ్లీముందు పెట్టుదాము.

శ్రీ డి. సంజీవయ్య:—శ్రీ గోపాలకృష్ణయ్యగారు నాకుకూడ వ్రాశారు. నేను వెంటనే కమిషనరుకు వ్రాశాను. అక్కడనుంచి జవాబురాగానే చూద్దాము.

## MOTION ON ADDRESS BY THE GOVERNOR.

*Sri P. V. Narasimha Rao* : (*Manthani*)—Mr. Speaker Sir, I beg to move that an address be presented to the Governor as follows:

"That the members of the Andhra Pradesh Legislative Assembly in this Session are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to both the Houses of the Legislature assembled together on the 24th July, 1961.

*Mr. Speaker*:—Motion moved.

*శ్రీ పి. వి. నరసింహారావు:—అధ్యక్షా, ఈ తీర్మానాన్ని నేను ప్రవేశ పెట్టుతూ కేవలం లాంఛనప్రాయంగా మన గవర్నరుగారికి కృతజ్ఞత తెలుపడం కాక వారి ప్రసంగాన్ని సంపూర్ణంగా క్షుణ్ణంగా చదివిన తరువాత మనస్ఫూర్తిగా ఆ ప్రసంగాన్ని ప్రశంశిస్తున్నాను. దాంట్లో సమగ్రంగావున్న విషయాలను నేను యీ సభవారికి క్లుప్తంగా మనవిచేయ దలచుకున్నాను. వారి ఉపన్యాసంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలను, ఫలితాలను matter of fact గా, ఏమి అతిశయోక్తులు లేకుండా dignified గా వ్రాసినారు. వారు తీసుకున్న ఆర్డరులోనే నేనుకూడ మనవిచేస్తాను.

గవర్నరుగారి ప్రసంగంలో మొట్టమొదట మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శాంతి భద్రతల విషయం పేర్కొన బడింది. శాంతి భద్రతలు ఎంత వరకు నెల కొనివుంటాయో అంతవరకు వాటి ప్రాముఖ్యతను ఎవ్వరమూ గుంర్తించము.

ఒకసారి శాంతిభద్రతలకు భంగం వాటిల్లినట్లయితే మనకు కలిగే ఇబ్బందులు, ప్రజలకు కలిగే కష్టనష్టాలు మన ముందుకు వచ్చి శాంతి భద్రతలు ఎంత ముఖ్యమైనవో మనం గుర్తించడానికి అవకాశం వుంటుంది. మన రాష్ట్రంలో గత 5 సంవత్సరాలుగా శాంతి భద్రతలు చాల సుస్థిరంగా వున్నాయి. శాంతి భద్రతల సుస్థిరత్వము వలననే మన వికాస కార్యక్రమాలను, ప్రభుత్వ యితర కార్యక్రమాలను, ప్రభుత్వ యితర కార్య కలాపాలను చాల శాంతియుతంగా, ఎట్టి వడిదుడుకులు లేకుండా నడుపుకోవడానికి అవకాశం లభించింది. ఇటీవల యితర రాష్ట్రాలలో జరిగినటువంటి దురదృష్టకరమైన సంఘటనలను పరిశీలిస్తే ఆయా రాష్ట్రాలలో వారి వికాస కార్యక్రమాలు ఎంత దెబ్బతిన్నాయో, అక్కడి ప్రజానీకానికి ఎంత కష్టం సంభవించిందో మనకు తెలియకపోలేదు. మనం వార్తా పత్రికలలో చదువుతూనే వున్నాము. అదృష్టవశాత్తు మన రాష్ట్రంలో అటువంటి సంఘటనలేమీ జరుగలేదు. సక్రమంగా, శాంతియుతంగా పనులు సాగించుకొంటూ వచ్చాము, అందువల్ల ప్రభుత్వాన్ని ఎంత అభినందించినా తక్కువేనని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో అప్పుడప్పుడు శాంతి భద్రతలకు భంగం వాటిల్లే పరిస్థితులు ఉత్పన్నం అయ్యేదశ వచ్చినప్పటికీ ప్రభుత్వంవారు చాల ఓపికతో, సమర్థతతోను సమయంలో అదుపులో పెట్టగలిగినందువల్లనే శాంతి భద్రతలకు భంగం రాకుండా వున్నది. అందువల్ల ఈ సందర్భంలో నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

( The Deputy Speaker in the Chair )

రెండవది, గవర్నరుగారు Official language విషయమై చర్చించారు తెలుగు భాష ద్వారానే వీలైనంత త్వరలో అఫీషియల్ బిజినెస్ జరపడానికి మనం ఏర్పాట్లు చేసుకుంటున్నామనే విషయాన్ని ఈ రోజే ప్రశ్నోత్తరాల సందర్భంలో మన ముఖ్యమంత్రిగారు అన్ని వివరాలు చెబుతూ మనకు సెలవిచ్చినారు. కాబట్టి దానిని మరల ఇక్కడ పునరుచ్ఛరించవలసిన అవసరం లేదు అనుకుంటాను. మొత్తానికి ఒకటి మనవి చేస్తున్నాను. తెలుగు భాష ద్వారా మన రాష్ట్రంలో వ్యవహారం జరుగవలెననే కృషిలో ఇంత కాలం జరిగిన కార్యకలాపంలో అందరికంటె అధికమైన credit రావలసి ఉంటే అది తమరికేనని మనవి చేస్తున్నాను. తమరి కృషి ఈ విషయంలో అవిస్మరణీయమైనది. ఆ కృషి తొందరగా ఫలిస్తుందనే ఆశిస్తున్నాను. ఇప్పుడే సెలవిచ్చినట్లు, శాసన సభ dissolve కాకపూర్వమే, వచ్చే అసెంబ్లీ రాకపూర్వమే తెలుగు అన్ని కార్యాలయాలలోను వాడబడడం ప్రారంభమవుతుందని నేను ఆశిస్తున్నాను. ఇందులో కొన్ని సాధక బాధకాలు లేక పోలేదు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో, ఇదివరకే కొందరు గౌరవ సభ్యులు చెప్పినట్లు, ఏ భాషకూడా సరిగా రానటువంటి ప్రభుత్వోద్యోగులు చాలామంది ఉన్నారు. చిన్న ఉద్యోగులకు ఉర్దూ కూడా వచ్చునని నేను అనను, ఇంగ్లీషు భాష సమర్థవంతంగా వస్తుందని అనను. తెలుగు దాదాపు అట్లాగే ఉంది. ఉర్దూనుంచి ఇంగ్లీషుకు మారినప్పుడు ఆరోజు నుంచి ఈ రోజువరకు ఇంగ్లీషు వ్రాసే ప్రయత్నం చేస్తున్నారేకాని ఇంగ్లీషులో [illegible] వ్రాయగలుగుతున్నారని చెప్పడానికి లేదు; ఉర్దూ కూడా మరచిపోయారు. [illegible] అవకాశం లేదు. వీలైనంత త్వరలో వారు తెలుగు నేర్చుకునే

ఏర్పాటు చేస్తే ఇంగ్లీషుకంటె బాగానే తెలుగు నేర్చుకుంటారని నమ్ముతున్నాను. అది ఇక్కడి భాష. తెల్లవారి లేస్తే పాలు అమ్మేవారితోను కూరగాయలమ్మే వారితోను మాట్లాడవలసి ఉంటుంది. అందుచేత ఇంగ్లీషుకంటె తెలుగులోనే తక్కువ ఇబ్బంది ఉంటుందని తెలుగునే తక్కువ కష్టంతో నేర్చుకోగలరనే ఆశ నాకుఉంది. సద్భావం, నేర్చుకుందామనే కుతూహలంవుంటే తప్పకుండా నేర్చుకో గలుగుతారు. రెండు మూడు సంవత్సరాలలోపున తెలుగుభాషను బాగా నేర్చుకుని అధికారిక భాషగా దానిని రూపొందించడంలో పూర్తిగా సహకరిస్తారని ఆశిస్తున్నాను. కాబట్టి ప్రభుత్వంవారు తీసుకున్న చర్యలు చాలా ప్రశంసనీయ మైనవి. తెలుగురానివారికి తెలుగు నేర్పే ఏర్పాట్లుకూడా చేస్తున్నామని అన్నారు. ఆవిధంగా చేయవలెనని పెద్దఎత్తున ఆ ఏర్పాట్లు జరిగి తెలుగురానివారికి బాగా తెలుగు వచ్చేటట్లు ప్రయత్నాలు జరిగితే చాలా త్వరలోనే తెలుగుకు ఏ స్థానం మనం ఇవ్వదలచుకున్నామో ఆ స్థానం తప్పకుండా లభిస్తుందని ఆశిస్తు న్నాను. గవర్నరుగారు తమ ప్రసంగంలో రెండవ పంచవర్ష ప్రణాళిక విషయా లనుకూడా ఉగ్గడించడం జరిగింది, మార్చితో ద్వితీయ ప్రణాళిక అసాంతమైనది. మూడవ ప్రణాళిక ప్రథమ సంవత్సరంలో ఉన్నాము. రెండవ ప్రణాళికకు సంబంధించిన అంకెలు, వివరాలు సేకరించబడుతున్నాయి. Final picture మన ముందుకు ఇంకా రాకపోయినా మొత్తానికి ఎంతఖర్చు అయినది, ఎంత outlay అయినది, ఎక్కువైనదా, తక్కువైనదా వీటిని గురించి మనం స్థూలంగా కొన్ని అంకెలను మాత్రం చెప్పుకునే స్థితిలో ఉన్నాము. గవర్నరుగారి ప్రసంగంలో 104 % మనరాష్ట్రంలో ఖర్చు జరిగిందని చెప్పడంజరిగింది. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలోకూడా కేటాయించబడిన మొత్తంకంటె దాదాపు 4 కోట్ల రూపాయిలు అధికంగా, అదనంగా ఖర్చుచేయడం జరిగింది. తెలంగాణా ప్రజల శ్రేయస్సుకొరకు ఆప్రాంతానికి సంబంధించిన కార్యక్రమాలు తీసుకోవడంవల్ల అది జరిగిందని వారుచెప్పారు. రీజియనల్ కమిటీలోకూడా ఈ విషయాన్ని మేము తుణ్ణంగా చర్చించి ఏమేమి ఖర్చులు జరిగినవో, ఏమి ఖర్చులు జరుగలేదో- ఈ విషయాలన్నీ చర్చించడంజరిగింది. పరిశీలిస్తున్నాము. కొంతవరకు పరిశీలించాము కూడా, కాని తెలంగాణా ప్రాంతంవారికి కొన్ని ఇబ్బందులు అప్పుడప్పుడు వస్తున్నాయి. రీజియనల్ కమిటీ వారిచ్చిన సలహాలు పాటించి వీలైనంతవరకు ప్రభుత్వం కార్యకలాపాలు జరుపుతున్నారు. ఇంకా సలహాలు వస్తూనే ఉన్నాయి. ఇది ఎప్పుడూ జరిగే కార్యక్రమం కనుక తెలంగాణా ప్రాంతానికి సంబంధించినంతవరకు గవర్నరుగారు ఒక విషయం సెలవిచ్చారు. ఆఖరు sentence లో ఉంది.

"At the same time, there is no justification for self complicency as it is the bounden duty of everyone of us to pay additional attention to the less developed areas in our State and bring them to the level of the more developed ones."

తెలంగాణాలో ఎంత ఖర్చు అయినది, ఎంత ఖర్చు కావలసి ఉండె, ఎంత ఖర్చు కాలేదు – ఈ విషయాలలో మనకు ఎన్నయినా అభిప్రాయాలుండవచ్చును. వాటిని చర్చించుకోవచ్చును. ఇది ఎప్పుడూ ధారా వాహకంగా జరిగే కార్య క్రమమే. కాని ఏ సెంటిమెంటు నయితే గవర్నరుగారు ఆఖరున express

చేసారో - ఎంత ఖర్చు చేసినా తెలంగాణాకు అది తక్కువే; complacent గా ఉండడానికి లేదు; నాలుగైదు కోట్లు అదనంగా ఖర్చు చేసామన్నంత మాత్రాన తెలంగాణా ప్రజలను ఉద్ధరించడం జరిగింది అనుకోడానికి వీలులేదు; ఇంకా చేయవలసి ఉన్నది; తెలంగాణా వెనుకబడిన ప్రాంతం కనుక ఆ ప్రాంతం ఇతర ప్రాంతాలతో సమానమైన స్థితికి వచ్చే వరకు మనం చేస్తూ ఉండవలసిందేనని వారు చెప్పినది చాలా ప్రశంసనీయమైన సెంటిమెంటు, దానితో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. తెలంగాణా ప్రజలుకూడా అందుకు హర్షిస్తారని మనవి చేస్తున్నాను. దానికోరకు మనం కావలసిన ఏర్పాట్లు చేసుకోవలసి ఉంది. రీజియనల్ కమిటీ, దానికి సంబంధించిన సబ్ కమిటీలు, ప్రభుత్వం, డిపార్టుమెంటులు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు అందరూ సహకరిస్తేనే వెనుకబడిన ప్రాంతం ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది కాని ఎవరి సహకారం రాకపోయినా అంతా కుంటుపడిపోయే ప్రమాదం ఉంది, కనుక, నేను మనవిచేసేది ఏమిటంటే, ఇంతవరకు జరిగిన కార్యకలాపం బాగానే జరిగినా అక్కడక్కడ కొన్ని hitches రావడం తటస్థిస్తోంది, అటువంటి చెక్కడ ఉన్నాయో ప్రభుత్వం సంపూర్ణంగా పరిశీలించి అవి లేకుండా చేయడం, ఇకముందైనా రీజియనల్ కమిటీకి ప్రభుత్వ యంత్రాంగానికి మధ్యవుండే సహకారం ఏవిధమైన ఆటంకం లేకుండా, ఇబ్బంది లేకుండా, ముందుకు సాగే ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది. రీజియనల్ కమిటీ తరఫునుంచి ఎటువంటి ఇబ్బంది ఉండదు, సహకరిస్తారు. సూచనలు ఇస్తుంటారు. అన్ని సూచనలు ఒప్పుకుని తీరవలెనని ప్రతిబంధకం లేకపోయినా by and large తెలంగాణా ప్రజలకు కావలసిన ముఖ్య అవసరాలు చేయడంలో ప్రభుత్వం ఎంత తొందరగా చర్యలు తీసుకుంటే అంత తొందరగాను తెలంగాణా, ఆంధ్ర ఉభయ ప్రాంతాల మధ్య emotional integration - భావనాత్మకమైన ఏకీకరణ రావడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. మూడవ ప్రణాళిక యొక్క రూపురేఖలు మనకు కొంతవరకు అప్పుడే కానవస్తున్నాయి. ప్రతి డిపార్టుమెంటుకు సంబంధించిన వివరాలు మనముందుకు రాకపోయినా, స్థూలంగా మన రాష్ట్రానికి 305 కోట్లు కేటాయించామని అందులో 200 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తుందని మిగిలినది ఇక్కడే సమకూర్చుకోవాలని చెప్పారు, గవర్నరు గారి ప్రసంగంలోను అదే ఉంది. 200 కోట్లు కేంద్ర ప్రభుత్వంనుంచి వస్తే అది చాలా పెద్ద మొత్తంగా నేను భావించడం లేదు. ఆంధ్ర ప్రదేశ్ potentialities, అవసరాలు దృష్టిలో ఉంచుకుంటే ఒక self - sustaining economy ఈ ఖర్చుతో ఏర్పడుతుందని నమ్మకం కలగడం లేదు. మన రాష్ట్ర ప్రభుత్వం తరఫునుంచి దాదాపు అయిదారువందల కోట్లు విలువచేసే స్కీములను పంపిస్తే వాటిని కత్తిరించి ఆఖరుకు 305 కోట్ల రూపాయలను తీసుకురావడం జరిగింది, over all picture ను బట్టి, దేశం అంతటా వుండే అవసరాలనుబట్టి, అందుబాటులో వుండే డబ్బునుబట్టి మనకుఇవ్వడం జరిగిందని గవర్నరుగారు చెప్పడం బాగానే ఉంది. నిజమే కావచ్చు. కాని ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి ఈ 805 కోట్లతో గవర్నరుగారి ఉపన్యాసంలో అన్న self-sustaining economy తే గలుగుతామనే విషయంలో నమ్మకం కలగడం లేదు. కాబట్టి దానిని ప్రభుత్వంవారు పరిశీలించవలెను. ఇతర అవకాశాలుంటే వీలైనంతవరకు

ఎక్కువ డబ్బు సంపాదించుకునే ప్రయత్నాలు చేయాలి. ఈ 305 కోట్లు వీలైనంత త్వరలో సకాలంలో మనకు వచ్చే ప్రయత్నాలు చేయాలి. మన రాష్ట్రంనుంచి కావలసిన 305 కోట్లు ఎట్లా దొరుకుతుంది, దానికొరకు ప్రపోజల్సు ఏమిటో శాసనసభ ముందుకు వచ్చినపుడు ఆలోచించడానికి ఆమోదించడానికి అవకాశం ఉంటుంది. ఈ 305 కోట్లను సేకరించే విషయంలో వీలైనంతవరకు మోయగలిగిన వారిపై భారం మోపి సామాన్య ప్రజానీకంపై ఎక్కువ భారం పడకుండా చూస్తారని నమ్ముతున్నాను.

అవన్నీ మనముందు ప్రపోజల్సు లేవు కనుక యేమీ చెప్పడానికి అవకాశం లేదు. కాని మన ప్రభుత్వం శ్రద్ధతో ఆ ప్రపోజల్సు అన్నిటినీ రూపొందిస్తోందని మనవిచేస్తున్నాను. ఇక 305 కోట్ల కేటాయింపు ముఖ్యంగా మూడు items పైననే చాల ఎక్కువగా కేటాయించడం జరిగింది. 73 కోట్లు వ్యవసాయ కార్యక్రమానికి, 76 కోట్లు నీటిపారుదలకు, 65 కోట్లు విద్యుచ్ఛక్తికి, 60 కోట్లు సోషల్ సర్వీసెస్‌కి తక్కినవన్నీ కూడా కొద్దికొద్ది మొత్తాలే. పెద్ద మొత్తాలలో ముఖ్యంగా ఇరిగేషన్‌కు సంబంధించినంతవరకు నాగార్జునసాగర్, తుంగభద్ర యీరెండు మాత్రమే చాల ఎక్కువ 53 కోట్లవరకు consume చేస్తున్నవి. ఈరెండింటికి అయేఖర్చులు సగంభాగం కూడా యితర స్కీములన్నింటికీ కలిపి లేదని మనవిచేస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో తెలంగాణా ప్రజానీకం ఎంతోకాలంనుంచి ఆశిస్తున్న పోచంపాడు ప్రాజెక్టుకు యిప్పటికి మంజూరు వస్తుందని ఆశిస్తున్నాను. మంజూరు వచ్చినప్పటికీ మనం మాత్రం 4 కోట్లు మాత్రమే మూడవ పంచవర్ష ప్రణాళికలో కేటాయించుకున్నాం. ఇది తెలంగాణా ప్రజలకు సంతృప్తికరంగా లేదు అని మనవిచేస్తున్నాను. నాగార్జున సాగర్ ప్రాజెక్టు మొదట ప్రారంభించినప్పుడు పది పన్నెండు సంవత్సరాలు పని జరుగుతుందని అనుకుని ప్రారంభించినాం. ఇది అంత పెద్ద ప్రాజెక్టుకాదు. మధ్య తరహా ప్రాజెక్టు, మూడు సంవత్సరాలలోగా పూర్తిచేస్తామని ఇంజనీర్లు హామీ యిచ్చారు. మూడు, నాలుగు సంవత్సరాలలో రైతులకు ఫలితాలు లభిస్తాయని హామీ యిచ్చారు. అలాంటప్పుడు మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో పూర్తిచేసి దాని ఫలితాలను ప్రజలకు అందించడానికి ప్రయత్నం చేయడం చాల ముఖ్యమైన విషయం. కాని ప్రభుత్వంవారు కేటాయించడంలో యింతవరకు నాలుగుకోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. దానివల్ల ఏమాత్రం పని జరగదు. అది అసమగ్రంగాను, అసంపూర్ణంగాను ఉంది. పోచంపాడు ప్రాజెక్టువంటి మీడియంసైజు ప్రాజెక్టు రెండు, మూడు పంచవర్ష ప్రణాళికలు వరకు పొడిగిస్తే పెద్దపెద్ద ప్రాజెక్టుల సంగతి ఊహించుకోవచ్చు. అందుచేత కనీసం పోచంపాడు ప్రాజెక్టు వరకైనా మూడవ పంచవర్ష ప్రణాళికా కాలం అంతమయేలోగా పూర్తిచేసేటట్లు కేటాయింపులను సవరించి ఆడబ్బును సమకూర్చే ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. అదికాకపోతే తెలంగాణా ప్రజలలో చాల నిరుత్సాహం వస్తుంది. అసంతృప్తి వస్తుంది. ఇది ప్రభుత్వానికి తెలియని విషయంకాదు. దీనిని ప్రత్యేకంగా పరిశీలించి తెలంగాణాకు additional resources ఉంటే వాటినికూడా tap చేసిపోచంపాడు ప్రాజెక్టును మూడవ ప్లాను ముగిసేలోగా తప్పకుండా పూర్తిచేయాలని మనవి

చేస్తున్నాను. విద్యుచ్ఛక్తికి 65 కోట్లు ఖర్చుచేస్తారని గవర్నరుగారి ప్రసంగంలో ఉంది. ఇంతవరకు 3281 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా జరిగిందని చెప్పినారు. 3281 గ్రామాలు యింతవరకు విద్యుచ్ఛక్తిని పొందినాయి. అందుకని 65 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తే యింకా ఎన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి లభిస్తుందో గవర్నరుగారి ప్రసంగంలో చెప్పలేదు. ఇదివరకు మొదటి రెండు ప్రణాళికలలో జరిగిన కేటాయింపు ఖర్చు చూస్తే మూడవ పంచవర్ష ప్రణాళికలో 65 కోట్లు చాలవు అని నాకు అనిపిస్తోంది. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో పెద్ద ప్రాజెక్టులు లేని ప్రాంతాలలో irigation sources, water supply లేని ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి యిచ్చినట్టయితే మిగిలిన ప్రాంతాలకు యివ్వడం ముఖ్యమని దాదాపు ప్రతి సంవత్సరం బడ్జెటు సందర్భంలో నేటికి ఎప్పుడుపెట్టినా అప్పుడు శాసనసభ్యులు చెబుతూనే ఉన్నారు. ప్రభుత్వంవారు కూడా వీలయినంత త్వరలో యివ్వాలని ప్రయత్నంచేస్తున్నారు. కాని యింతవరకు చెప్పుకోతగ్గ ఫలితాన్ని లభించినాయని అనుకోవడం లేదు. ఏ ప్రాంతానికి ఎంత విద్యుచ్ఛక్తి యిస్తున్నాం ఏ ప్రాంతంలో ఏ పరిస్థితి ఉంది అనే విషయాన్ని పరిశీలించినప్పుడు 65 కోట్ల కేటాయింపు చాలదని అంటాను. ఇంతకన్న ఎక్కువ కేటాయింపు చేయవలసి వస్తే 65 కోట్ల రూపాయలను వెనుకబడ్డ ప్రాంతాలకు ప్రాజెక్టులేని ప్రాంతాలకు lift irrigation తప్ప వేరే గత్యంతరం లేని ప్రాంతాలకు priority యివ్వడం చాలా అవసరం. పరిశ్రమల విషయంలో గవర్నరుగారి ప్రసంగంలో కొన్ని ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభించినప్పటినుంచి ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలపైన కొంత దృష్టి కేంద్రీకృతం జరుగుతూ వచ్చింది. అప్పటికి పారిశ్రామికంగా మన రాష్ట్రం చాల వెనుకబడి ఉన్నమాట నిజమే అయినప్పటికి మనఅందరికి శాసనసభ్యులకు ప్రభుత్వాధికారులకు ప్రజానీకానికి పరిశ్రమలు మనరాష్ట్రంలో నెలకొల్పబడాలనే కుతూహలం యిప్పుడిప్పుడే ప్రారంభమైనది. చాలచోట్ల కొత్త కొత్త పరిశ్రమలు వస్తున్నాయి. అయినా మనం చాలా వెనుకబడి ఉన్నాం. బొంబాయి, యు. పి. మొదలైన రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఆంధ్రప్రదేశ్ చాల వెనుకబడి ఉన్నదనే విషయం అందరికి తెలుసును. అందుకని మనప్రభుత్వం పరిశ్రమలకు సంబంధించిన కొన్ని కార్పొరేషన్లను ఏర్పాటు చేసినది. ఆ కార్పొరేషన్లు యిప్పుడిప్పుడే అస్తిత్వంలోకి వచ్చినాయి. పని ప్రారంభించలేదు అనుకుంటాను. వాటి ప్రయోజనంగురించి యిప్పుడే చెప్పడం premature అవుతుంది. పరిశ్రమల కార్యక్రమాన్ని గట్టిగాచేపట్టాలనే ఒకఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందనేవిషయం రుజువవుతోంది. Industrial Development Corporation, Mining Corporation, Small Scale Industrial Development Corporation, Khadi and Village Industries Boardమాదిరిగా Leather Tanning Board అతిత్వరలో తాలూకాల్లో నెలకొల్పబోతున్నామని ప్రకటించారు. సంస్థలన్నీ గట్టిగా పనిచేయడానికి ఏర్పాటులన్నీ ప్రభుత్వంవారు అందుబాటులోకి తెస్తే ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలలోగా యివన్నీ గట్టిగా పనిచేస్తే పారిశ్రామికంగా మనరాష్ట్రం కొంత ముందుకు వెళ్లడానికి అవకాశముందని నేను అనుకుంటున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో కొత్తగూడెం, విశాఖపట్నంలలో ప్రారంభించబడే

ఎరువుల ఫ్యాక్టరీ విషయంకూడా చెప్పడం జరిగింది. ముఖ్యంగా విశాఖ పట్టణంలో అమ్మోనియం ఫాస్ఫేటు తయారు చేస్తారని చెప్పడం ముదావహం. అమ్మోనియా సల్ఫేటు సూపరు ఫాస్ఫేటు వేరువేరుగా తెచ్చుకోవలసి రావడం వల్ల రైతులకు యింతవరకు యిబ్బందిగా ఉండేది. అమ్మోనియా సల్ఫేటు దొరికితే సూపరు ఫాస్ఫేటు దొరకక పోవడం సూపరు ఫాస్ఫేటు దొరికితే అమ్మోనియా సల్ఫేటు దొరకకపోవడం జరుగుతూ ఉండడంవల్ల రైతులు యిబ్బందిపడేవారు. కేవలం సూపర్ ఫాస్ఫేటు వాడినంత మాత్రాన సరియైన ఫలితాలు దొరకడంలేదు. కేరళలో మొట్టమొదట అమ్మోనియా ఫాస్ఫేటు యొక్క కార్ఖానా ప్రారంభించారు. మనరాష్ట్రంలో కూడా విశాఖపట్నంలో ప్రారంభించ బోతున్నారు. ఇది నిజంగా రైతులకు శుభసూచకమైన వార్తని నేను అనుకుంటాను. ఈరెండు ఫ్యాక్టరీలు వీలయినంత త్వరగా ప్రారంభించ బడతాయనీ, వాటివల్ల రైతులకు ఎరువుల కొరత చాలవరకు తీరుతుందనీ ఆశిస్తున్నాను.

ఇక, మన ప్రభుత్వం వారు ఇక్కడ పిగ్ ఐరన్ ఫ్యాక్టరీ నెలకొల్పుతామని వాగ్దానం చేశారు. ఆ విషయం గవర్నరుగారి ప్రసంగంలో వుంది. వారు ఏ పరిశీలనలు చేస్తున్నారో వాటిని త్వరలోనే ముగించి ఫ్యాక్టరీని వెంటనే ప్రారంభింపచేస్తారని నేను ఆశిస్తున్నాను.

ఒక్కవిషయం మాత్రం నేను చెప్పకతప్పదు. హెవీ ఎలక్ట్రికల్స్ విషయంలో కొన్నివార్తలు విన్నాము. చాలాకాలంనుండి దానికోరకు ఎదురుచూస్తున్నాము. హైదరాబాదులో కేంద్రప్రభుత్వం వారు ఏదో ఒక పరిశ్రమను నెలకొల్పుతామని చెప్పటం, సాంకేతిక నిపుణులను ఇక్కడకు పంపటం, వారిక్కడకు వచ్చి ఇక్కడ భూమి, ఇతరమైన పరిస్థితులు బాగున్నాయని రిపోర్టు ఇవ్వటం జరిగింది. సామాన్యంగా ప్రతిదానికి ఇట్లాగే నిపుణులను పంపటం, తీరా సమయానికి మనకు ఇవ్వకుండాపోవటం పరిపాటి అయిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ పరిశీలకులు వచ్చిన సంఖ్యచూస్తే ఎన్నో పరిశ్రమలు ఈపాటికే ఎన్నో స్థాపించవలసివుండేవి. కాని అవేవీ జరగలేదు, కాని ఇప్పుడు ఎంతో కష్టంమీద భారీ పరిశ్రమల కర్మాగారం ఇక్కడ వస్తుందని అనుకొంటే వార్తాపత్రికలలో దానిని రెండుగా కత్తిరించి బాయిలర్స్‌కు సంబంధించినంతవరకు మద్రాసురాష్ట్రానికి ఇచ్చి, హెవీ ఎలక్ట్రికల్స్‌ను ఇక్కడ నెలకొల్పుతామన్నట్లు వార్త వచ్చింది. అదే నిజమైతే అది చాలా దురదృష్టకరమైన విషయం. ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వవలసిన పరిస్థితి వచ్చినప్పుడు ఎంత తక్కువ వీలు అయితే అంత తక్కువగా ఇవ్వటమో లేక బాయిలర్స్‌కు సంబంధించి ప్రత్యేక అనుకూలత మద్రాసు రాష్ట్రంలో ఏమైన వున్నదో మనకు తెలియదు. మొన్న మొన్నటివరకు అది పూర్తి బృహత్పథకంగా వుంటూవచ్చింది. బాయిలర్స్‌ను, హెవీ ఎలక్ట్రికల్స్‌ను అట్లాగే వుంచుతామని ఆ రెండింటిని బైఫర్కేట్ చేయటం జరగదని చాలామంది హామీ ఇస్తూవచ్చారు. కాని ఇటీవల వార్తాపత్రికలలో చదివిన వార్తలను బట్టి వాటిని రెండుగా చీల్చటం జరిగిందని తెలుస్తున్నది. బహుశా హెవీ ఎలక్ట్రికల్స్ కూడా మద్రాసు రాష్ట్రానికే పోయివుండేదేమో? సాంకేతిక నిపుణులు అక్కడ వల్లకాదనటం వల్ల ఇక్కడకు వచ్చిందేమోఅని అనుకోవాల్సి వస్తున్నది. మన ప్రభుత్వంవారు దీనిని

సీరియస్‌గా టేకప్ చేసి కాలహరణం కాకుండా పూర్తి ఫ్యాక్టరీ 45 కోట్లతో అయ్యే ఫ్యాక్టరీయే హైదరాబాదులో నెలకొల్పబడుటకు ప్రయత్నములు చేయాలి.

సింథెటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ ఏదో వస్తూవుంది. అది బ్రహ్మాండమైన ఫ్యాక్టరీ ఏమీకాదు. ఎదో ఇచ్చామని చెప్పటానికి ఇక్కడొకటి పెట్టారు. ఆపని తొందరలోనే పూర్తి అవుతుందని ఆశిస్తున్నాను.

గవర్నరుగారు తమ ప్రసంగంలో విద్యావిషయాన్ని గురించి చెప్పారు. మూడవ పంచవర్ష ప్రణాళికలో 6 నుండి 11 సంవత్సరముల లోపుగల బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్య గరపాలని నిర్ణయించటం జరిగింది. దానికి సంబంధించిన శాసనాన్ని కూడా ఈ శాసనసభలో మనం పాస్ చేసుకొన్నాము. అది ఇప్పుడు శాసనంగా వుంది. అది అమలు జరుగుతూవుంది. దానినిగురించి ఒకటి రెండు విషయాలు మనవిచేయదలచుకొన్నాను. నిర్బంధ విద్యకు సంబంధించిన యాక్టు వెనుకబడిన ప్రాంతాలకు వర్తిస్తుంది. ముందుపడిన ప్రాంతాలలో ఎవరిని బలవంతపెట్టవలసిన అవసరం వుండదు. ఇది ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకే వర్తిస్తుంది. అంతేకాదు, వెనుకబడిన వర్గాలకే వర్తిస్తుంది. ఈ రెండింటికి సంబంధించే ఇబ్బందులుకూడా వున్నాయి. వెనుకబడిన వర్గాలవారు తమ పిల్లలను పంపాలంటే ఇబ్బంది అవుతుంది. వెనుకబడిన ప్రాంతాలలో అమలు జరపటం ఇబ్బంది అవుతుంది. యాక్టులో వున్న ప్రకారం వెనుకబడిన ప్రాంతాలలో పాఠశాలలు తెరవటం ఇబ్బంది అవుతుంది. అడవి ప్రాంతాలలో ఒక గ్రామానికి మరొక గ్రామానికి 3,5,6 మైళ్ళదూరం వుంటుంది. ఒకొక్కగ్రామంలో పాఠశాల పెట్టటానికి వీలుండదు. ఒక గ్రామాన్ని కేంద్రం చేసి పాఠశాల పెడితే 5,6 మైళ్ళ నుండి పిల్లలు రావటానికి ఇబ్బంది వుంటుంది. ఈవిధంగా లోకల్ డిఫికల్టీస్ వస్తాయని మనవిచేస్తున్నాను. కనీసం ఏవిధంగా ఈ కష్టాలను పరిష్కరించాలనేది విద్యామంత్రిగారు ఇంతవరకు ఆలోచించినట్లు లేదు. తెలంగాణా రీజినల్ కమిటీ ఎడ్యుకేషనల్ సబ్ కమిటీ ఇటువంటి ఇబ్బందులు వుంటాయని చెప్పటం జరిగింది. అటు వాటినన్నింటిని ఆలోచిస్తామని హామీ ఇచ్చారు కాని ఏమీ జరగలేదు. ఈ పరిస్థితులను బాగా అవగాహన చేసుకొని 200 జనాభా వుంటేనే పాఠశాల పెడుతాము, లేకపోతే పెట్టము అనే రూల్‌ను సవరించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఈ యాక్టుకు [illegible] రూల్స్, నిబంధనలు మేము స్టడీచేసి చూశాము, మేము చూసి [illegible] బాగానే వున్నాయి. కాని వాటిని అమలు జరపటంలో చాలా [illegible] ఫుల్‌గా వ్యవహరించవలసివుంటుందని నేను అనుకొంటున్నాను. [illegible] సంవత్సరాలలో శాసనాన్ని ఎట్లా అమలు జరుపుతాము? ఏ ఫలితాలు [illegible] భవిష్యత్తు ఆధారపడివుంటుందని [illegible] తీర్చుకోటానికి [illegible] [illegible]

ఇక, ఆంధ్రప్రదేశ్ లోని ప్రజానీకాన్ని దాదాపు ఒక సంవత్సరం నుంచి కలవరపెడుతున్న విషయం, ఇటీవల కలవరాన్ని హెచ్చుచేసిన విషయాన్ని గవర్నరుగారు తమ ప్రసంగంలో చాలా కొద్ది శబ్దాలలో చాలా జాగ్రత్తగా పేర్కొన్నారు. అది కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీ సమస్య. గవర్నర్ గారు మనకు ఇచ్చిన హామీని బట్టి ఊహాస్తునే పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులను ఎందుకు ఆపటం జరిగిందో ఎవరికీ అర్థం కాక అందరూ సతమతమవుతున్నారు. భారతప్రభుత్వం హామీ ఇచ్చిందని వారు స్పష్టంగా చెప్పారని, ఇదివరకు జరిగిన ఒప్పందాలనన్నింటిని ముట్టుకోకుండా అదనంగా ఎంత నీరు మనకు లభ్యమవుతుందనే విషయం పరిశీలించటానికి గుల్హాటీ కమీషన్ ను వేశారు కాని అంతకంటె ఏమీలేదని వారి ప్రసంగంలో వుంది. ఇటీవల పత్రికలలో చదవటం గుల్హాటీ కమీషన్, ముఖ్యంగా గుల్హాటీ అనే ఆయన అక్కడక్కడచేస్తున్న ప్రకటనలను బట్టి, ఆశ్చర్యకరమైన, సజెస్టివ్ గా చెబుతున్న విషయాలను బట్టి ఈ విషయం సింపుల్ గా లేదనే సందేహం చాలావరకు కలుగుతున్నది. అది సందేహమే అయితే మేము సంతోషించవలసిందే. మన ప్రభుత్వం మాత్రం అదే స్టాండ్ పై నిలవాల్సివుంటుందని మనవిచేస్తున్నాను. నేను మరో విషయంకూడా మనవి చేయదలచు కొన్నాను. మనం పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులను సాధించనిదే ప్రజల ముందుకు ధైర్యంగా పోలేమోననే భయం నాకుంది. ఏపార్టీ అయినాసరే, మనం ఇవి వస్తాయని ప్రజలతో చెబుతున్నాము. మనపై వారు విశ్వాసం వుంచారు. ఆ విశ్వాసానికి ఘాతుకంగా ఈనాడు ఇది రాదని చెబితే వారికెంతో నైరాశ్యం కల్గుతుందేమో. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ కు ఇర్రెపరబుల్ లాస్ అవుతుందేమోనని చాలా మంది భయపడుతున్నారు. ఈ విషయంపై ఇంతకంటె ఎక్కువ చెప్పటానికి నేను తయారుగాలేను. చెప్పటం సమంజసంగా కూడా వుండదేమోనని నేను అనుకొంటున్నాను. ఇది ఏస్టేజ్ లో వున్నదో దానికి అధికంగా ఉపన్యాసం చేయటం మంచిది కాదనే నమ్మకం నాకుంది. మన ప్రభుత్వం మనకేమీ నష్టం కలుగకుండా చేస్తుంది అనే నమ్మకం నాకుంది. మన ప్రభుత్వం చేసే ప్రయత్నాలకు శాసనసభ్యులందరు, ప్రజానీకం అంతా అండగా వుంటారు. ఆంధ్రప్రదేశ్ కు నష్టం కలుగదనే నమ్మకం నాకుంది. ఒక విషయాన్ని ప్రభుత్వానికి మనవిచేయదలచుకొన్నాను. There is many a slip between the cup and the lip. ఎక్కడ ఎప్పుడు ఏమి స్లిప్ జర్గుతుందో వేయికళ్ళతో చూడటం అవసరం. జాగ్రత్తగా కనిపెట్టటం అవసరంఅని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వానికి కాని, శాసనసభ్యులకు కాని విశ్రాంతి అంటూ వుండకూడదు. అంతవరకు ప్రజలకు సంతృప్తి వుండదు. కనుక ప్రజలను సంతృప్తి పరచేవరకూ మనకు విశ్రాంతివుండకూడదని ఆఖరిసారిగా నేను మనవిచేస్తున్నాను.

ఇక రెవిన్యూ విషయంలో గవర్నరుగారు ఒకటి సెలవిచ్చారు. గత [illegible] కొన్ని ప్రాంతాలలో కరువు పరిస్థితులు [illegible] వారు సెలవిచ్చారు. నేను [illegible]

విషయం ఏమిటో తెలియదుగాని, మూడు రోజుల క్రితం వరకు కూడా ఏ చెరువులలోకి, ఏ కుంటలలోకి ఒక బొట్టు నీరు కూడా రాలేదు. రెండు పంట పూర్తిగా పోయింది. అంటే మనం transplantation ఇప్పుడు చేయలేనటువంటి పరిస్థితులు తెలంగాణాలో అన్ని జిల్లాలలోను ఏర్పడినాయి. బహుశా రాయలసీమలో కూడా అట్లాగే ఉంటుందని అనుకొంటున్నాను. డెల్టా జిల్లాలలో తప్ప, అంటే పెద్దపెద్ద నదుల క్రింద సేద్యం అయ్యేటటువంటి ప్రాంతాలుతప్ప, తక్కిన ప్రాంతాలలో అంతా కూడా ఈనాడు wet cultivation stand still గానే ఉన్నది. కాబట్టి గత సంవత్సరం ఏర్పడిన పరిస్థితులే ఈ సంవత్సరం కూడా ఏర్పడే ప్రమాదం కన్పడుతున్నది. దీనినిబట్టి ఇప్పటినుంచి పరిశీలన చేయించి ఈ సంవత్సరం దురదృష్టవశాత్తు ఏ ఏ ప్రాంతాలలో అటువంటి పరిస్థితులు ఉంటుందో ఆ ప్రాంతాలలో కావలసిన ఏర్పాట్లన్ని చేసి వారికి సహాయం చేయవలెనని నేను కోరుతున్నాను.

ఇక ఆఖరు విషయం Law Commission యొక్క నియామకం గురించి మనవి చేస్తాను. ఆంధ్రప్రదేశ్ అవతరించినప్పటి నుంచి ఈనాటివరకు కూడా చాలామంది ఈ విషయాన్ని గురించి చెప్పుతూ వచ్చినారు. ఈ శాసనాలన్ని కూడా చాలా గజిబిజిగా ఉన్నాయి. ఇక్కడ కొన్ని శాసనాలు, అక్కడ కొన్ని శాసనాలు, వాటికి వీటికి ఎక్కడ పోలిక లేదు, సంబంధం లేదు, co-ordination లేదు. కాబట్టి ఈ శాసనాలన్నింటిని up-to-date చేయవలసని, వాట నన్నిటిని సవరించవలెనని, అట్లా సవరించకపోతే, చాలా ఇబ్బంది వస్తుందని, కోర్టులకు ఇబ్బంది వస్తుందని, క్రింద పనిచేసేటటువంటి అధికారులకు ఇబ్బంది వస్తుందని కాబట్టి వెంటనే ఈ శాసనాలన్నింటిని సవరించాలని చాలాసార్లు గవర్నమెంటుకు విజ్ఞప్తి చేసుకోవడం జరిగింది. స్వర్గీయ కళా వెంకట్రావు గారు వారు రెవిన్యూ మినిష్టరుగా ఉన్నప్పుడు రెవిన్యూకు సంబంధించిన శాసనా లన్నింటిని వీలైనంత త్వరలో నేను చేయిస్తాను అని అనేకసార్లు వారు హామీ కూడా ఇవ్వడం జరిగింది. ఆ హామీని పురస్కరించుకొని ఇప్పటికైనా ఈ Law Commission యొక్క నియామకం జరగడం చాలా ముదావహం. వీలైనంత త్వరలో ఈ Law Commission వారు తమయొక్క కృషిని పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌లో legal గా చూచినప్పటికినీ, ఒక organic unity ఇంతవరకు లేదు. ఈ రాష్ట్రములో legal terminology లో, legal point of view తోటి చూచినా, organic unity లేదు. కాబట్టి organic unity తీసుకురావడానికి ప్రయత్నం చేయవలసియుంటుంది. ఆ ప్రయత్నం కొద్దికాలములో అంటే ఒకటి,రెండు సంవత్సరాలలో జరుగుతుందని నేను ఆశిస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ అనేది చిరకాలంనుంచి ఒకటిగా వస్తున్నటువంటిదనే విధంగా భావించవలె. ప్రాంతీయ ప్రత్యేకత అనేది లేకుండా మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటికి ఒకే విధమైనటువంటి వ్యవహారం జరగవలసి యుంటుంది. మనం అనుకొన్నటువంటి ఏకత్వం, అన్ని విధాలుగా, అన్ని రంగాలలో కూడా రావలెనని నేను ఆశిస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో అన్ని విషయాలను చాలా వరకు [illegible] [illegible]. కొన్ని విషయాలు [illegible] [illegible]

పరిష్కారం అవుతాయనేటటువంటి ఆశ నాకుఉన్నది. Tenancy కి సంబంధించి దానిని మనం త్వరలో ప్రొగ్రెసుగు పోతున్నాము. కాబట్టి గవర్నరుగారి ప్రసంగమునకు కృతజ్ఞత తెలిపేటటువంటి నా ఈ తీర్మానాన్ని సభవారు ఏకగ్రీవంగా ఆమోదించవలెనని నేను మనవి చేస్తున్నాను.

*The Deputy Speaker*:—Sri Lakshman Das will second it.

శ్రీ ఎల్. లక్ష్మన్ దాస్ (పాత పట్నం-జనరల్) అధ్యక్షా, గవర్నరుగారి address కు వారు తెచ్చిన ఈ Motion of thanks ను నేను బలపరుస్తూ—

శ్రీ పి. సుందరయ్య:—On a point of order, Sir, మన శాసనసభలో మామూలుగా ఏ motion కైనా second చేసే సాంప్రదాయము లేదు. ఏ సభ్యుడైనా దానిని ప్రవేశ పెట్టిన తరువాత, దానిమీద చర్చ జరిపి, దానికి గవర్నమెంటు reply ఉంటుంది. ఇదివరకు ఇప్పుడుకూడాను. ఈ విధంగా second చేయడం అనేది లేదు. అందుచేత ఇప్పుడు గవర్నమెంటు తరఫున అది move చేసిన తరువాత Opposition తరఫున మేము చర్చ ఆరంభించాలి. కనుక, లక్ష్మన్‌దాస్‌గారు second చేసేటటువంటి పద్ధతి మంచిదికాదు. ఇది నా point of order.

డిప్యూటి స్పీకర్ :—Second చేసే అలవాటు లేదా మనకు?

శ్రీ డి. సంజీవయ్య:—ఉన్నది. గవర్నరు అడ్రసిచ్చినప్పుడల్లా, motion of thanks ప్రవేశపెట్టడం second చేయడం జరుగుతున్నది. Last time కూడా proposer, seconder అని ఉండినది. ఇక్కడే కాదు, కౌన్సిల్‌లోకూడా అదే విధంగా జరిగింది.

డిప్యూటి స్పీకర్ :—There is no harm. తరువాత సుందరయ్యగారు మాట్లాడవచ్చు. I shall give him as much time as he wants.

*Sri Ravi Narayan Reddy* (Bhongir):—It has not been included in the agenda.

*The Deputy Speaker*:—I know, I have seen it. అయినా పరవాలేదు.

*శ్రీ ఎల్ లక్ష్మణదాస్ (పాతపట్నం-జనరల్):—అధ్యక్షా, ఈ motion of thanks ను నేను second చేస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలుమాత్రం మనవిచేయదలచుకొన్నాను. గవర్నరుగారి ఉపన్యాసములో, ఆంధ్రదేశము యొక్క అభివృద్ధి కార్యక్రమాలన్నీ విపులంగా చెప్పక పోయినప్పటికినీ, ఆంధ్రదేశములో ఈనాడు కాంగ్రెసు పరిపాలన సాధించిన కార్యక్రమాన్ని స్పష్టంగా ప్రజానీకం ఎదుట పెట్టినందుకు వారికి ప్రత్యేకమైన అభినందనలు నేను అర్పిస్తున్నాను. ముఖ్యంగా ఆంధ్ర దేశము ఏర్పడిన తరువాత తెలుగు భాషను మనం official language గా పెట్టుకోవలెనని ప్రయత్నాలు చేస్తూ వచ్చాము. ఈ కార్యక్రమంలో ప్రభుత్వము ముందంజ వేసి, ముందుకుతీసుక పోయినందుకు కూడా ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు. ఇక రెండవ పంచవర్ష ప్రణాళిక విషయంలో మనం సాధించిన విజయాలు విపులంగా చెప్పారు. అంతే కాకుండా, మనం 175.74 crores ఖర్చు

పెట్ట వలసియుంటే, 183.5 crores ఖర్చు పెట్టాము. ఆ విధంగా అనుకొన్న దానికంటే ఎక్కువగా ఆంధ్ర ప్రజలు ముందుకు వచ్చి ఈ plan అభివృద్ధి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయిన గౌరవం ఆంధ్ర ప్రజానీకానికి దక్కినందుకు, ఆంధ్ర ప్రజానీకానికి ఈ సందర్భంలో అభినందనలు అర్పించక తప్పదు.

అయితే గవర్నరుగారు అన్ని విషయాలు చెబుతూ వెనకబడ్డ ప్రాంతాల విషయములో శ్రద్ధ తీసుకోవ వలసిన అవసరం వున్నదని అన్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలనుంచి నేను చెబుతున్నాను. కేవలం తెలంగాణా, ఆంధ్ర అని కాకుండా ఆంధ్ర ప్రదేశ్ రెండు భాగాలుగా—'haves' and 'have-nots' గా విభజించి, అభివృద్ధి చెందని ప్రాంతాల యందు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వం తయారుచేసె బడ్జట్స్, ప్రణాళికలు తయారుచేసి, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిపినచో దేశం అంతా అభివృద్ధి చెందుటకు తోడ్పడుతుందని చెప్పాను. వెనుకబడిన ప్రాంతాలు యిటు తెలంగాణాలోనే కాదు, అటు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు, రాయలసీమలో కొన్ని భాగాలు, సర్కారు జిల్లాలో కొన్ని భాగాలు, అసలు గుంటూరులో వెనకబడ్డ ప్రాంతం లాంటివి—ఉన్నాయి. కనుక తెలంగాణా, ఆంధ్ర, అని కాకుండా ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద 'haves' and 'have-nots' అని రెండు భాగాలుగా విభజించి అభివృద్ధి కార్యక్రమాలను వేసుకొని కృషి చేస్తే బాగుంటుందని, ఆ విధంగా మూడవ ప్రణాళికలో ప్రభుత్వం యోచనచేసి వెనకపడిన ప్రాంతాల అభివృద్ధి ఎక్కువగా తోడ్పడాలని మనవి చేస్తున్నాను.

మూడవ పంచవర్ష ప్రణాళికకు మనకు యిచ్చిన రూ 305 కోట్లు చాల తక్కువ అని నా ఉద్దేశం. ఇంకా హెచ్చు చేసుకోవలసిన అవసరం ఉన్నది. ఢిల్లీ ప్రభుత్వంవారు ఏ లెక్కలు చూచి యీ నిర్ణయంచేశారో తెలియదు. రెండవ ప్రణాళికలోకూడ వారు యిచ్చిన మొత్తం కంటె ఎక్కువ ఖర్చు పెట్టుకోగలిగిన శక్తిఉండినది. ఆంధ్ర ప్రదేశ పరిస్థితులు అర్థంచేసుకొంటే దాని అభివృద్ధికి యీ రూ 305 కోట్లు చాలవు. దురదృష్టవశాత్తు ఆంధ్రప్రాంతం చాలకాలం మద్రాసు రాష్ట్రంలో ఉండుట వల్లనూ, యిటు తెలంగాణా ప్రాంతం నిజామ్ నవాబ్ క్రింద ఉండటం వల్లనూ అభివృద్ధి లేకుండా పోయింది. ఏమైతేనేమి మన మంతా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకొన్నాము. ఈ రాష్ట్ర పరిస్థితులను, పాత చరిత్రను గమనిస్తూ మిగత అన్ని రాష్ట్రాలతోబాటు కాకుండ ఢిల్లీ ప్రభుత్వం యీ రాష్ట్రానికి ప్రత్యేక శ్రద్ధ చూపి [illegible] అవసరం ఏంతైన ఉన్నదని మన ప్రభుత్వం, వారికి నచ్చచెప్పవలసి యున్నది. రెండవ ప్రణాళిక పూర్తి అయిన తరువాత మూడవ ప్రణాళికలో రూ 305 కోట్లే కాదు, రూ 500 కోట్లు ఖర్చు పెట్టుకొనుటకు ఆంధ్ర ప్రజానీకం సిద్ధముగా ఉన్నదని, ధైర్యసాహసములు కలిగిఉన్నదని, అభివృద్ధి కార్యక్రమాలు కూడ చాల ఉన్నవని మనవి చేస్తున్నాను. రూ 305 కోట్లలో చాల మొత్తం spill over schemes క్రింద పోతున్నప్పుడు, ఇర్రిగేషన్‌కు రూ 76 కోట్లు యిచ్చామనుకుంటే, రూ 50 కోట్లు పాత అప్పుల క్రిందపోయే కార్యక్రమం క్రింద ఖర్చు పెట్టినప్పుడు, రూ [illegible] కోట్లలో ఇర్రిగేషన్‌లో ముందుకు [illegible] అవకాశాలు తక్కువ ఉంటాయి. [illegible]

[illegible] ఆంధ్ర [illegible]

కాలక్షేపం చేయమంటే చాలదు. ఈ సందర్భములో డిల్లీ ప్రభుత్వం, ఆంధ్ర ప్రభుత్వం పట్ల ప్రత్యేకమైన అభిమానము, ఆదరము, ఎందుకు చూపించలేక పోతున్నది? ప్రత్యేక కారణములు ఉన్నవా! దురదృష్టవశాత్తు డిల్లీలో మనకు సరైన స్థానము లేదేమో? అది ప్రధాన కారణంగా కనిపిస్తుంది. బెంగాలు చూచాను. అది పారిశ్రామికంగా విపరీతంగా అభివృద్ధి చెందుతోంది. బెంగాలు రాష్ట్రానికి వస్తున్న మొత్తాలు ఆంధ్రకు రావటానికి ఏమి అడ్డు ఉన్నది. అదికాదు డిల్లీలో మనకు పలుకుబడి చాలా తక్కువయున్నది. అది హెచ్చు చేసుకోవలసిన బాధ్యత మనపై ఉన్నది. వారిని అర్థిస్తే మనకు వస్తుందనేది పోయింది. మన నాయకత్వాన్ని మనం బలపరుచుకోవాలి. బలపరచుకొని ముందుకు పోయిననాడు డిల్లీలోకూడ మనం సరైన స్థానాన్ని సంపాదించుకొంటామని సంపూర్ణ విశ్వాసం ఉన్నది. అప్పుడు మనకు కావలసిన మొత్తాలు గట్టిగా అడిగి తెచ్చుకొనే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ నాడు కాంగ్రెసు ప్రభుత్వం, యీ కార్యక్రమాలు యింత దిగ్విజయంగా సాగించేటప్పుడు ఆంధ్ర ప్రజానీకమంతా యీ ప్రభుత్వానికి అండగా నిలబడినప్పుడు యీ కార్యక్రమాలకు హెచ్చు మొత్తాలు సంపాదించటానికి ఢిల్లీలో సంపూర్ణబలం చేకూరుతుందని ఆశ ఉన్నది.

కమ్యూనిటీ డెవలప్‌మెంటు ఏరియాలలోకూడ ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు సాధించుకొంటున్నాము. దీనికి యావద్భారతదేశం మనను పొగుడుతున్నది. అధికార వికేంద్రీకరణచేసి గ్రామ పంచాయితీలకు, సమితులకు, జిల్లాపరిషత్తులకు అధికారం యివ్వమని కేంద్రం చెప్పినదానిని అమలులో పెట్టినాము. ఈ కార్యక్రమం ఆంధ్రదేశంలో దిగ్విజయంగా కొనసాగుతోందని అందరు అంటున్నారు. కేవలం అధికారమంతా తమ చేతుల్లో నే పెట్టుకు కూర్చోవాలనేది కాంగ్రెసు ప్రభుత్వానికి లేదనేది రుజువుచేస్తున్నాము. పైనుండి గ్రామస్థాయి వరకు అధికారం పంచిపెట్టడానికి సిద్ధముగా ఉన్నామని రుజువుచేశాము. నిన్న మొన్న జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వాన, ప్లానింగు కమిటీలో నిర్ణయాలు చేశారు. ఇక్కడకూడ మంత్రులు అంతా నిర్ణయం చేశారు. శాసన సభ్యులు సమితులల్లోని, పరిషత్తులలో గాని అధికారం చెలాయించకూడదు, అక్కడ ఉన్న ప్రజలే పరిపాలన చేయాలని అన్నారు. మన ప్రభుత్వంకూడ ఆ కార్యక్రమాన్ని సాధించటానికి పూనుకొంటున్నందుకు అభినందనలు అర్పిస్తున్నాను. మూర్తిరాజుగారు కాంగ్రెసు సభ్యుడు సర్వోదయ సభలో పెద్దలు చెప్పారు. సమితి అధ్యక్ష పదవి, పరిషత్తు అధ్యక్షపదవి, శాసన సభ్యత్వము యివి చేతులో పెట్టుకొని అధికారం చెలాయించకూడదని చెప్పినమీదట, ఆ ప్రకారం మూర్తిరాజుగారు అక్కడ రాజీనామా యిచ్చినందుకు అభినందనలు అర్పిస్తున్నాను. కాంగ్రెసు వారే అధికారాన్నంతా తమ చేతుల్లో పెట్టుకొంటున్నారనేది లేకుండా, గ్రామ స్థాయినుండి జిల్లా స్థాయివరకు అధికారాన్ని పంచిపెట్టటానికి సిద్ధముగా ఉన్నామని [illegible] అవుతోంది.

కమ్యూనిటీ, డెవలప్‌మెంట్ విషయంతో, పంచాయతీ రాజ్య స్థాపన విషయంలో మన ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహించి ముందుకు పురోగమిస్తు [illegible] ఆదర్శ ప్రాయంగా [illegible], ఇప్పటికి 298 సమితులు ఏర్పాటు [illegible] ఆంధ్రప్రదేశ్ [illegible] సమితులు స్థాపన

పూర్తి చేయుటకు నిర్ణయించుకొన్నాము. ఏ ప్రభుత్వము కూడ చేయలేని సాహసోపేతమైన కార్యక్రమాలు యీనాడు మన కాంగ్రెస్ ప్రభుత్వం సాధిస్తున్నది. గవర్నర్ గారి ఉపన్యాసంలో ఉన్న యదార్థాన్ని గుర్తించి, వారికి అభినందనములు అర్పించినపుడే ప్రజానీకం హర్షిస్తుంది. జరుగుతున్న మంచిని గురించి చెప్పాలి. మనం రెండవ పంచవర్ష ప్రణాళికను విజయవంతముగా పూర్తి చేసుకొని మూడవ పంచవర్ష ప్రణాళికను అసలు జరుపుతున్నాము. ఈ సందర్భములో గౌరవ సభ్యులందరూ మన ప్రభుత్వానికి దేశాభివృద్ధికి ఇంకా సాధించే విషయంలో మంచి సలహాలు ఇస్తారని ఆశిస్తున్నాను. మన స్టేటులో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటుకొరకు శ్రీ సంజీవయ్య గారి ప్రభుత్వం ఎంతో శ్రద్ధగా పట్టుదలతో పనిచేస్తూ, విశాఖపట్నం, కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు తోడ్పడుతున్నందుకు శ్రీ సంజీవయ్య గారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఇండస్ట్రీస్ ఇచ్చే విషయంలో ఢిల్లీ ప్రభుత్వం మనయెడల చాలా పక్షపాతంతో వ్యవహారం చేస్తున్నదనే బాధ యీనాడు ప్రతి ఆంధ్రుడికి ఉన్నది అనేది ఢిల్లీ ప్రభుత్వం గుర్తించాలి. పెద్ద ఇండస్ట్రీస్ విషయంలో ఇతర రాష్ట్రాల స్థాయికి మన రాష్ట్రాన్ని కూడ తీసుకరావటానికి కేంద్రప్రభుత్వం సహాయం చేయాలి. కాని కేంద్రప్రభుత్వం మనకు పెద్ద ఇండస్ట్రీస్ ఇచ్చే విషయంలో ఏమాత్రం సహాయం చేయటంలేదు. మన ప్రభుత్వం మనరాష్ట్రంలో ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయటకై "ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్" చిన్న పరిశ్రమల అభివృద్ధికై "స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్" మరియు "ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్" లు ఏర్పాటు చేయటం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్ స్టేటు కూడా ఇండస్ట్రీస్ విషయంలో ముందంజ వేసే అవకాశాలున్నవి. మనము విద్యారంగంలో ముందుకు పోతున్నందుకు మనలను మనమే అభినందించుకోవాలి. ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచేయాలంటే, దేశంలో విద్య అభివృద్ధిచెందటం అవసరం. మన ప్రజలలో విద్యావ్యాప్తి అధికం కావటం అవసరం. మనం ఇంకా అధికంగా డబ్బు కేటాయించి, విద్యను మన రాష్ట్రంలో అభివృద్ధి చేసుకొనవలసిఉన్నది దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా జరగాలంటే, ప్రజలలో ఎంతో వేగంగా విద్యా వ్యాప్తి జరగాలి. కాబట్టి మనం విద్యను ఎంత వేగంగా అభివృద్ధి చేసుకొంటే అంత మంచిది. మనకు ఈనాడు మూడు విశ్వవిద్యాలయాలు ఉన్నవి. మనం ఇంకా కాకతీయ విశ్వవిద్యాలయము, నాగార్జున విశ్వవిద్యాలయము, వ్యవసాయరంగంలో ఒక విశ్వవిద్యాలయము స్థాపించుకోవాలనుకొంటున్నాము. ప్రతి జిల్లాలో ఒక్కొక్క రెసిడెన్షియల్ యూనివర్శిటీ స్థాపించుకొంటేనే మన దేశం అభివృద్ధి చెందుతుంది. మన దేశంలోని స్త్రీ, పురుషులందరూ విద్య నేర్చుకొన్ననాడే, మనదేశం ఇతర దేశాలతో సమానంగా ముందుకు పోవటానికి అవకాశం ఉంటుంది ఉమెన్ వెల్‌ఫేర్ విషయంలో అనుకొన్నంత అభివృద్ధి కార్యక్రమాలు సాగలేదని నేను భావిస్తున్నాను. దానికి కారకులు ఎవరో నాకు తెలియదు. పురుషులతో సరిసమానంగా ఆడవారుకూడ అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. కొంతమంది స్త్రీలు శాసనసభ్యురాండ్రుగా గాని, మంత్రులుగా గాని వచ్చినంతమాత్రమున సరిపోదు. ప్రతి స్త్రీ స్వయంగా విద్య నేర్చుకొని, తాము కుటుంబ పోషణ చేస్తున్నప్పుడు, తమ బిడ్డలకు విద్య నేర్పి, విజ్ఞానవంతులను చేసినప్పుడే భారతదేశం ముందుకుపోతుంది. ఎంతో చితికిపోయిన జర్మనీ, జపాన్

దేశాలుకూడ ఒక్క పది, పదిహేను సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి పొందటానికి కారణం అక్కడ జరిగిన విద్యాభివృద్ధి తప్ప, విజ్ఞానాభివృద్ధితప్ప, వేరు కాదు. ఈనాడు మన మెడికల్ కాలేజెస్‌లో వెయ్యిమంది విద్యార్థులు చదువుతున్నారు. ఆ చదివిన వారిలో చాలామంది పబ్లిక్ సర్వీస్‌కు రావటంలేదు. మెడికల్ కాలేజీలలో చదువుకొన్న స్త్రీలు దేశానికి పనికివచ్చి, సేవచేసేవిధంగా ఉండాలి. వారు ప్రభుత్వ సర్వీసులోకి రాకుండా ఉన్నారు. వారు తప్పక ప్రభుత్వ సర్వీసులోకి వచ్చి ప్రజలకు సేవచేయాలి. ఈనాడు దేశంలో డాక్టర్స్ లేరు. కనుక స్త్రీలు కూడ ముందుంజవేసి,......

*శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం-జనరల్)*:— స్త్రీలు వంటచేసుకొంటూ ఉండాలి అన్నారుకదా?

*శ్రీ యల్. లక్ష్మణదాసు*:— కాదండి. డాక్టర్ పరీక్ష చదివిన స్త్రీలు ప్రభుత్వ సర్వీసులోకి రావాలి.

*ఒక గౌరవ సభ్యురాలు*:— ఎం. ఎల్. ఏ లుగా, మంత్రులుగా రాకూడదు అంటారా?

*శ్రీ యల్. లక్ష్మణదాసు*:— కాదండి. ఇంకా ఎక్కువ సంఖ్యలో ఎం. ఎల్. ఏ. లుగారావచ్చును. మంత్రులు గావచ్చును. మన ప్రక్కనఉన్న సింహళదేశంలో స్త్రీ ప్రధానిగా పనిచేస్తున్నారు. పురుషులు స్త్రీలు విజ్ఞానవంతులై దేశంయొక్క క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కృషిచేయాలని మనవి చేస్తున్నాను. కృష్ణా, గోదావరి నదీజలాల సమస్య ఆంధ్రదేశ ప్రజానీకాన్ని కలవరపరుస్తున్న ప్రధాన సమస్యగా ఉన్నది. ఆ సమస్యను పరిష్కరించగలిగిన శక్తి సామర్థ్యములు గలవారే మనకు ఇరిగేషన్ మంత్రిగా ఉండటం మన అదృష్టము. వారు యీ సమస్యను పరిష్కరించి విజయం సాధించగలరనే ధైర్యం నాకు ఉన్నది. "స్లిఫ్ అవుతుందేమోనని" వారు అన్నారు. స్లిప్ కాదని మనవిచేస్తున్నాను. నైతిక శక్తితో స్వరాజ్యాన్ని సంపాదించుకొన్న మనం నైతిక శక్తికి వ్యతిరేకంగా ప్రవర్తించటం ఎవరికి న్యాయంకాదని మైసూరు, బొంబాయి కేంద్ర ప్రభుత్వాల వారికి హెచ్చరిక చేస్తున్నాను. 1951 లో ఒక అగ్రిమెంట్ చేసుకొని, దానిని 25 సంవత్సరాలవరకు నిలబెట్టుకోవాలని అనుకొన్నాము. ఆ అగ్రిమెంట్‌ను యీనాడు కాదని అంటే, ఇతరదేశాలవారు మనలను ఎట్లా హర్షిస్తారని అడుగుతున్నాను. ఇవాళ భాషా రాష్ట్రాలు ఉంచవచ్చును. రేపు ఎడ్మినిస్ట్రేటివ్ స్టేట్స్ రావచ్చును. మనం మొత్తం దేశాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలి. ఈ అగ్రిమెంట్‌కు విలువ లేకపోతే రేపు మనతో ఇంకా ఎవరు అగ్రిమెంట్ చేసుకొంటారు? మనం చేసుకొనే అగ్రిమెంట్స్‌కు విలువ ఇవ్వాలి. 1951 లో ఎవరో కూర్చుని వ్రాసుకొన్న అగ్రిమెంట్ కాదని. ఈ మూడు రాష్ట్రాలకు సంబంధించిన చీఫ్ ఇంజనీర్స్, ఎక్స్‌పర్ట్స్ కలసి కూర్చుని 25 సంవత్సరాలవరకు యీవిధంగా వ్యవహారం చేసుకొందామని ఒక అగ్రిమెంట్ వ్రాసుకొన్న తర్వాత—యీనాడు ( పదేళ్ల తర్వాత యీనాడు ) దానిని గురించి ఆలోచన చేయటం విచారకరము. అటువంటి ఆలోచనను విరమించుకోవాలని ఆయా ప్రభుత్వాలను విజ్ఞప్తిచేస్తున్నాను. 1951 అగ్రిమెంట్‌తో సంబంధం లేకుండా, ఆనదులలో ఇంకా ఎక్కువ నీరు ఉన్నదేమో పరిశీలించటానికి

గుల్హాటి కమీషన్‌ను వేశామని అంటున్నారు. 1951 అగ్రిమెంట్‌ను మారుస్తారనే అనుమానం కలుగుతున్న యీ సమయంలో అటువంటి కమీషన్‌ను వేయటం తప్పు అని మనవిచేస్తున్నాను. మొత్తం దేశంలో ఉన్న నదులమీద ఎక్కడెక్కడ ఆనకట్టలు కట్టటం అవసరమో, దానిని పరిశీలించుటకు కమీషన్‌ను వేయటం అవసరం అంతేగాని అనుమానాస్పదమైన పరిస్థితులున్న యీ సమయంలో గుల్హాటీ కమీషన్‌ను ఏర్పాటు చేయకుండా ఉంటే బాగుండేది. దేశ క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మన నైతిక శక్తిని దృష్టిలో పెట్టుకొని ఏ పరిస్థితులలోను 1951 అగ్రిమెంట్‌ను మార్చే విషయం ఆలోచించకుండా చేయాలని కోరుతున్నాను. దానివల్ల నష్టం ఉన్నా, లాభం ఉన్నా, ఆ అగ్రిమెంట్ పైన నిల్చవలసి ఉంటుంది. మన విప్లవవీరుడు శ్రీ అల్లూరి యీ విషయంలో ప్రసిద్ధికెక్కినాడు. అక్కడే కాదు, ఈ విషయం సత్ప్రవర్తనతో ... ప్రజలు ... దీనికి వ్యతిరేకంగా వెళతారని నేను అనుకోను. దీనిని గురించి ఆంధ్ర ప్రాంతీయులు భయపడవలసిన అవసరం లేదు అని మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికి మాత్రం ఒకమాట చెప్తున్నాను. ... ... ప్రభుత్వం ... దీనిని యింకో దృష్టితో పరిశీలనచేసి, ఆలోచనచేసే అవకాశం ... ... కప్పుడు పరిస్థితులను వారి దృష్టిలోకి తీసుకున్న 1951 agreement కు ... అవాంతరం లేకుండా చూడవలసిన బాధ్యత మనమీద ఉంది. ... ప్రపంచ అధినేతగా ఉన్న ... ... ప్రభుత్వ ... ... ఉన్నది. ప్రపంచంలో భారతదేశానికి అగ్రస్థానం ... ... ప్రధానమైన కారణం మనకు ఉన్న నైతికశక్తి. గోవానుంచి పోర్చుగీసు వారిని సులభంగా బైటికి పంపించాలంటే ఒక్కరోజు పట్టదు. అయితే ఎందుకని ... ? ప్రపంచంలో అధికారంతో బలం ... అనే ... రాకూడదు. న్యాయంగా శాంతంగా పరిస్థితులు ... ... . గోవావారు కూడ అక్కడ చేస్తున్న అల్లరులకు ప్రధానమైన కారణం భారత దేశం కూడ యిటువంటి దౌండగీడుపనులకు దిగుతుంది. ... ప్రోత్సాహం చేస్తున్నప్పటికికూడ మన అగ్రనాయకులు ఆ విషయంలోకి వెళ్ళలేదు. ఇటువంటి atomic యుగంలో, ఎన్నో శక్తులు కలిగి ఉన్న ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానం అలంకరించి శాంతిని గురించి చెప్తున్న ఈ సమయంలో యిటువంటి చిన్న విషయాలకు కూడ ప్రాధాన్యత యివ్వాలి. ఇంతకుముందు మనలను అనేకులు "అస్పృశ్యత మీ దేశంలో నేడుంటే మీరేమయ్యా నల్లవాళ్ళను గురించి ఆఫ్రికాలో చెప్తున్నారు" అని ఈ నాడు అదృష్ట వశాత్తు ఆంధ్రదేశంలో మనం ఒక హరిజన నాయకుని ముఖ్యమంత్రిగా చేసుకున్న తరువాత యావత్ ప్రపంచంలో ఆ అపవాదు కూడిపోయింది. ఆ విధంగా మనం నైతికశక్తితో అభివృద్ధి సాగించడమే కాకుండా ప్రపంచ శాంతిని సాధిస్తున్న సమయంలో యిటువంటి చిన్నచిన్న విషయాలను గురించి ఈ మూడు రాష్ట్రాలే కాకుండా యితర రాష్ట్రాల వారుకూడ యోచన చేయాలని నేను కోరుతున్నాను.

వ్యవసాయం గురించి నేను హెచ్చుగా చెప్పాలని అనుకున్నాను గాని time ఇక్కలేదు. వ్యవసాయ రంగం మనం అభివృద్ధి పొందుతున్నాము. Intensive agricultural district programme (package programme)

అనేది కాదు. వ్యవసాయరంగానికి కావలసిన ప్రధానమైన సిద్ధాంతాలను గురించి ప్లానింగ్ కమీషన్ గూడ మళ్లా ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. నేను A. I. C. C. meeting లో కూడ చెప్పాను. దానిని అంగీకరిస్తున్నారు గాని ఆచరణలో పెట్టడానికి వారు కూడ ఎందుకో వెనకాడుతున్నారు. వ్యవసాయ రంగానికి కావలసిన 5 ప్రధానమైన అంశాలను మనం దృష్టిలో పెట్టుకోకపోతే ఎరువులు సప్లయి చేసినంత మాత్రాన పండదు. రైతులకు కావలసిన irrigation facilities ఎంతవరకు చేశారు. ఆయనకు కావలసిన credit facility ఎంతవరకు చేశారు. Market rate ఎంత, minimum price ఎంత, insurance ఉన్నదా? ఈ అంశాలను సక్రమంగా చూసుకోవాలి. ఇందులో ఏ ఒక్కటి లోటువచ్చినా వ్యవసాయం అభివృద్ధి పొందుతుంది అనడానికివీలులేదు, ఇటలీ మొదలైన European Countries లో 25 ఎకరాల భూఖామందు motor car ను పెట్టుకొని హాయిగా జీవిస్తుంటే 100 ఎకరాలు ఉన్న ఆయనకూడ ఒక కొడుకును M. B., B S. వరకు చదివించే అవకాశం ఇక్కడి రైతాంగానికి లేకపోవడానికి ప్రధానమైన కారణం అదే. తాను పండించిన పంటకు ఎంత విలువ వస్తుందో తెలియదు. తనకు కావలసిన డబ్బును వడ్డీమీద అప్పుతెచ్చుకొని పండిన పంటలో ముందువంతును షావుకారుకే యిచ్చుకుంటే ఆ రైతు ఏమి బాగుపడతాడు. ఇప్పుడు వర్షాలులేవు. మా జిల్లాలో ఆకులు ముదిరిపోతున్నాయి. ఇటువంటి సందర్భంలో compulsory crop insurance అనేదిఉంటే పండకపోయినా యింతవస్తుంది insurance వల్ల అనే ఆశ ఉంటుంది. ఇప్పుడు అటువంటి ఆశలేదు. ఈ 5 ప్రధానమైన సిద్ధాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. పాకేజ్ స్కీములోగాని, intensive agriculture లో గాని, ఎప్పటికప్పుడు లెక్కలు చేసుకొని అభివృద్ధి చేయాలని మనవి చేస్తున్నాను.

Co-operative farming గురించి క్రిందటిసారి నేను బడ్జెట్ సమయంలో మాట్లాడినప్పుడు నామిత్రుడు శ్రీ రాజగోపాలనాయుడు గారు "లక్ష్మణదాస్, నీవు ఒకచోట Co-operative farming ప్రారంభించు, నీకు తెలుస్తుంది దానిలో ఉండే కష్టం" అన్నారు. నేను వెంటనే ప్రయత్నం చేసినాను. ముగ్గురురైతులు వాళ్ళకు ఉన్న 200 ఎకరాలు lease కు యివ్వడానికి అంగీకరించారు. దాని ప్రక్కనే 300 ఎకరాలు గవర్నమెంటు భూములు ఉన్నాయి. ఈ 500 ఎకరాలలో Co-operative farming స్థాపించాలని నిర్ణయం చేసుకొని వారందరిచేత అంగీక రింపచేసి ప్రభుత్వానికి పిటిషన్ పెట్టాము. ఆ కాగితం వస్తే 4,5 మాసాలలోనే Co-operative farm అక్కడ పెడతాము. రాజగోపాలనాయుడు గారికి నేను చెపుతున్నాను. Co-operative farm అనే భయంమాత్రం ప్రజలకు లేదు. Co-operative farm అంటే ఏదో................................

శ్రీ పి. రాజగోపాలనాయుడు:— భూస్వాముల దగ్గరనుంచి lease కు తీసుకొని ప్రభుత్వ భూములు కలిపి వ్యవసాయం చేయాలనేది కాకుండా రైతులు, యిప్పుడు సాగుచేస్తున్న వారందనీ Co-operative farm క్రిందకు తీసుకువచ్చే దానికి శ్రీ లక్ష్మణదాస్ గారు ప్రయత్నం చేస్తారా అన్నాను, ఆ పని వారు చేయలేకపోయారు,

శ్రీ ఎల్. లక్ష్మణదాస్:— అదే చెపుతున్నాను. ఆ చుట్టు ప్రక్కల ఉన్న రైతాంగం అందరూ దానిలో భాగస్వాములై అందరుకలిసి వ్యవసాయంచేసుకోడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. భూస్వాములే దానిలో వ్యవసాయం చేయరు. అక్కడ ఉన్న బీదలు 100 కుటుంబాలు అందులోకి తేవాలని అనుకుంటున్నాము. అందులో 75 కుటుంబాలు, గిరిజన కుటుంబాలు వస్తున్నాయి. Co-operative farming అని రైతాంగాన్ని జడిపించవలసిన అవసరం లేదు. రాజగోపాలనాయుడు గారికి అంతకంటె లేదు. రాజగోపాలచారి గారికి Co-operative farming సక్రమంగా సాగించు కుంటే మరికొంత బీదతనం దేశంనుండి పోతుందనే ఆశతోనే ప్రభుత్వాలు చేస్తున్నాయి, నేనుకూడ శ్రీ రాజగోపాల నాయుడు గారిని కోరుతున్నాను. వారుకూడ Co-operative farming ఒకటి experiment చేసి failure అయినదని చెపితే అప్పుడు దానిని గురించి ఆలోచన చేయవచ్చు, బంజరు భూముల విషయంలో ప్రభుత్వం చాల తీవ్రమైన చర్యతీసుకుని బంజరు భూములు బీదలకు పంచిపెడుతున్నది. దీనిని కేవలం ఆఫీసర్ల మీద వదలిపెట్టడం వల్ల చాల అన్యాయాలు జరుగుతున్నాయి. మా జిల్లాకు ముఖ్యమంత్రి వచ్చినప్పుడు చెప్పాను. పంచడానికి అధికారం లేకపోయినా, ఏ ఏ తాలుకాలలో ఎవరెవరికి పంచిపెడుతున్నారు అనేది ఎప్పటి కప్పుడు తెలుసుకోడానికి జిల్లా స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేసి, ఇవి ఎవరికైతే అందాలో వారికి అందుతున్నవా లేకుంటే ఒకరి పేరుతో యింకొకరికి అందుతున్నవా అనేవి పరిశీలన చేయాలని కోరుతున్నాను. వెంటనే ఒక కమిటీని వేస్తారని ఆశిస్తూ నాకు ఈ అవకాశం యిచ్చినందుకు స్పీకరుగారికి అభినందనలు అర్పిస్తున్నాను. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు సాగించుకుని వస్తున్నందుకు ప్రతిసభ్యుడు ముఖ్యంగా కాంగ్రెసు పక్షంలో ఉన్నవారు గర్వించాలి. ఈ ప్రభుత్వంలో యింతటి అభివృద్ధి కార్యక్రమములు 10 ఏండ్లలో, ముఖ్యంగా రెండవ పంచవర్ష ప్రణాళికలో చేసుకున్నాము, ఆ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని మూడవ పంచవర్ష ప్రణాళికను కూడ ఉత్సాహంతో ఈ విధంగా మనం అమలు జరుపుక పోయినప్పుడు దేశంఎంతో ముందుకుపోయి దేశంలోఉన్న బీదతనం చాలవరకు తగ్గుతుందని ఆశిస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు నా అభినందనలు అర్పిస్తున్నాను.

(Mr. Speaker in the Chair)

*శ్రీ పి. సుందరయ్య:—అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసంమీద. శ్రీ నరసింహారావుగారు దానిని బలపరుస్తూ లక్షణదాస్ గారు చేసిన ఉపన్యాసం విన్నతరువాత వచ్చిన అభిప్రాయాలను మార్చుకోవలసిన అవసరం ఏమీ లేదని కనబడుతున్నది. ఉష్ట్రపక్షి యిసుకలో తల దూర్చి ఏమీ ప్రమాదం లేదు అనుకొన్న రీతిగా వాస్తవిక పరిస్థితులు, అసలు ఆంధ్రప్రదేశ్ లో ఏమి జరుగుతోందో దానిని దృష్టిలో పెట్టుకోకుండా జరుగుతున్నవి. అన్నీకూడ సంతృప్తికరంగా ఉన్నాయి. అంతా అభివృద్ధి గాంచాము. అని దానితోనే సంతృప్తి పడినట్లుగా ఉన్నది. తప్పితే గవర్నరుగారి ఉపన్యాసంలో అసలు సమస్యలను గుర్తించి, వివిధ వర్గాల, వివిధ ప్రజల వివిధ ప్రభుత్వ డిపార్టుమెంటులలో జరుగు విషయాలను గురించి ఆదుర్దా పడడం, దానిని సవరించడానికి తగిన

మార్గాలు సూచించడం గాని, కనీసం యిటువంటి యిబ్బందులను ఎదుర్కొంటున్నాము, దీనిని గురించి శాసన సభ ప్రజా ప్రతినిధులు అంతా తగు సలహాలు చెప్పాలనేది కూడ అందులో కనబడడం లేదు. ఇప్పుడు నేను కొన్ని ముఖ్యమైన విషయాలు తీసుకుంటాను. ముందు విద్యారంగమును తీసుకుంటాను.

ఈ శాసన సభకు సంబంధించినంతవరకు యిది గవర్నరుగారి ఆఖరి ఉపన్యాసము కావచ్చు. ఎందుకంటే—తిరిగి కొత్త శాసన సభ వస్తుంది గనుక. ఈ శాసన సభలో గవర్నరుగారు నాలుగు పర్యాయములు ఉపన్యసించినారు. ప్రతిపక్షంనుండి ఏ సవరణలు అందుకు ప్రతిపాదించినప్పటికి, వాటినన్నింటిని త్రోసిపారవేసి వారికి అభినందనలు తెలుపడం యీ నాలుగేళ్లుగా వస్తున్నది. జరిగిన కృషిని సమీక్షించడానికి యీ నాలుగేళ్ల చరిత్ర తీసుకొనవచ్చు, లేక ఆంధ్ర శాసన సభ ఆరంభమై ఆరేళ్లయింది. యీ ఆరేళ్ల చరిత్రనయినా తీసుకొనవచ్చు. అసలు అభివృద్ధి ఏ మాత్రం జరగకపోలేదు, కొంత జరిగినది. కొన్ని ప్రాజెక్టులు కట్టారు; కొన్ని కొత్త స్కూల్సు ప్రారంభించారు. కాని, ఆ సంతృప్తే గవర్నరుగారు, ప్రభుత్వం చూసుకున్నట్లయితే అది వాస్తవికతకు, ముందు నిర్వహించవలసిన కర్తవ్యానికి ఎంతో దూరం అయిపోయే ధోరిణి అవుతుందని నేను మనవి జేస్తున్నాను. విద్యారంగాన్ని అవలోకించినప్పుడు, నిజంగా ప్రభుత్వం ఇందులో విఫలత చెందింది. మిగతా అన్ని డిపార్టుమెంట్సుతో పోల్చి చూసినప్పుడు ప్రధానంగా ప్రభుత్వంయొక్క పూర్తి విఫలత యీ రంగంలో కనబడుతుందనియే నిర్మొగమాటంగా చెప్పక తప్పదు. గత పర్యాయం వైస్ చాన్సిలర్ యొక్క నియామకం గురించిన విషయముతో మన శాసన సభ సమావేశము ముగిసినది.

ఇప్పుడు దానితోనే మొదలుపెట్టడం కొంత సవ్యంగా వుంటుందని భావిస్తున్నాను. అధ్యక్షా, నా ఉపన్యాసములో యింకా ముందుకు పోయే ముందు తమ వద్దకు ఒకసారి రావడానికి అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

(With the permission of Mr. Speaker, Sri P. Sundarayya approached the Chair and was seen conversing with Mr. Speaker.)

అధ్యక్షా, నేను ఉపన్యసించే సమయములో మీరు చైర్‌లో వున్నందుకు నాకు చాలా సంతోషముగా వుంది. నాకు, రాధాకృష్ణన్‌గారికి సంబంధించిన దానిని మీరు కొట్టేసినా, అందుకు నాకు అభ్యంతరంలేదు. నాకు ఫైనల్‌గా ఎడిట్ చేసి సప్లయ్ చేసినదానిలో వున్నదానిని గూర్చి ప్రస్తావిస్తాను. ముఖ్యమంత్రిగారు ఒక విషయం చెప్పారు. ఈ మంత్రివర్గం చాన్సలర్ మీద ఏదో వత్తిడి తెచ్చినారని, దాని ఫలితం యిదని నా యొక్క మెయిన్ చార్జి.

మిస్టర్ స్పీకర్ :—ప్రభుత్వం గవర్నర్ మీద వత్తిడి తెచ్చి, చేశారనేది మీ చార్జి.

శ్రీ పి. సుందరయ్య :—ఆ భాగం వుంచుతూ, దానికి ముఖ్యమంత్రిగారు ఒక సమాధానం చెప్పారు.

మిస్టర్ స్పీకరు :—అది అంతా వుంది.

శ్రీ ఎ. సత్యనారాయణ రాజు:— ఆ ఒత్తిడి అంటే ఏమిటి ?

శ్రీ పి. సుందరయ్య:—అవి మీకు ఛాన్సలరు గారికి వుండే సంబంధాలు. ఆ విషయాలను బయటపెట్టమని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—సుందరయ్య గారూ నేను వుంచాను. అది యిట్లా వున్నది.

"శ్రీ డి. సంజీవయ్య:—ఆమాట అనకండి. అనకూడదు. నేను సంసిద్ధంగా వున్నాను. నాకు ఏలాంటి జోక్యం లేదు. నాకు గాని విద్యాశాఖమంత్రికి గాని, మంత్రి వర్గానికి గాని ఏలాంటి జోక్యము లేదు. మిగతా జోక్యం ఏమైన ఉన్నదేమో నాకు తెలియదు. విచారణ చేస్తాను. It has nothing to do with the Vice-President or me Sir." ఈ మాటలు అందులో వుంచాను.

శ్రీ పి. సుందరయ్య:—అధ్యక్షా, మంత్రిగారు ఎప్పుడైనా లేచి రికార్డు చూపించమంటే చూపించలేక పోతానేమోనని నాభయం. అంతకంటె ఏమీ లేదు. ముఖ్యమంత్రి గారు కూడ ఒకసారి అసెంబ్లీలో చెప్పినదానిని కాదు అని అంటారని నేను అనుకోవడం లేదు. ఎప్పుడైనా వాదనవస్తే రికార్డు చూపించ మంటే యిది అవసరమవుతుంది.

తిరిగి అదే వ్యక్తిని వైస్-ఛాన్సలరుగా నియమించడం వలన ప్రజలలో తప్పనిసరిగా అనుమానాలకు దోహదం అవుతుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రభుత్వ ఒత్తిడికి లొంగకుండా కేవలం విద్య, విద్యార్థుల బాగోగులు ప్రధానమైనవిగా పెట్టుకొని నడుస్తుందని యీ వైస్-ఛాన్సలరు గారు నడుపగలరని విశ్వాసం మాత్రం ప్రజలకు కలగడం కష్టం. ముందు ఎల్. నారాయణ గారిని ఛాన్సలరు గారు ఎందుకు నిరాకరించారు? నిరాకరిస్తే ఎందుకు పెట్టారు? ఈ రెండింటికీ ప్రభుత్వం వారు సమాధానం చెప్పాలని demand చేస్తున్నాను. దీనికి ఛాన్సలరు గారు చెప్పుకోవాలి. లేకపోతే ఆంధ్ర విశ్వవిద్యాలయపు చట్టం అంతకూడ ప్రభుత్వం జోక్యం కలుగ చేసుకోవడానికి అవకాశమిచ్చే చట్టం అనేది వస్తుంది. ప్రభుత్వం nominate చేయవచ్చు. అధికారం వున్నది కాబట్టి 5 ఏండ్లు వుండవచ్చు కాని, కోర్టులకువెళ్లి అట్లా వుండడానికి వీలులేదనడానికి law point లేకపోవచ్చు గాని moral (నైతికంగా) యీ వ్యవహారం జరగలేదు. ఛాన్సలరు గారు మొదట ఒక పేరును reject చేసి, తరువాత అదే పేరును అంగీకరించారు. ఇది నీకెట్లా తెలుసు అంటే నేను enquiry కి తయారుగా వున్నానని చెప్పుతున్నాను. ఆ files తీసుకొని రమ్మంటున్నాను. ముఖ్యమంత్రి గారు నాకుగాని, విద్యామంత్రికి గాని ప్రభుత్వానికి గాని ఏమీ సంబంధం లేదు. మాకు ఆ విషయం తెలియదు అని చెప్పిన తరువాత గవర్నరుగారి నుంచి వచ్చిన జాబులలో వీరికి తెలుసును అనే సంగతి రుజువు అయింది. మంత్రిగారు లేచి ఆ files మాముందు పెట్టనంత కాలం నాకు సంబంధంలేదు. ఎ.ఎల్. నారాయణ గారిని వైస్-ఛాన్సలరుగా సూచించ లేదు. సలహా కూడ యివ్వలేదని చెప్పినంత మాత్రాన నమ్మే పరిస్థితిలో మేము గాని, ప్రజలుగాని వుండాలనుకోవడం పొరపాటు.

మిస్టర్ స్పీకరు:—డాక్టర్ ఎ. ఎల్. నారాయణ గారిని మొదటనే విద్యా మంత్రి గారు సిఫార్సు చేస్తే ఆఖరున కూడ గవర్నరుగారు ఒప్పుకున్నారనా మీ కేసు? లేకపోతే మొట్టమొదట గోపాలస్వామిగారి పేరు సిఫార్సుచేస్తే తరువాత ఏదో కారణాలవల్ల panel కు పంపించారనా? మొట్టమొదట మంత్రిగారు ఎవరిని recommend చేశారు, చివరకు ఎట్లా అయింది? గవర్నరుగారి ఉత్తరంవల్ల interfere అయినట్లు తెలుస్తుంది. ఇంతకూ మొట్ట మొదట ఏవరిపేరు సిఫార్సు చేశారు? వారి దగ్గరకు వచ్చిన పేరు కొట్టేశారనడానికి ఏమి చెబుతారు? మీరు మీకు వచ్చిన information ను బట్టి చెబుతారు. అంతేకాని మీరు correct చేయరు. You are a gentleman. మీకు వచ్చిన information ఎంతవరకు correct. దానికి contradict చేస్తున్నదేమో చూచుకోండి.

శ్రీ పి. సుందరయ్య:— Thanks. దురదృష్టవశాత్తు మంత్రివర్గంలోనే రెండు గ్రూపులున్నాయనేది ప్రపంచానికి, మనందరకూ తెలుసు. కాదనడానికి వీలులేదు. మంత్రివర్గం తరపున విద్యామంత్రిగారు Dr. A. L. Narayana గారు వైస్ ఛాన్సలరుగా వుండాలని పట్టుపట్టుతూ సిఫార్సు చేశారు. (రెండవ) యూనిటీ ఫ్రంట్ గ్రూపువారు గా॥ ఎం. ఆర్. అప్పారావుగారు వైస్-ఛాన్స లర్ గా వుండాలని పట్టుపట్టినారు. విద్యామంత్రి గారు ministerial group కు చెందినవారు. ఇంకొకటికూడ వుంది. శ్రీ గోపాలస్వామిగారినీ మంత్రివర్గం గ్రూపులలో వున్నా లేకపోయినా బాధ్యతాయుత స్థానంలో వున్నా యింకొక వ్యక్తి బలపరస్తు వచ్చారనివుంది. ఛాన్సలరు గారికి య్యిది చిక్కు సమస్యగా వచ్చింది. సలహా చెప్పుకున్నప్పుడు విద్యామంత్రిగారు డాక్టర్ ఎ.ఎల్. నారాయణ గారిపేరు సూచించారని తెలుస్తోంది. ఒక గ్రూపువారిని కాదని యింకొక గ్రూపువారిని పెట్టడం కంటే మూడవమనిషిని పెట్టితే మంచిదని ఒక ఆలోచనకు వచ్చి ఆర్డరుకూడ వేసి మరల వెనక్కు తీసుకున్నారనేది కూడ ఉన్నది. ఇది నాకు తెలిసినంత వరకు మంత్రివర్గం వారు ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా కాదని చెప్పి రెండవరోజున రుజువు కావడంతో నమ్మడం కష్టంగావుంది. అందుచేత ఫైలుస్సు ముందు పెట్టనంతకాలం prove చేయడం అంటే వేరువిషయం. ఆర్డరు వేసి ఇతర కారణాలచేత, బలవత్తరమైన కారణాలచేత, వేసిన ఆర్డరును ఉపసంహరించుకుని ముగ్గురూ వద్దులే, క్రొత్త పేర్లు వస్తాయేమో అని చూసారు. మన మంత్రిగారు రికమెండు చేసినది మాత్రం డాక్టర్ ఎ. ఎల్. నారాయణ గారినే అని దానిని నిరాకరించడానికి బలవత్తరమైన కారణాలుండడం వల్లనే గవర్నరుగారు నిరాకరించారని మా information, మరొక panel ను ఇవ్వడానికి సాధ్యంకాలేదు. Panel Selection Commitee లో ఇద్దరు ప్రముఖులు మేము అంతా ఆలోచించి ఇచ్చిన పేర్లు మీరు త్రోసివేసినపుడు మాకు మాత్రం గౌరవం లేదా, మరల క్రొత్త పేర్లు ఇవ్వాలంటే ఇదేనా మా పని అని తమ ఆత్మగౌరవం నిలబెట్టుకోడానికి మేము వేరే panel సూచించము, ఆ కమిటీలో ఉండదలచుకో లేదని రాజీనామా ఇవ్వడంతో క్రొత్త సెలక్షన్ కమిటీని ఎన్నుకునే హక్కు సిండికేటుకు ఉందా అనే విషయం వచ్చింది. దానితో ఛాన్సెలరుగారు చిక్కులో పడ్డారు. ఆర్డరు మారిస్తే ఒక గొడవ; ఆర్డరు నెన్సు ఇస్తే మరొక గొడవ—ఈ గొడవ ఎందుకు, విద్యామంత్రి గారు చెప్పిన ప్రకారం చేస్తే వదలిపోతుందని ఇట్లా

చేశారని నేను అనేది.

మిస్టర్ స్పీకరు:—వారు సరిగా చెప్పలేదనేకదా—whole point is that.

శ్రీ పి. సుందరయ్య:—మంత్రివర్గం deny చేయవచ్చు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:— On a point of order, Sir. దేనినైనా గవర్నమెంటు deny చేసినపుడు మేము అంగీకరించము అని ఊహాగానాల మీద ఉపన్యాసాలు చేయవచ్చునా ? 'అట, అట' అంటూ వెడతే, ఎంత నిజం ఉన్నదో, ఏమో, కాంగ్రెసులో గ్రూపులున్నాయని వారంటే కమ్యూనిస్టులలో గ్రూపులున్నాయని మేమంటే ఏమిలాభం ?

మిస్టర్ స్పీకరు:—ఆ పాయింటునుంచి పోతున్నాము. ప్రభుత్వం సరియైనది చెప్పలేదని ఒక్క పాయింటు తప్ప తక్కినది అవసరంలేదు. Point of order ఏమీలేదు.

శ్రీ పి. సుందరయ్య:—నేను శాసనసభా వేదికమీద మంత్రిగారికి, ఛాన్సెలరుగారికి వైస్ ఛాన్సెలరుగా ఉన్నవారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే— ఇన్ని జరిగిన తరువాత, ప్రజలలో అనుమానాలున్నవి కాబట్టి ఏదో గుండుసున్నాంటి ఉందని అనుకుంటున్నారు కాబట్టి—

మిస్టర్ స్పీకరు:—ఏదో వచ్చాడు—ఇప్పుడేమి చేస్తాము.

శ్రీ పి. సుందరయ్య:—వస్తే, రాజీనామా పెట్టవచ్చు.

మిస్టర్ స్పీకరు—ఆఁ రాజీనామా పెడతాడూ—అంత తేలిగ్గానా—

శ్రీ పి. సుందరయ్య:—మన భావిపౌరులను తయారుచేసే ఆంధ్ర విశ్వ విద్యాలయం వంటి మహోన్నత పీఠంలో—

మిస్టర్ స్పీకరు:—మొదట మంత్రివర్గం ఒప్పుకున్నారు. రెండవ పానెల్ ఇమ్మంటే వారు resign చేసారు. చివరకు మొదటవానికే ఇచ్చారు. మనకేమి? Any criticism against the Government is relevant, not against the Vice-Chancellor. ఒకటి ఉంది. I must tell you, Mr. Leader of the opposition, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఏమి జరుగుతున్నది, ఏవిధంగా discretion ఉపయోగిస్తున్నాడు అనేది relevant కాదు, మన jurisdiction లోనిది కాదు. ప్రభుత్వం ఎంతవరకు interfere అయినది అన్నది ఒక్కటే మనం చూడాలి. మీరు చెప్పినదాంట్లో ఒక్కటే—ముఖ్యమంత్రి ఎరుగము అన్నారు; గవర్నరుగారు in spite of the advice of the Government అన్నారు. అది తప్ప ఇంకా ఏదో తమబోటి leader చెబుతూ పోతే ఏమిచేస్తాము ? What have we to do with the Andhra University ?

శ్రీ పి. సుందరయ్య:—భావిపౌరులను తయారుచేసే ఆంధ్ర విశ్వ విద్యాలయం వంటి మహోన్నతమైన institution కు ఇంత తతంగం జరిగిన తరువాత దానిలో involve అయిన వ్యక్తులు బాధ్యతాయుతస్థానంలో ఉండడం ఆంధ్రదేశానికి, ఆ వ్యక్తికి, భావి విద్యార్థులకు, ప్రభుత్వానికి ఎవరికి కూడా శుభ ప్రదం కాదని, మంచిదికాదని, ప్రతిష్ఠకాదని, ఆ నైతిక ధర్మాన్ని వారు కాపాడు కోవాలని మాత్రమే ఈ క్షణంలో చెప్పదలచుకున్నాను.

*Mr. Speaker*:—I must only give a ruling that we have no jurisdiction with regard to actions of the Chancellor in appointing a Vice-Chancellor. Therefore, let us go to the next point. You can only accuse the Government that what they have done is wrong. You have sufficiently said that and they are going to reply. That is all.

అంతే కాని వారందరూ లేచి పోవాలంటే ఎట్లా? ఏమో అదంతా recorded proof ఏమీ కాదు. I think you would better leave it there.

శ్రీ పి. సుందరయ్య:—గవర్నరు గారి institution ను విమర్శించడానికి నాకు హక్కు లేక పోవచ్చు. ఆంధ్ర దేశానికి సంబంధించి ఛాన్సెలరు కాని ఏ కమిటీ కాని ఏ పని చేసినా తప్పు అని చెప్పడానికి నాకు సర్వహక్కులున్నాయి. ఛాన్సెలరును appoint చేసే విషయంలో హక్కు లేక పోవచ్చును కాని ఆయన చేసే ప్రతి పనిని విమర్శించే హక్కు ప్రతి శాసన సభ్యునికి ఉంది.

*Mr. Speaker*:—I doubt it.

శ్రీ పి. సుందరయ్య:—అట్లా అయితే రూలింగ్సు తీసుకొని తరువాత close చేయండి.

మిస్టర్ స్పీకరు— అది ఆటోనమస్ బాడీ.

We are here concerned with the Government's actions, not with the actions of the Senate, Syndicate, Chancellor, Vice-Chancellor. That has nothing to do. అట్లా అన్నా అడుగుతా మంటే ఎట్లా? I do not think so.

శ్రీ పి. సుందరయ్య:—నేను చెప్పేది ఏమిటంటే-ఛాన్సెలరు విశ్వ విద్యాలయానికి డబ్బు ఇవ్వడం లేదు. చట్టంలో కాని రాజ్యాంగంలో కాని ఎక్కడా ఛాన్సెలరు చేసిన పనిని విమర్శించ కూడదని ఎక్కడా లేదు. Actలో లేదు.

No act of the Chancellor in carrying out this Act shall be questioned or shall be criticised by any member of the Assembly or any Court. ఇటు వంటిదేమీ యాక్టులో ఎక్కడా లేదు. లేనప్పుడు ఈ రకంగా జరిగిన తరువాత letters నడిచిన తరువాత విమర్శించే హక్కు లేదని తమరు అనడం

మిస్టర్ స్పీకరు:—ప్రభుత్వం డబ్బు ఇస్తున్నామాట నిజమే అనుకోండి. అయినప్పటికి ఒక స్టేజిలో should we not leave it to their own discretion? అంత కంటె మనం ఏమి చేస్తాము?

శ్రీ పి. సుందరయ్య:—యాక్టును మనస్సులో పెట్టుకొని సవ్యంగా చేస్తున్నంత కాలం విమర్శించ కుండా ఉండవచ్చు. Encomiums కూడా pay చేస్తాము. దానికి వ్యతిరేకంగా తతంగం జరిగిన తరువాత............

మిస్టర్ స్పీకరు:—Result కూడా మనచేతులలోనిది కాదు. The appointment of a committee అంత వరకు మనం ఏమీ చేయడానికి లేదుకదా; Two

persons were appointed by the Syndicate, one person by the Chancellor. వారు అపాయింట్ చేసినవారిలో one is a Supreme Court judge; another is the Vice-Chancellor of a sister University. ఛాన్సెలరు యూనియన్ మినిస్టరును ఒకరిని అపాయింట్ చేసారు, వారు పేర్లు ఇచ్చారు. నామినేషన్ల చేయడంలో మంత్రి వర్గం influence ఉంటుంది; గవర్నరు వారి advice ప్రకారం నడుస్తారు; అందుచేత అసలే తప్పు అనే question లేదు. అడిగాడు ఏదో పేరు చెప్పారు, చివరకు ఆపేరే వేసారు, ఏమి జరిగినా, రెండవ panel అడిగారు అనగానే suspicions, గుసగుసలు, rumours వచ్చాయి అనుకోండి, అయితే What have we to do now? మొదటే వేసివుంటే మీరు అడిగేవారా అని.

శ్రీ పి. సుందరయ్య:—మొదటనే వేస్తే ఈ చర్చ ఉండేదికాదు. ఆ వ్యక్తి సరియైన వాడు అవునా, కాదా అనే విషయం తీసుకొన పలసినచోటే తీసుకునే వారము, సుప్రీం కోర్టు జడ్జిగా ఉన్న సుబ్బారావుగారు, గత 15, 20 సంవత్సరాలుగా అత్యంత ముఖ్యమైన యూనివర్సిటీకి వైస్ ఛాన్సెలరుగా ఉన్నవారు ఛాన్సెలరు చేసిన పనికి ఒకరకంగా నిరసనగా..................

మిస్టర్ స్పీకరు:—ఎ. ఎల్. నారాయణగారికి సంబంధించి కాదు అది. రెండవ పానెల్ ఎందుకు అడిగారు అని అది అయిపోయింది కదా!

శ్రీ పి. సుందరయ్య:—మూడు పేర్లు వారు పనికిరావని మొదట reject చేసి వేసిన తరువాత ప్రజలందరు ఇటువంటి వారి యాజమాన్యం క్రింద విశ్వ విద్యాలయం నడవడం మనదేశానికి..................

మిస్టర్ స్పీకరు:—Chancellor was not a good person అంటారు. ఛాన్సెలరు మంచివాడు కాదంటారు-అంతేనా.

శ్రీ పి. సుందరయ్య:—నేను చెబితే కోప్పడతారని చెప్పలేదు కాని, అధ్యక్షా, మీరు చెప్పినవే సరియైన పదాలు. ఛాన్సెలరు తన బాధ్యతను బాధ్యతాయుత స్థానంలో నిర్వహించవలసినరీతిగా నిర్వహించలేదు.

మిస్టర్ స్పీకరు:—అని మీ case., ఛాన్సెలరు సరిగా చేయలేదు అనండి. Let us go to the next point.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు:—అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులైన సుందరయ్యగారు అరగంట కాలం దానిపై తీసుకున్నారు. గవర్నరుగారి ఉపన్యాసంపై వారి వ్యాఖ్య వినాలని చాలామంది అనుకుంటూంటారు. ప్రతిపక్ష నాయకుని ఉపన్యాసము ముఖ్యమైనదికాబట్టి ప్రజాస్వామ్యానికి అది జీవగర్ర కాబట్టి ఎక్కువ సమయం తీసుకున్నందుకు నాకు అభ్యంతరం లేదు అనుకోండి. అయితే నా వ్యక్తిగతమైన అభిప్రాయం చెప్తాను. తమరు చెప్పిన విషయం చాలా ముఖ్యమైనదని భావిస్తున్నాను. అదేమంటే యిక్కడ సమస్యల్లా ప్రభుత్వానికి సంబంధించినది. ఈ House కు బాధ్యత వహించేది ప్రభుత్వం, ప్రభుత్వంయొక్క చర్యపైన సుందరయ్యగారు చేసిన విమర్శ, దానికి సమాధానం చెప్పుకోవలసిన బాధ్యత ప్రకారం ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రిగారు గాని విద్యామంత్రిగారు

గాని సమాధానం చెబుతారు. తమరు చెప్పింది చాల అందమైన, న్యాయమైన విషయం. ఎందుకంటె ఎవరైతే appoint అయినారో ఆ వ్యక్తిపైన discussion కాదిక్కడ. జరిగిన appointment లో ఎటువంటి procedure ను follow అయినారో ఆ ప్రొసీజరు ప్రశ్నార్థకముగా ఉన్నది, లేదా తప్పుగా ఉంది చట్ట విరుద్ధముగా వుంది అని ప్రతిపక్ష నాయకులు point out చేయడంలో యేమాత్రం అపసవ్యం లేదు. అందులో కనుక లోపం ఉంటే దానికి చెప్పవలసిన సమాధానం వేరే ఉంటుంది. అందుచేత యిప్పుడు సమస్యల్లా తమరు సరిగ్గా చెప్పినట్టుగా చేసినదాంట్లో, ప్రభుత్వం తీసుకున్న చర్యలపైన బాధ్యత ప్రభుత్వానికి House కి ఉంది. అక్కడ ఏమవుతుంది, అక్కడ వారు ఎలాంటి వారు? అనేటటువంటి డిస్కషన్‌కు యిక్కడ తావు లేదు అని మా తరపున మనవి చేస్తున్నాను. సరియైన ధోరణిలో ఎన్ని గంటలు మాట్లాడినప్పటికీ మాట్లాడవచ్చును. వేరే సమస్యలు గురించి సెనేట్‌లో మాటలాడవచ్చును. వారితరపున ఇంకా ప్రెస్ ఉంది. వారికి చెప్పవచ్చును. మహోన్నతమైన విద్యాసంస్థకు అధికారిని నియమించిన తరువాత ఆ అధికారి సమాధానం చెప్పకోడానికి అవకాశంలేని పరిస్థితి ఉన్నప్పుడు వారి వ్యవహారంపైన మనకు హక్కు ఉందికదా అని వారికి హక్కులేకుండా పోవడం ప్రజాస్వామ్యానికి భంగంగా ఉంటుంది. దానికి వేరే రంగం ఉంది. వేరే క్షేత్రం ఉంది. ఇది కాదు. సుందరయ్యగారు University prestige ఆంధ్రజాతి గౌరవము పెంపొందించాలని కోరుతున్నారు కనుక యీ సమస్య గురించి చర్చించేటప్పుడు విశ్వవిద్యాలయ అధికారిగా appoint అయిన వ్యక్తికి కొన్ని పౌరహక్కులున్నాయి, వారు చెప్పుకునే అవకాశంలేదు కనుక ప్రభుత్వ చర్యపైన మాత్రమే పరిమితం కావాలని తమ దృష్టికి తెస్తున్నాను.

*Mr. Speaker*: Why should Dr. A. L. Narayan resign ? What has he done, poor gentleman ? ఎవరో వేశారు. వేస్తే వచ్చారు. కనుక, go on finish చేయండి. మీ పాయింటు తెలిసినది కదా.

శ్రీ పి. సుందరయ్య:— నాటైములో అందరూకలిసి అర్ధగంట తీసుకున్నారు.

మిస్టర్ స్పీకరు:—ఇతర పాయింట్లకు యింకో అర్థగంట ఎక్కువయిస్తాను.

శ్రీ పి. సుందరయ్య:—తరువాత, ఆ విశ్వవిద్యాలయాన్ని అటుపెడదాం, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తిరిగివస్తాం. ఉస్మానియా విద్యార్థుల ఫీజు గురించి రేపు Adjournment motion ఉందికనుక అర్ధగంటలో తేలేసమస్యకాదు కాబట్టి యిప్పుడు ఎక్కువ చెప్పను. అది ప్రత్యేకంగా ఆలోచించవలసిన సమస్య. విశ్వవిద్యాలయం autonomous, మీకేమీ సంబంధం లేదంటారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రభుత్వం ఎట్లాచేసినదో ఆ పద్ధతి చూచుకున్నప్పుడు "Autonomous, మాకేమీ సంబంధం లేదు" అనే వాదన యికముందైనా విద్యామంత్రిగారు మానేయాలి. అవసరం వచ్చినప్పుడు జోక్యం చేసుకుంటూనే ఉంటారు, లేనప్పుడు autonomous అనే వాదన తెస్తారు. అది మానేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగినదానికి బాధ్యత వహించాలి. విద్యార్థుల జీతాలు పెంచడంవల్ల రూ. 80 వేలు వస్తుందో లక్షరూపాయలు వస్తుందో అటుంచండి, కొన్ని డిపార్టుమెంటులను అనవసరంగా maintain చేస్తున్నారు.

లేకపోతే అక్కడ అక్కడ ఉద్యోగస్థులకు నాలుగు రూపాయలకు ఒక రూపాయి ఎక్కువచేశాము అనే వాదన లేక పోవడంలేదు. నేను ప్రభుత్వాన్ని ఒకటి అడుగుతున్నాను. విద్యను కేవలం ప్రాథమిక దశలలోనే కాకుండా ఉన్నతవిద్య, విశ్వవిద్యాయాలలో కూడా ఉచితంగా యిచ్చేవైపునకు పోతుండగా ఉచితంగా యిచ్చేప్రయత్నాలకు బదులు "ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చాల పెచ్చుజీతాలున్నాయి, ఢిల్లీ విశ్వవిద్యాలయములో ఎక్కువ ఉన్నాయి, లండను విశ్వవిద్యాలయంలో, అంతకన్న అమెరికాలో ఎక్కువఉన్నాయి" అని వాటితో పోల్చి చూసుకుంటూ "ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చాల తక్కువఉంది. ఎక్కువ చేసినప్పటికి 10 %, 20 % కన్న ఎక్కువ లేదా. 16 రూపాయలు యిచ్చేవారికి 20 రూపాయలు చేశాము" అనే వాదనవల్ల ఏమీ ఉపయోగం లేదు. ఆ సిద్ధాతం పొరపాటు సిద్ధాంతం. విశ్వవిద్యాలయం అభివృద్ధి అయ్యేకొలది పెరుగుతున్న ఖర్చులను ప్రజలందరి మీద - డబ్బు యిచ్చుకోగలిగిన వారిమీద వేయాలనేది ప్రభుత్వ పన్నుల విధింపు విధానం, కావలసిన గ్రాంటులు ప్రభుత్వంయివ్వాలి. ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి కాబట్టి ప్రభుత్వం యివ్వక పోయినందువల్ల విద్యార్థుల మీదవేస్తాం అంటున్నారు. మంత్రిగారు యిచ్చే సమాధానం, " మేము 68 లక్షలు గ్రాంటుగా యిస్తున్నాం. ఇదికాక ఇంజనీరింగు కాలేజి, మెడికలు కాలేజి, అగ్రికల్చర్ కాలేజీలకు 5 లక్షలు యిస్తున్నాం. మొత్తం 73 లక్షలు యిస్తున్నాం. మిగిలిన విశ్వవిద్యాలయాల వారికి అదికూడా యివ్వటం లేదు, ఇంకెక్కడయిస్తాం,'' అనవచ్చు. వారుయివ్వగలరా లేదా? ఏరకంగా చేయడం? అనేవి తరువాత చూసుకుందాం. ఖర్చులు పెరిగాయన్న కారణంచేత విద్యార్థులమీద వేయండి అనడం న్యాయంకాదు. విశ్వవిద్యాలయాల ఖర్చులు పెరిగినవని విద్యార్థుల నుండి వసూలుచేయడం తప్పితే ఇంకొగత్యంతరం లేదని చెప్పేవాదన విద్యావిధానానికి గొడ్డలి పెట్టు తప్ప ఇంకొకటి ఏమీకాదు. అది తప్పుడు సిద్ధాంతం భావిపౌరులను తయారు చేయడానికి ఉచితంగా విశ్వవిద్యాలయాలలో సౌకర్యం యివ్వడానికి బదులు ఖర్చులు పెరిగాయి కనుక జీతాలు పెంచుతున్నాం అనేది వచ్చినప్పుడు ఖర్చులు అనవసరమని చెప్పేవాదన ఉంది. దానివల్ల ఉపయోగం యేమీలేదు. అందుచేత ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించడానికి పూనుకోకుండా, 'విశ్వవిద్యాలయాలు autonomous, ఇచ్చే డబ్బు యిచ్చేశాము. Manage చేసుకోలేక పోతే యేమిచేయగలం' అనే వాదన చేయ కూడదు. విద్యార్థులమీద వేసినట్లయితే interfere కావడానికి ప్రభుత్వానికి అధికారంఉంది. లే పోతే చట్టంతీసుకునిరండి passచేద్దాం. ప్రతిపర్యాయం autonomous అని చెప్పేవాదన నిరుపయోగమైన వాదన అని స్పష్టంగా కనబడుతోంది. Autonomy అన్నప్పటికీ education యొక్క syllabus, qualification వాటినిగురించి academic విషయాలలో autonomy గాని administration విషయాలలో పిల్లలమీద ఎంతజీతాలు పెంచాలి అనేవన్నీ కూడా autonomy అంటే అర్థంలేని వాదన. Academic గా ఎంత autonomy యివ్వాలంటే మదరాసు యూనివర్సిటీ వాళ్లు వారిమాతృభాష తమిళంలో విద్యాబోధన చేయడానికి వెంటనేవీలుకాదు. అని యూనివర్సిటి వారనగా దానిపై ప్రభుత్వానికి విశ్వవిద్యాలయం వారికి ఘర్షణ జరుగుతోంది. అవసరమైతే చట్టం తెస్తుంది. స్వతంత్రం అంటే చదువు సిలబస్ మొదలగు అంశాలలో స్వతంత్రం ఉంటుంది. విద్యార్థుల

జీతాలు పెంచడంలో స్వతంత్రం యిస్తామనే దానికి వీలులేదు. ఇదిజరిగిన తరువాత రెండునెలల నుంచి జరుగుతున్నప్పటికి అన్నిటికన్న ఆశ్చర్యకరమైన విషయం. ముఖ్యమంత్రిగారు విద్యార్థుల గురించి సానుభూతిగా ఆలోచిస్తామని వైస్‌ఛాన్సలర్ గారు, విద్యామంత్రిగారు కూర్చుని పరిష్కారం చేస్తారని చెప్పడం వారి కర్తవ్యం, ఆ విధంగాచెప్పారు. సమ్మె జరగడం న్యాయమైనదా కాదా అనే విషయంలోకి పోవడంలేదు. పొరపాటుగా చేశారా మంచిగా జరిగిందా అనికూడా యిప్పుడు చెప్పను. ఒక సమస్యఉంది, వారంరోజులు విద్యామంత్రి గారి డైరీ, వైస్‌చాన్సలర్ గారి డైరీ చూడండి. వారికి చాల పనులుండవచ్చు. ఉంటె వారిద్దరూ కలుసుకొనడానికి ఒకరోజు వారుండరు ఒకరోజు వీరుండరు, ఈరీతిగా నాలుగు పర్యాయములు జరిగింది. ఈసమస్య పరిష్కారం చేయకుండా వైస్‌చాన్సలర్ గారు ఎక్కడికో వెళ్లారు. వారు వచ్చేవరకు debate కూడా చేయడానికి వీలులేదు వాయిదా వేయాలన్నారు. వచ్చినతరువాత బోగట్టాయిస్తాం ఆతరువాత fix చేయాలన్నారు. మీరు రేపే fix up చేశారనుకోండి' వారి పద్ధతిని ఇంగ్లీషులో 'Nero fiddles when Rome is burnnig' అనేది తప్పితే ఇంకోటి యేమీ కాదని నేను చెప్పవలసివస్తుంది. జటిలమైన సమస్య ఏదైనా వున్నప్పుడు వైస్ ఛాన్సలర్, మంత్రిగారు కూర్చుని ఆలోచించాలి. మెహబూబ్‌నగర్ లో రైల్ యాక్సిడెంట్ అయినప్పుడు ఎక్కడో ఢిల్లీలోవున్న కాంగ్రెస్‌పార్టీలో ముఖ్యుడైన లాల్ బహదూర్ శాస్త్రిగారు "నాహయాంలో రెండు యాక్సిడెంట్స్ జరిగాయి, అవి జరగకుండా నేనేమీ చర్య తీసుకోలేకపోయాను కాబట్టి నేను రాజీనామా చేస్తాను'' అని చెప్పి ఆ మంత్రి పదవికి వారు రాజీనామా ఇచ్చారు. పరిష్కరించగలరా లేదా అన్నది వేరు సంగతి. ఇక్కడ ఇలా సంఘటనలు జరుగుతున్నప్పుడు దానిని పరిష్కరించకుండా తమ తమ కార్యక్రమాలలో వుండటం, లేదా టూర్లలో వుండటం సవ్యమైనది కాదు. కనుక విద్యామంత్రిగారు, వైస్‌ఛాన్సలర్ గారు దీనిని సీరియస్‌గా తీసుకొని వెంటనే పరిష్కరించాలని మనవిచేస్తున్నాను. వైస్ ఛాన్సలర్ గారు ఊళ్లోలేరంటున్నారు.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామరావు:—వారు ఊర్లో లేరు.

శ్రీ పి. సుందరయ్య:—లేకపోవటం తప్పని నేను అంటున్నాను. "ఈ విషయంలో మేము ఏమీ చేయదలచుకోలేదు. మేము గవర్నమెంటుకు, పోలీసులకు అప్పగించాము. కాలేజీలు మూసివేశాము. విద్యార్థులు మా కాళ్ళమీదపడి మేము చెప్పినట్లు జీతాలు ఇవ్వటానికి సిద్ధపడితే తప్ప దాని గురించి యింకో పరిష్కారమార్గం లేదు." అని ఆఖరుమాటగా చెప్పినట్లు అర్థం చేసుకోమంటారా? అదైనా చెప్పమనండి.

*Mr. Speaker*:-So long as lakhs of rupees are paid by the Assembly to the University, the Vice-Chancellor ought to, with great respect and consideration, undrestand what the opinion of this House is: The Vice-Chancellor has also a great duty and responsibility to understand what the opinion of this Supreme Democratic instituttion of the State is, because it is sanctioning lakhs of rupees to him and to his institution. Therefore, it is wrong.....

శ్రీ పి. సుందరయ్య:—ఇప్పుడు కూడా మంత్రులకు, వైస్‌ఛాన్సలర్ గార్కి, సిండికేట్‌కు, సెనేటువారికి విజ్ఞప్తి చేసేదేమిటంటే ఈ సమస్యను ఎట్లాగైనా పరిష్కరించటానికి పూనుకోవాలి. ప్రభుత్వం గ్రాంటు ఎక్కువ ఇవ్వకపోతే మేము ఏమి చేస్తాం అనే వాదనను సెనేట్ వారు తీసుకువస్తున్నారు. ఏవో ఖర్చులు పెరిగాయి కాబట్టి మేము విద్యార్థులపై జీతాలు పెంచుతాము. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పెంచారు కాబట్టి ఇక్కడకూడా పెంచుతాము అనే వాదన సరైనది కాదు. ప్రభుత్వంముందు అంగీకరిస్తే వైస్‌ఛాన్సలర్‌ను కన్విన్సుచేయడం కష్టం కాదు. ఈ వ్యవహారాన్ని ఇదేధోరణిలో నడిపితే మాకు అధికారంవుంది కాబట్టి మేము చేస్తామని అంటే అది చేయటానికి మార్గం ఇదిమాత్రం కాదని మనవిచేస్తున్నాను. మిగిలిన విషయాలన్నీ రేపు వస్తాయనుకోండి. అప్పుడు చెప్పుతాను.

నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెడతామంటున్నారు. కాని దానికి అవసరమైన స్కూల్స్‌లేవు. కావలసిన స్థలాలులేవు. వున్నచోట్ల స్థలాభావంవల్ల విద్యార్థులను చేర్చుకొనటం లేదు. ఫస్ట్‌ఫారమ్‌లో చేరటానికి పట్టణానికి వస్తే స్కూల్లో ప్రవేశం లభించటంలేదు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఎలిమెంటరీ కోర్స్ 7 సం॥లు పెట్టి, తరువాత సెకండరీ కోర్సు అని పెట్టింది. రెండు సంవత్సరాల నాడే 7 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఎలిమెంటరీ కోర్సు బాగుంది. దానిని ఏ ఏ స్థలాలలో ఇంప్లిమెంట్ చేయదలచుకొన్నారో ఆ ప్రాంతాలలో 66 నాటికి బదులు ఇప్పుడే అనుమతి ఇవ్వవలసిందని కోరాము. కాని అలా ఇవ్వటానికి వీలులేదు, 65 సంవత్సరము తరువాత ఒక సంవత్సరము తరువాత ఒకసంవత్సరం చేయాలని చెప్పారు. ఇప్పుడు 6,7,8, తరగతులకు వున్న సిలబస్ ప్రకారం స్కూల్స్‌లేవు. వున్న స్కూల్స్‌లో స్థలం చాలటంలేదు. అందుచేత చదువుకోవాలనే ఉత్సాహంతో వున్న పిల్లలకు, చదివించాలనే కోర్కెగల తల్లిదండ్రులకు నిరుత్సాహం కల్గుతున్నప్పుడు విద్యావిధానాన్ని జయప్రదంగా నడపటానికి ప్రభుత్వం చేస్తున్న కృషి ఏమిటని అడుగుతున్నాను. గవర్నరుగారు తమ ప్రసంగంలో (మూడు వందల అరవై అయిదో, నాలుగువందల అరవై ఒకటో) 365 లేక 461 మిడిల్‌స్కూల్స్ ఓపెన్‌చేశామని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కోర్సును 65 నాటికి ప్రతి ఎలమెంటరీ స్కూలులో 7 వ తరగతివరకు చెప్పటానికి అవకాశం కలుగచేస్తామని చెబుతున్నప్పుడు ప్రతి వేయి మందికి ఒక ఎలిమెంటరీ స్కూల్ ప్రకారం తెరచినా ఆంధ్రప్రదేశంలో 40వేల స్కూల్స్ కావలసివుంటాయి కాని 400 స్కూల్స్‌వుంటే ఏం ప్రయోజనం? ఇప్పుడు వేయి హైస్కూల్స్ వున్నాయి, 800 మిడిల్‌స్కూల్స్‌వున్నాయి. యింకో 400 పెట్టినా సరిపోవు. ఇంటిగ్రేటెడ్ ఎలిమెంటరీ స్కూల్స్ పెట్టినప్పుడు కూడా తగిన సంఖ్యలో స్కూల్స్ లేకపోతే మన విద్యా విధానం దెబ్బతింటుందని మనవిచేస్తున్నాను. ఇక, ప్రైమరీ స్కూలులో 5 వ తరగతి పాస్‌అయితే ఫస్ట్‌ఫారమ్‌లో చేరటానికి వీలులేదు. దానికి వేరే పరీక్ష పాస్‌కావాలి. ప్రభుత్వం నిర్ణయించిన సిలబస్‌తో 5 వ తరగతి పాస్‌అయినా మళ్లా 6 వ తరగతిలో చేరటానికి పరీక్షపాస్ కావాలనటం సరైన పద్ధతా? అని అడుగుతున్నాను. ఇక కాలేజి ఎడ్మిషన్స్ విషయంలో సైన్స్, టెక్నికల్ కోర్సుల విషయం వచ్చినప్పుడు 8 మెడికల్ కాలేజీలు, 6 ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టామని సంతృప్తి పడితే ఉపయోగంలేదు. కాని వాటిలో

ఎడ్మిషన్స్ దొరకటంలో ఇబ్బంది కల్గుతున్నది. నేనొక సారి కరెస్పాండెన్స్ కోర్స్ పెట్టాలని సూచిస్తే విశ్వవిద్యాలయంవారు పనికిరాదన్నారు. మంత్రిగారు మనమేంచేస్తాం? యూనివర్శిటి ఆటానమస్ బాడీఅంటారు. ఈవినింగ్ కాలేజీలు హైదరాబాద్‌లోనే వున్నాయి. ఆంధ్ర ప్రాంతంలోనూ, తెలంగాణా లోని ఇతర ప్రాంతాలలోనూ కూడా ఏర్పాటుచేయాలి. ఇక, ప్రొఫెషనల్ కాలేజీల విషయం వచ్చినప్పుడు ఈ మధ్యనే ప్రభుత్వం ఒక మంచిపని చేసింది. సెలక్షన్ కమిటి ఇంటర్‌వ్యూలను రద్దుచేసి మార్కులను బట్టి ఎడ్మిషన్స్ ఇవ్వాలని చెప్పారు. ఆ గౌరవం విద్యామంత్రిగారికే ఇవ్వాలో? లేక మరెవ్వరికి ఇవ్వాలో? మేము ఎప్పటినుంచో తీసేయాలని చెబుతున్నా వినక చివరకు ఒక మంచిపని చేశారంటే ఆ గౌరవం ఎవరికి ఇవ్వాలో నాకు తెలియటంలేదు.

మిస్టర్ స్పీకర్:—విద్యామంత్రిగారికే ఇవ్వాలి.

శ్రీ ఏ. సత్యనారాయణరాజు :— ఏదైనా చెడు అని అనుకొంటే అది ప్రత్యేకంగా విద్యామంత్రిగారికా? మంచిపని అయితే ఆ గౌరవం ఇవ్వరూ?

శ్రీ పి. సుందరయ్య:—నేను తప్పకుండా ఇచ్చేవాడ్నే. కాని అయిదు సంవత్సరాలనుండి వారు వెహిమెంట్‌గా వ్యతిరేకిస్తూ వచ్చారు. అది చూసిన తరువాత అకస్మికంగా మారిపోయారంటే ఆశ్చర్యంగా వుంది.

మిస్టర్ స్పీకర్:—అప్పట్నుంచి ఆలోచిస్తున్నారు. చివరకు ఒక కంక్లూషన్‌కు వచ్చారు.

శ్రీ పి. సుందరయ్య:—అధ్యక్షా, మీరు చెప్పారు కాబట్టి ఆ గౌరవం విధ్యామంత్రిగారికి ఇస్తున్నాను. మిగిలిన కాలేజీలలోనూ, హైస్కూల్స్‌లోనూ కూడా సెలక్షన్ కమిటీలను తీసివేసి మార్కుల బట్టి ఎడ్మిషన్స్ ఇస్తే బాగుంటుంది. ఇకనైనా విద్యామంత్రిగారు మంచి చేయబోతే కాబినెట్ అడ్డం రాకుండావుండా లని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉపాధ్యాయులకు సంబంధించిన పే కమిటి రిపోర్టు ఏకగ్రీవంగా అంగీక రించబడింది. కాని దానిలో ముఖ్యమైన సూచన నేటివరకు అమలు జరగలేదు. టీచర్స్‌కు ప్రమోషన్స్ చాలా తక్కువ. అందుచేత వారికి క్వాలిఫికేషన్ బట్టి ఉద్యోగాలు ఇవ్వాలి. బి. య్యే. పాసైన వానిని 80 రూపాయలు ఇస్తాం, ప్రైమరీ స్కూలులో పనిచేయవలసిందని, సెకండరీ గ్రేడ్ పాస్ అయినవారికి హైయ్యర్ సెకండరీ గ్రేడ్ ఇస్తాం అదికూడా పాస్ కావలసిందని అని చెప్పే పద్ధతి పనికిరాదు. గ్రాడ్యుయేట్ అయినప్పుడు అతనికి తగిన ఉద్యోగం ఖాళీలేకపోయినా హైయ్యర్ సెకండరీగ్రేడ్ అయినప్పుడు దానికి తగిన పోస్టు లేకపోయినా అతను ఎలిమెంటరీ గ్రేడ్‌లో పనిచేస్తున్నా అతని జీతం అతని క్వాలిఫికేషన్ ప్రకారం ఇవ్వాలని కమిటీలో ఫైనాన్స్ మినిష్టర్ ఎదుట అంగీకరించిన పాయింట్, కమిటి అది పాస్‌చేసి 3 సంవత్సరాలు అయినది. కాని ముఖ్యమైన పాయింట్స్‌ను అమలు జరుపకుండా వున్నారు. అది టీచర్స్ యొక్క అసంతృప్తికి దారితీస్తున్నవి. అందుచేత ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని వెంటనే అమలు జరపాలి. 48-120 స్కేల్ సెకండరీ గ్రేడ్ టీచర్స్‌కు మంచిది కాదు, 50-120 అని చెబితే

వారు అంగీకరించారు. అంగీకరించిన తరువాత హిందీ పండిట్స్‌కు వర్తింపదు, తెలుగు పండితులకు, డ్రాయింగ్ టీచర్స్‌కు, డ్రిల్ మాష్టర్లకు వర్తించదని అనేక మినహాయింపులు పెట్టారు.

Drawing masters కు, తెలుగు పండితులకు, సంస్కృత పండితులకు, ఉర్దు మున్షీలకు, హిందీ టీచర్లకు, వీరందరికి, ఇదివరకు secondary grade scale ఇచ్చినప్పుడు, ఆ secondary grade scale 50–120 చేసినప్పుడు వీళ్ళందరికి మాత్రం వర్తించదని మళ్ళా ఒక G. O issue చేయడం ఏమిన్యాయమని అడుగుతున్నాను. ఇదేమి discrimination? దీన్ని గురించి జాబు వ్రాస్తే మూడు నెలలైన సమాధానం లేదు. ఇక aided schools లో గాని, ఇతర schools లో గాని, secondary schools లోని non-teaching staff విషయం చూడండి. ఈ non-teaching staff ను ఆ Department వాళ్లు Pay Committee ముందు ఆ list లో పెట్టలేదు. కాబట్టి, ఆ కమిటీవాళ్లు ఇచ్చిన రిపోర్టులో వారి విషయం సూచించలేక పోయింది. అవతల ఇది దృష్టికి తెచ్చినప్పుడు, ఈ జీతాలు వీరికి కూడ వర్తింప చేయవలెనని Pay Committee లో అందరము ఒప్పుకొన్నాము, ఆ విధంగా వారికికూడ ఆ scale వర్తింపజేశారు. కాని 1-11-59 నుంచి కాకుండ 1-1-60 నుంచి వారికి ఇచ్చారు. రెండు నెలలు పోయింది, ఈ రెండు నెలలు వాళ్లకు అది అమలు చేయక పోవడంవల్ల వాళ్లకు ఏమి జరిగిందంటె వాళ్ల seniority పోయింది, increment పోయింది. వందలకొలది ఈ నష్టానికి గురి అయినారు. ఈ కమిటీ చేసిన recommendations ప్రభుత్వము అంగీకరించి, implement చేసినాకూడ ఆవిధంగా వారికి ఉపయోగం లేకుండా పోయింది. కనుక దీనిని గురించి serious గా ఆలోచించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత ఈ secondary grade లోని వారికే promotions లేవు కాబట్టి, ఒక selection grade నాల్గవవంతు స్థానాలకైన 75-150 scale లో పెట్టవలసిందని కోరాము. దానిని ఈ నాటికికూడ ప్రభుత్వము ఆలోచిస్తామని చెప్పడం తప్పితే, ఏమీచేయలేదు. ఒక తెలంగాణాలో ఇదివరకు ఉన్నవారికి 81-180 scale లో ఉన్న స్థానాలకు మాత్రం అది వర్తింప జేస్తాము, కొత్తగా వచ్చిన వాళ్లందరికి తెలంగాణాలో వర్తింపజేయము అన్నారు. ఒక order వేస్తే అది అందరికి సమానంగా వర్తింపజేయకుండా, ఎంతసేపటికీ, మినహాయింపులు, మినహాయింపులు క్రిందనే భాగాలు భాగాలుగా చేయడం తప్పితే మరేమి చేయడంలేదు. ఈ సమస్యను పరిష్కరించే దానికోసం, వ్యక్తిగతంగా మాట్లాడ నప్పుడు, న్యాయమే అంటారు, represent చేసినప్పుడు న్యాయమే అంటారు, కాని ఆచరణలో వచ్చేటప్పటికి, చేయడంలేదు. డబ్బు లేదంటారు. డబ్బు కావాలంటె ధనవంతులవద్ద రాబట్టే మార్గం ఎందుకు చూడకూడదో నాకేమి అర్థం కావడం లేదు. తరువాత అన్నింటికంటె ముఖ్యమైనవిషయం, గత పర్యాయం నేను అసెంబ్లీలోకూడా చెప్పాను. ప్రభుత్వోద్యోగులు హిందీగాని, ఉర్దుగాని మూడేళ్లలో pass కాకపోతే, increment ఆపివేస్తామని ప్రభుత్వము ఒక order [illegible] plan లో వచ్చిందో నాకు అర్థం కావడంలేదు. [illegible] ఉద్యోగస్థులు ఇండియాలో ఎక్కడైనపోయి పని

చేయవలసి ఉంటుంది కాబట్టి అటువంటి వాళ్లకు అది వర్తింపజేస్తే కొంత అర్థం ఉందనుకోవచ్చు లేక రాష్ట్రములో ఉన్నతోద్యోగుల కేంద్రప్రభుత్వముతో సంప్రతింపులు చేయవలసి యుంటుంది కాబట్టి, అటువంటి వారికి అది వర్తింపజేసిన, ఏమో అనుకోవచ్చు, కాని, ఆంధ్రదేశములోనె ఉంటె, తెలుగులోనె పెరుగుతున్నటువంటివారు, చిన్న చిన్న ఉద్యోగస్థుల నుంచి పై ఉద్యోగస్థుల వరకు అందరు హిందీగాని, ఉర్దూగాని తప్పకుండా నేర్చుకోవలసిందని నిర్బదం ఎందుకు పెట్టవలసిన అవసరం ఉన్నదో నాకు మాత్రం కన్పడడంలేదు. ఈ విధంగా హిందీని బాగుచేసేదానికి చేస్తున్నారా? అయినా నిర్బంధంతో ఏదైనా వస్తుందా? ఈ మధ్య నా వద్దకు కొన్ని కేసులు వచ్చాయి. కొంతమంది మిగత అన్ని subjects లోను 50, 60 మార్కులు తెచ్చినటువంటివారు, హిందీలో 15 మార్కులు వచ్చినాయని వారిని detain చేయడం జరిగింది, కొంతమందిని ఆ కారణంచేత పరీక్షలకు పంపించక పోవడం జరిగింది. అతని యొక్క విజ్ఞానానికిగాని, అతని యొక్క జీవనోపాదిని సంపాదించుకొనే దానికి గాని, అవసరం లేనటువంటి దానిని నిర్బంధించడం ఎందుకని నేను మంత్రివర్గాన్ని అడుగుతున్నాను.

*మిస్టర్ స్పీకర్*:—అయితే అవసరం అయినటువంటి **subjects** ఏమిటి? సైన్సు రోజూ పనికివస్తున్నదా?

*శ్రీ వి. సుందరయ్య*:—ఇప్పుడు **mathematics** ఉన్నదనుకోండి.

*మిస్టర్ స్పీకర్*:—అదిమాత్రం ఎందుకు? $2 \times 3 = 6$ అంటె సరిపోదా; అంతమాత్రం నేర్చుకొంటె చాలదా? దేశంమీద ఒక పెద్ద **policy** పెట్టుకొని **all India level** లో ఒక **national subject** గా పెట్టుకొన్నటువంటిది అవసరం లేదంటారే, ఎట్లా.

*శ్రీ వి. సుందరయ్య*:—1956 లో కేంద్ర ప్రభుత్వమునకు అన్ని పార్టీలు ఇచ్చిన ఒక **memorandum** లో మేముకూడ హిందీ జాతీయ భాషగా ఉండాలనేది అంగీకరించాము. కాని దీనిని ఈ రీతిగా చేస్తే వస్తుందా అని నేను అడుగుతున్నాను. దానికి ఇప్పుడు ప్రభుత్వము అవలంబించే విధానం సరిఅయినదేనా అని అడుగుతున్నాను. అసలు మీకు చెప్పాలంటె నేను హరిజన కుటుంబములో పుట్టినవాడిని.

*మిస్టర్ స్పీకర్*:—పుట్టితే, తప్పేమీలేదు.

*శ్రీ వి. సుందరయ్య*:—నిజమే, తప్పేమీలేదు, అందుకు బాగా గర్విస్తున్నానుకూడా. కాని చెప్పదలచిందేమిటంటె, పుట్టినప్పటి నుంచి **library facilities** చదుకోటానికి ఇంకా అన్ని **facilties** ఉన్నవారికైతే పరవాలేదు. కాని అత్యధిక పేద ప్రజలకు, అలాంటి అవకాశాలు ఉండవు. నిత్య జీవితం గడచేది కష్టంగా ఉంటుంది. వాళ్లు ఉద్యోగానికి ఎంత వరకు కావలెనో, వాళ్ల జీవనభృతి సంపాదించుకోడానికి ఎంత వరకు చదువు కావలెనో అంతవరకు చదువుకొంటె చాలు, కాని, దేశాన్నంతటిని ఐక్యం చేయాలని, కనుక దేశానికంతా ఒకే భాష ఉండాలని వారినికూడా చిన్న బిడ్డల

దగ్గరనుంచి పెద్ద వారివరకు అనేక ప్రజానీకాన్నికూడ ఈ విధంగా నిర్బంధంపెట్టి నేర్చుకోమ్మంటె ఎట్లా? వాళ్లకు ఉండే శక్తి అసలే పరిమితిగా ఉంటుంది. వాళ్ల పరిమితి శక్తిని ముఖ్యమైన అవసరమైన subjects కు ఒక ఉద్యోగం సంపాదించుకోనేందుకు గాని, లేక ఇతర విధంగా జీవనోపాధిని గడించుకొనే దానికి గాని కావలసినంత వరకు వినియోగించు కోగలరు గాని, వారికి ఉండే పరిమిత శక్తితో నీవు అన్ని subjects నేర్చుకోవలసిందే అంటే ఎట్లా? లేకపోతే వాళ్లకు అన్ని సమాచారాలు వీలుగా జేసిననాడు మీరు ఆ విధంగా అన్నికూడా compulsory చేస్తే సరిపోతుంది గాని, ఇట్లా ముందుగా చేస్తే దానిమీద వారికి అసంతృప్తి కోపము కలగడం తప్పితే వాళ్లు నేర్చుకొనేదంటూ ఉండదు. నేను జైలులో ఉన్నపుడు హిందీ రెండు నెలలలో నేర్చు కొన్నాను. కాని నిర్బంధం చేసి రెండు నెలలలో ఎవరైనా నేర్పించ గలరా?

మిస్టర్ స్పీకర్:—ఇప్పుడు నిర్బంధంచేసి నేర్పించాలనే.

శ్రీ పి. సుందరయ్య:—నేను చెప్పేది, school final లో నిర్బంధం చేస్తే చేస్తారు. కాని ఆ ఒక subject లో fail అయినారనే కారణంచేత............

మిస్టర్ స్పీకర్:—ఏదో ఒక subject లో fail అయితే పరవాలేదు అనండి గాని, కేవలం హిందీలోనే అని చెప్పడం ఎందుకు.

శ్రీ పి. సుందరయ్య:—ఏదో ఒక subject అని కాదు, తాను ఉద్యోగానికి పోయే దానికి పనికి రానటువంటిదాంట్లో కూడా pass కావాలనేటటువంటి నిర్బంధం కూడదంటాను. ఎందుకంటె దాంట్లో fail అయిన దానివల్ల fail అని పించుకొని మరల మూడేళ్ల దానికొరకు కుస్తీపట్టవలసి వస్తుంది. అది పాస్ అయ్యేవరకు ఉద్యోగానికి పనికిరాకుండా ఉంటాడు. తరువాత ఇప్పుడు ప్రభుత్వోద్యోగులందరు హిందీ పాస్ అయితేగాని increment ఇవ్వమని చెప్పేటటువంటిది హిందీని ఎవరైనాగాని సంతోషంగా ఆహ్వానించే పద్ధతా? ఢిల్లీ ప్రభుత్వము 1968 నుంచి Union Public Service Commission పరీక్షలు కూడా హిందీలో ఉండవచ్చునని చెప్పింది. 1956 లో Linguistic Commission వారు ప్రతి Regional language లో కూడాను అంటే 14 scheduled languages అన్నింటిలో కూడాను, ఈ union పరీక్షలలో వ్రాసే హక్కు ఉన్నదని చెప్పారు. కనుక, ఎవరి మాతృభాషలో వారు వ్రాయ గలిగినప్పుడే అందరికి సమానవకాశాలు ఉంటాయి, అట్లుగాకుండా English ను గాని, హిందీనిగాని రెండవ భాషగా నేర్చుకొని నేను, మాతృభాషలో వ్రాయడానికి అవకాశం లేక, English లో గాని, హిందీలోగాని వ్రాయయంటే, హిందీ మాతృభాషగా గల వారితో సమానంగా compete చేయడం కష్టం. అవి competitive examinations, కనుక వాటిలో అందరికిని సమానవకాశాలు ఇవ్వవలసి యుంటుంది. అయితే 14 మాతృభాషలు మనం గుర్తించాము. Competitive examinations కు అందరికీ ఒకే రూలు పెట్టండి. అంతేగాని యీరకంగా చేయటం మంచిది కాదు. 1956 లో వీరు యిచ్చిన మెమోరాండానికి కూడా వ్యతిరేకమని [illegible] చెప్తున్నాను. అవతల అసంతృప్తిని కలగజేయటానికి యిది

విశ్వవిద్యాలయంలో మాతృభాషలో బోధనా కార్యక్రమం అమలుపెట్టే విషయంలో మంత్రిగారు తమ పూర్వపు అభిప్రాయాన్ని యిప్పుడు మార్చుకొన్నారేమో తెలియదు. ఎప్పుడో భవిష్యత్తులో ఆ మార్పు తెస్తామని చాలా సార్లు చెప్పారు. సెలెక్షన్ కమిటీని రద్దుచేసినట్లు వారికి రాత్రికి రాత్రి కలవచ్చి మార్చుకుంటే సంతోషిస్తాను. ఆ రకంగా మార్చుకున్నట్లు కనపడుటలేదు. మొన్నటి సెన్సస్ లెక్కలలో చదువుకొన్నవారి సంఖ్య 21 % అని చెప్పారు. గత 10 సంవత్సరాలలో 13 % నుంచి 21 % అనగా 8 % literacy పెరిగితే మిగిలిన 80 % జనాభా అక్షరాస్యులు కావటానికి 50, 60, ఏండ్లకు పైగా పడుతుంది, కనుక విద్యారంగంలో విఫలం అవుతున్నామనేది మంత్రివర్గం కూర్చొని బాగా ఆలోచించాలి. ముందుకు పోతున్నామని ఆత్మసంతృప్తి పడితే లాభంలేదు. ఇంకా మంత్రిగారు, విద్యాశాఖ ఎంత అలసత్వంగా ఉన్నారో యింకొక ఉదాహరణ చెబుతాను. రాజమండ్రిలో మాపార్టీ కాన్ఫరెన్సు జరిగినప్పుడు వెళ్ళి మరొక పర్యాయం చూశాము: అక్కడ వీరేశలింగంగారి స్మారక చిహ్నాలు చూస్తే ఆంధ్రులం తలవంచుకొని సిగ్గుపడవలసిన పరిస్థితి ఉన్నది. మేము కూడ దీనిని యింతకాలం గట్టిగా ప్రభుత్వ దృష్టికి తీసుకురాకపోవడం తప్పు అని అంగీకరిస్తున్నాము. కాని మంత్రులు కూడ చాలసార్లు అక్కడ టూర్ చేస్తూంటారు. వారికి అక్కడ ఉన్న పరిస్థితులు తెలియనివి కావు. తెలియకపోతే అదికూడ తప్పే. అక్కడ వీరేశలింగంగారి సమాధిమీద ఉన్న పాలరాతి చక్రం ఎవరో తీసుకుపోయారు. వీరేశలింగంగారి ప్రార్థనా సమాజభవనంలో వర్షంకురుస్తుంది. పుస్తకాలు మొదలయినవి తడిసిపోతున్నాయి. ఇంకా అక్కడ బ్రహ్మసమాజ ప్రార్థనా మందిరం, (దేవుడు అని కాకపోయినా, మంచి భావాలను కలుగజేసే చోటు) ఆదారిన పోయేవారు పండుకొని యిష్టమువచ్చినట్లు వాడుకొనే మందిరంక్రింద తయారవుతోంది. ఇదంతా ప్రభుత్వానికి తెలియకపోవడం ప్రభుత్వ తప్పు. తెలిసిన తరువాత చర్యతీసుకొనకపోవటం అంతకంటె తప్పు. వీరేశలింగంగారు కూర్చునే కుర్చీ, వారు ఉపయోగించే దీపం, వారి పుస్తకాలు ఎక్కడ ఉన్నవి? దానికోసం ఒక గది పెట్టారు. అక్కడ శుభ్రంగా ఉంచుటకు చక్కని బీరువా, లైబ్రరీ లేదు. వారి జీవితకాలంలో ఆంధ్రజాతి రినైశాన్సుకు ఎంతో కృషి చేశారు. ఆకాలంలో ఆయనను ఒక మూలపురుషుడుగా అంగీకరించినందుకు మనం ఏమిచేశాము. అక్కడి పరిస్థితి ఏ మంత్రి వెళ్ళి చూచినా సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి. ఆంధ్ర వైజ్ఞానం, ఆంధ్ర సంస్కృతికి కృషిచేసిన వారిని గౌరవించేపద్ధతి యిదేనా? రవీంద్రుని జయంతుత్సవం చేశాము. ప్రపంచ మంతా గౌరవించిందని చేశాము. సంతోషించదగినది. వీరేశలింగంగారిని గురించి కూడ ఎందుకు ఆలోచించకూడదని అడుగుతున్నాను — అక్కడ రాజమండ్రిలో చూశాము. వితంతువుల వివాహంకోసం ఏర్పాటుచేసిన **(Women's After-Home)** భవనం ఉన్నది. అక్కడ 100 మంది వుంటారు. 80 మందికంటె ఎక్కువఉంచుటకు వీలులేనిచోట 100 మందిని ఉంచి వృత్తులు నేర్పించటానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. అది సంతోషమైనదే. కాని బిల్డింగ్సు కట్టుటకు సెంట్రల్ గవర్నమెంటు గ్రాంటు యిస్తూంటుంది. దానికి

యీ ప్రభుత్వం కూడ కొద్దో గొప్పో matching grants యివ్వాలి. అది ఆలస్యం చేయుటవల్ల lapse అవుతున్నవి. అక్కడ chalk pieces industry మొదలైనవి ఉన్నవి ; తగిన స్థలంలేదు. యంత్రాలు ఉంటాయి. పనిచేసేందుకు అవకాశం ఉండదు. ఈరీతిగా ప్రభుత్వ విద్యావిధానం పరకంగా విఫలం అవుతున్నదీ తార్కాణం చెబుతున్నాను. నావిమర్శమీద కోపగించుకోవద్దు. వీరేశలింగంగారు నవ్యాంధ్రజాతికి, Andhra renaissance కు మూలపురుషుడు ; వారి స్మారకార్థం తగిన రీతిని కొన్ని లక్షలు అయినా ప్రభుత్వం ఖర్చుపెట్టి చేయాలని చెబుతున్నాను.

రెండేండ్లనాడు సూర్యరాయ ఆంధ్రనిఘంటువు 7 వ సంపుటం రాలేదని, చర్యతీసుకోవాలని మంత్రిగారికి వ్రాశాము. చర్య తీసుకొన్నారా అని జ్ఞాపకంచేస్తే వెంటనే ఫోన్ తీసుకొని సెక్రటరీగారికి ఫోన్ చేశారు. ఇంతవరకు ఏమి జరగలేదు. ఈమధ్య ప్రభుత్వమే అది చేస్తాము, యిది చేస్తాము, తెలుగు సారస్వతం పెంపొందిస్తున్నాము అన్నారు. కాని విద్యారంగంలో ఈ ప్రభుత్వం వాదనలో విఫలం చెందినదో చెప్పాను.

తరువాత రెవిన్యూ శాఖలో బంజరుభూముల పంపకం గురించి చెప్పాలి. ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవయ్యగారు వచ్చిన తరువాత గత మార్చి 21 తేదీపై ఉగాదికి బంజరుభూములు ఎక్కడఉన్నా పంచిపెట్టి పట్టాలు యిస్తామని అన్నారు. అది చాల క్లిష్టమైనది కాబట్టి ఉగాదిలోపుగా కాదు, డిసెంబరు లోగా చేస్తామన్నారు. కొన్ని ఆర్డర్సు యిచ్చారు. గవర్నరుగారి ఉపన్యాసంలోకూడ పట్టాలు యిచ్చామని చెప్పారు. అంతకుముందు 5, 6 లక్షల ఎకరాలకు 6 లక్షల ఎకరాలకు యిచ్చామన్నారు. మొత్తం 10, 12, లక్షలకన్న ఎక్కువ యివ్వలేదు. కాని గవర్నమెంటు యిచ్చిన లెక్కలలో 40 లక్షల ఎకరాలు సాగుకు పనికివచ్చే బంజరుభూములు ఉన్నవని, ఇవి గాక 30 లక్షల ఎకరాలు పశువుల మేతకొరకు ఉన్నవని అన్నారు. నిషిద్ధజాబితా పేరుతో యింకా ఉన్న కొన్ని లక్షల ఎకరాలు యిందులో చేర్చలేదు. ఈవిధంగా చూస్తే దాదాపు 1 కోటి ఎకరాలు పంచిపెట్టడానికి ఉన్నవి. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్సువల్ల 15 ఏళ్లనుంచి సాగుచేసుకొంటున్న లక్షలాది కుటుంబాలను తొలగిస్తున్నారు. ఉదాహరణకు నెల్లూరు, కొవ్వూరు తాలూకాలలో చెరువులో తట్టుభూములు 10 వేల ఎకరాలకు పైగా 65 చెరువులలో, 10 వేల కుటుంబాలకు పైగా 1946 నుంచి సాగుచేస్తున్నారు. అధికోత్పత్తి చేయాలనే దృష్టితో ఎక్కడ వీలుగా ఉంటే అక్కడ సాగుచేసుకొనేందుకు పర్మిషన్ యిచ్చిన రోజులనుంచి జరుగుతోంది. స్థానిక భూస్వాములను తొలగించాలని చూస్తే అది సాధ్యం కాలేదు. 1956 లో గోపాలరెడ్డిగారున్నప్పుడు అటువంటివాటికి పట్టాలు యిస్తే సరిపోతుందన్నారు. పట్టాలు యివ్వమని మేము వ్రాస్తే 61 వ ఫిబ్రవరిలో అనగా అయిదేళ్లు అయినతరువాత సమాధానం వచ్చింది. అది 1956 లో శంకరయ్యగారు పెట్టిన అర్జీకి సమాధానం. ఈ చెరువులలో తట్టుభూములలో వ్యవసాయంచేస్తే దానిక్రిందఉన్న ఆయకట్టుదార్లకు నష్టం కాబట్టి అక్కడ సాగుచేసే వారిని తొలగించడానికి నిర్ణయం చేశామని 1961 ఫిబ్రవరిలో జవాబు వచ్చింది.

15 ఏండ్లుగా వారు సాగుచేసుకొంటూంటే, నష్టం లేకుండా ఉన్నప్పుడు యీనాడు వారు సాగుచేసుకోటానికి అభ్యంతరం చెప్పటం సరైనది కాదు. వారు ఎఫ్.టి యల్. పైన ఉన్నటువంటి భూములను సాగుచేసుకొంటున్నప్పుడు, ఆ భూములు వారికి పట్టా ఇవ్వాలని మేము ప్రభుత్వానికి చెప్పినపుడు, ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నామన్నారు. చివరకు, మే26వ తేదీన ఆలోచించవలసిన అవసరం లేదని, వారిని భూములనుండి తొలగిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా కాళహస్తిలో చాలామంది బంజరుదార్లు సాగుచేసుకొంటున్న బంజరుభూములను భూస్వాములకు ఇవ్వటానికి ప్రభుత్వం పూనుకొంటున్నది. బంజరుదార్లకు పట్టాలివ్వటానికి యీ మధ్య ప్రభుత్వం పూనుకొంటే, వారికి పట్టాలివ్వవద్దని ఇక్కడనుండి ఉత్తరువులివ్వబడినవి. ఈనాడు బంజర్లను సాగుచేసుకొంటున్న పేదవారిని భూముల నుండి తొలగించటానికి ప్రయత్నం చేస్తున్నారు. నూజివీడు, సత్తెనపల్లి ప్రాంతంలోని కొన్ని భూములు సెటిల్‌మెంట్ రికార్డ్సులో బంజరుభూములుగా ఉన్నవి. ఆ భూములలో అడవి పెంచాలని చెప్పి, ఆ భూములను సాగుచేసుకొంటున్నవారిని తొలగిస్తున్నారు. భద్రాచలం, కొత్తగూడెం, బూర్గుంపాడు తాలుకాల్లో అడవికొట్టి స్థానిక అధికారులు చట్టప్రకారం కాకపోయినా, వందల వేల ఎకరాలు భూస్వాములకు పట్టాలిస్తున్నారు. అది ఆపుచేసే దిక్కు లేదు. మరొక్క ప్రక్క జనం కిక్కిరిసిఉన్న ప్రాంతాల్లో, అడవి పెరగటానికి అవకాశం లేనటువంటి ప్రాంతాల్లో పేదప్రజానీకం సాగుచేసుకొంటున్న భూమినుండి వారిని తొలగించి, అడవి పెంచటానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రాజెక్టు భూములలో ఎకరానికి 250 రు.లు తీసుకొని పేదప్రజానీకానికి భూములకు పట్టాలిస్తామని అన్నారు. ఆరకంగా కొంతమందికి పట్టాలిచ్చారు. కాని కృష్ణాబేరేజి క్రింద ఉన్న 28 వేల ఎకరాలను ఆ రకంగా ఇవ్వటానికి వీలులేదని, వేలం వేసి, ఆవిధంగా వచ్చే డబ్బుతో హరిజనులకు ఇళ్లుకట్టిస్తామని, ఇతర సౌకర్యాలు కలుగజేస్తామని చెబుతున్నారు. హరిజనులు సాగుచేసుకొంటున్న భూములనుండి వారిని తొలగించి, భూస్వాములకు ఆ భూములిచ్చి, ఆ డబ్బుతో ఆ హరిజనులకే ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పటం - నిరర్థకమైన వాదనని చెప్పక తప్పదు. కొల్లేరు భూములు కో-ఆపరేటివ్ సొసైటీలు పెట్టి పేదప్రజానీకానికి ఇస్తామన్నారు. భూస్వాములు ఇంజన్ పెడుతున్నారనిచెప్పి, వారికి ఆ భూములు ఇస్తున్నారు. పేదప్రజానీకానికి భూమి లేకుండా చేస్తున్నారు. తెలంగాణాలో గైరాన్ భూమి సమస్య ఉన్నది. ప్రతి గ్రామంలో సాగయ్యే భూమిలో నూటికి పది పాళ్లు పశువులమేతకు భూమి ఉండాలని చెప్పి, పశువులమేత పేరుతో, సాగుదారులను భూములనుండి తొలగించటానికి నోటీసులిచ్చారు. ఇవాళ తొలగిస్తారేమో, రేపు తొలగిస్తారేమోననే భయంతో ప్రాణాలు చేతిలోపెట్టుకొని, అక్కడి పేదరైతాంగం భూమి సాగుచేసుకొంటున్నారు. 1917 రెగ్యులేషన్ ప్రకారం కోయప్రజలుగల ప్రాంతంలోని భూములను కొనటానికి వీలులేదని ఉన్నది. అయితే అందులో ఒక మినహాయింపు క్లాజుకూడ ఉన్నది. వారు సాగుచేసుకోలేమని అంటే-ఆ భూమి తీసుకొని ఇతరులకు పట్టాలివ్వవచ్చునని ఉన్నది. వారు సాగుచేసుకోలేమని అన్నారు అనిచెప్పి, భద్రాచలం ప్రాంతంలో కొన్ని వేల ఎకరాలు భూస్వాములకు పట్టాలిచ్చారు. బూర్గుంపాడు కొత్తగూడెం కోయప్రజలు చేసుకొంటున్న భూములను ఎక్కడో వరంగల్‌లో, ఖమ్మంలో ఉన్న

భూస్వాములకు పట్టాలు ఇవ్వటం జరిగింది. డిప్రెస్డ్ క్లాసులవారికి రిజర్వు చేసి పెట్టిన భూములనుండికూడ-ఆ భూములను సాగుచేసుకొంటున్న వారిజనులను-తొలగించి రాజకీయబాధితుల పేరుతో ఇతరులకు ఇవ్వటం జరుగుతున్నది. రొంపేరు పరియాలో-నర్సరాయపాలెం, మారుకొండపాలెం ప్రాంతంలో-యీ విధంగా జరుగుతున్నది. ఇంతవరకు సాగుచేసుకొంటున్న వారని తొలగించి, భూములు రాజకీయబాధితులకు ఇస్తున్నారని మేము ఇదివరకు ప్రభుత్వానికి చెప్పినపుడు, ఆవిధంగా తొలగింపబడినవారికి వేరేచోట భూములిస్తామన్నారు. కాని ఒక ఎకరం ఇవ్వవలసినవారికి 30 సెంట్లు, 40 సెంట్లు చొప్పున భూములు ఇస్తున్నారు. ఆవిధంగా ఇస్తే, వారు ఎట్లా వ్యవసాయం చేయగలరని అడుగుతున్నాను. కాబట్టి ప్రభుత్వం వెంటనే అటువంటి ఆర్డర్స్‌ను విత్‌డ్రా చేసుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

సీలింగ్ బిల్లు ఒక నాటకం అయిపోయింది. భూస్వాములనుండి భూమి తీసుకొని భూమి లేనివారికి ఇచ్చే ప్రశ్న ఇక లేదు. కనీసం సాగుచేసుకొంటున్న బంజరుదార్లనైనా బంజర్లనుండి తొలగించకుండాచూడాలి. వారికిపట్టాలిప్పించాలి. పట్టాలిప్పిస్తామని వారినుండి కరణం, మునసబులు, పటేల్ పట్వారీలు లంచాలు తీసుకొంటున్నారు. బంజరుదార్లను తొలగించే కార్యక్రమం విరమించుకొని, అందుకు అవకాశం ఇస్తున్న ఉత్తరువులను వెనువెంటనే విత్‌డ్రా చేసుకోవాలి. భూమిలేనివారికి భూములిచ్చేటప్పుడు, కేవలం పార్టీ విచక్షణతో చూడకుండా, భూమిలేని పేదవారందరికి భూమి ఇవ్వాలి. గ్రామంలో, పట్టణాలలోకూడ ఇళ్ళస్థలాల సమస్య చాలా తీవ్రంగా ఉంది. ప్రభుత్వం ఆ సమస్య పరిష్కరించే విషయం ఆలోచించటంలేదు. గవర్నర్ గారి ఉపన్యాసంలోకూడ ఆ ప్రసక్తి లేదు. రాజభవనం సిబ్బందికి 15 లక్షల ఖర్చు పెడుతున్నారు. కాని, పేద ప్రజానీకానికి ఇళ్ళస్థలాలు ఎక్వయిర్ చేయటానికి మనదగ్గర డబ్బుఉండదు. పేద రైతాంగం సాగుచేసుకొంటున్న భూములలోనే, ప్రభుత్వం వ్యవసాయ క్షేత్రాలు సీడ్ ఫారమ్స్ పెట్టటానికి ప్రయత్నించి, సాగుదార్లను భూములనుండి తొలగిస్తున్నది. కౌలుదార్ల బిల్లు సెలక్ట్ కమిటీ స్టేజీలో ఉన్నది, అది అసెంబ్లీలో ప్రవేశ పెట్టినపుడు కొద్దోగొప్పో కౌలుదార్లకు ఉపకరించే క్లాజులున్నప్పటికీ సెలక్ట్ కమిటీస్టేజ్‌లో అవన్నీ పూర్తిగా నిరుపయోగం చేసే రీతిగా, పూర్తిగా బిల్లును మార్చటం జరుగుతున్నది. అందుకు అధికారపార్టీగా ఉన్న కాంగ్రెస్ కేబినెట్ అనుమతి పొందింది. ఇంతవరకు కౌలుదార్లకు ఉండే హక్కులను ఊడబెరికే అమెండ్‌మెంట్స్ తీసుకువచ్చి మొత్తం బిల్లు మార్చి తీసుకురావటం ఎంతవరకు రైటో ఆ సమయం వచ్చినపుడు, మీ ఎదుట కాన్‌స్టిట్యూషనల్‌గా పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేస్తాను. అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన బిల్లుకు పూర్తి వ్యతిరేకంగా రూలింగ్‌పార్టీ సెలక్ట్‌కమిటీలో మార్పుచేస్తే, అది పక్రమం అవుతుందా కాదా అనేది అప్పుడు ఆలోచించుకోవచ్చును. ఆ బిల్లు కౌలుదార్ల హక్కులను రక్షించుటకు బదులు, భక్షించేరీతిగా తయారవుతున్నది. కార్మిక రంగం గురించి గవర్నర్ తమ సంతృప్తి ప్రకటించారు. ఇచ్చిన అవార్డులను అమలు జరుపుతున్నారు..........

ఇక కార్మిక వర్గానికి గురించి చేసినచట్టాలు అన్నీ అమలు జరుపుతున్నాము. అవార్డులన్ని చక్కగా అమలుజరుపుతున్నాము అని గవర్నరుగారు అన్నారు. అయితే గవర్నరుగారికి తెలియదుఅనుకోండి. ప్రభుత్వంవారే వ్రాస్తారు. ఇవన్నీ ప్రభుత్వానికి తెలియదు అనేది సత్యంకాదు. ఈ శాసనసభా వేదికలోనే చేసిన అవార్డులు సరకంగా implement కావడంలేదో ఎన్నో పర్యాయములు చెప్పాము. ప్రభుత్వం తగిన చర్యతీసుకొనడంలేదు. అటువంటి హక్కులేకపోతే వెంటనే చట్టం తీసుకురమ్మని కూడ చెప్పాము. మొదటి ఉదహారణగా Road Transport Corporation సంగతి తీసుకుందాము. 4, 5 ఏళ్ళనాడు workers తో ఒడంబడిక చేసుకున్నారు. నేటికి దానిని అమలు జరపడంలేదు. నెల్లూరు జిల్లాలో మైకాగనులు ఉన్నాయి. నా దగ్గర పూర్తి రిపోర్టులు ఉన్నాయి. 1952 లో సిలికాసిస్ జబ్బుపడి నష్టపరిహారం కొరకు ఒకమనిషి కోర్టుకువెళ్ళాడు. ఈ కోర్టుకాదు ఆకోర్టుకాదు అని త్రిప్పారు. యింతలోనె అతను చనిపోయాడు రాపూర్ తాలుకా కలిచేడులో ఉన్న బషీర్ మైకాగనిలో అడిపయ్యకు ప్రమాదం జరిగి నడుము విరిగింది. నష్టపరిహారం కోరుతూ 1952లో application పెట్టుకున్నాడు. యజమాని హాజరు కాలేదని వాయిదా వేస్తూవచ్చారు. అతను చనిపోయాడు. ఆ తరువాత అతని భార్య దానికోసం తిరగడం మొదలు పెట్టింది. మళ్ళీ యజమాని హాజరుకాలేదని వాయిదా వేస్తూవచ్చారు. భార్య చనిపోయేదాకా తిరగడం జరిగింది. ఆమె తరువాత minors గా ఉన్న కొడుకుల కొరకు పెదతండ్రి కోర్టుకువెడితే 1957 ఆగస్టు ఆఖరున, ఆరోజు కూడ యజమాని రాకపోతే Labour Court 3 పండ్లు అయిన తరువాత విసుగెత్తి 1800 రూపాయలకు డిక్రియిచ్చింది. 1959 జూలై లో order వేసినది. ఇప్పుడు 1961 జూలై పూర్తి అవుతున్నది ఇంతవరకు ఆ 1800 రూపాయలు గని యజమాని దగ్గర నుంచి కలెక్టరు వసూలు చేయలేదు. కలెక్టరుకు land revenue arrears క్రింద collect చేసేందుకు అధికారం ఉన్నా ఈ విషయంలో ఏమి చేయలేదు. అదే రకంగా కృష్ణా మైనింగు కంపెనీలో సిలికాసిస్ జబ్బుతో బాధపడుతున్న 19 కేసులలో 8 కేసులకు మాత్రమే తీర్పు యిస్తే ఆ 8 కేసులలో ఒక్కదానికికూడ డబ్బు వసూలు చేసియిచ్చినటలేదు. ప్రభుత్వ కోర్టులలో యిచ్చిన దానిలోనే చాల అన్యాయం జరుగుతోంది. కార్మికులకు కావలసినది చేయడంలేదు. డబ్బు ఉన్న వాళ్ళు influence చేస్తున్నారు అనేగొడవలు ఉంటే, యిచ్చిన కేసులలో కూడ సంవత్సరాల కొలది జాప్యం చేస్తున్నారు. నాదగ్గర ఒక case ఉన్నది. 5, 6 పండ్లు అయింది సిలికాసిస్ జబ్బుతో బాధపడుతున్న వానికి అప్పటి కప్పుడు డబ్బుయిస్తే బాగుచేసుకుని బ్రతికేదానికి వీలు ఉంటుంది. కాని అతను చచ్చి, అతని భార్య చచ్చి minor గా ఉన్న బిడ్డలు పెద్దవాళ్ళు అయినదాకా యివ్వకుండా అన్ని అమలు జరుపుతున్నాము అని చెప్పుకుంటే ఉపయోగం ఏమిటి? కొత్తగూడెం mines లో Management కు workers కు agreement జరిగింది. వాళ్ళు ఎంత అందోళన చేస్తున్నా సంవత్సరంపైగా అయింది. ఆ agreement ను అమలు జరపకుండా ఉన్నారు. Wage Boards యిచ్చిన కనీస వేతనాలు కూడ అమలు జరుపుతున్నాము చక్కెర ఫ్యాక్టరీలలో నూలుబట్టల ఫ్యాక్టరీలలో అన్నారు. పండలపాక మిల్లు కాకినాడ సర్వారాయ textiles విద్యా మంత్రి గారికి కూడ వాటిని గురించి తెలుసు. తణుకు అక్కమాంబ textiles

AP—7 cnd.

హైదరాబాద్ D B R. Mills వీటిల్లో అసలు ధరలను Wages ను link up చేయాలనే సంగతి యిదివరకు అంగీకరించారు. పందిళ్లపల్లిలో ఉన్న రెండు మిల్లులలోకూడ అమలు జరపలేదు. ఆదోనిలో ఎంపి యజమాని క్రింద ఉన్న దానిలో యింతవరకు అమలుజరపలేదు. వరంగల్‌లో అసలు జరుపుతాము అనే పేరుతో ఒక పర్యాయం 550 మందిని రెండవ పర్యాయము 270 మంది కార్మికులను retrench చేయడం జరిగింది. సూరసుల కార్మికులలో 800 మందిని retrench చేసి scales అసలు జరుపుతున్నారు అంటే ఉపయోగం ఏమిటి? Retrenchment జరగకుండా అసలు జరపాల్సినది పోనిచ్చి retrenchment చేసి అసలు జరుపుతున్నాము అని చెప్పారు. జీత వేతనాలు నిర్ణయించి motor కార్మికుల విషయంలో రిపోర్టు వచ్చి సంవత్సరమో రెండేండ్లో అయింది. ప్రభుత్వం దగ్గర ఉన్నది. ఇంతవరకు దానిమీద orders ఏమీ pass చేయలేదు. Minimum wages బీడి కార్మికుల విషయంలో pass చేశారు. ఆ Schedule లో తెలంగాణాలో ఉన్న categories వ్రాయలేదు. అందులో తెలంగాణాలో ఉన్నవి వ్రాయలేదని ఆ చనువు తీసుకొని కొంతమంది యజమానులు అసలు జరుపము అన్నారు. ఈ రకంగా కార్మికులకు యివ్వాల్సినది అసలు జరుపకుండా అనేక సుగుణాలు ఉంటే ప్రభుత్వం అమలు జరుపుతున్నాము అంటే ఉపయోగం లేదు. P.W.D. మంత్రిగారు యిక్కడే ఉన్నారు. గత జూలై నెలలో electricity workers "మాకు ఇబ్బందులు ఉన్నాయి. అనేక సంవత్సరాలుగా చెప్పుకుంటున్నా చేయలేదు" అని సమ్మె చేస్తే ఆ సందర్భంలో మంత్రిగారి చుట్టూ మేము ఆ union ప్రతినిధి తిరిగి తిరిగి చెపితే వారు వాగ్దానాలు చేశారు. కొన్ని నెరవేర్చారు అనేమాట అంగీకరిస్తాము. Provident fund ఏర్పాటు చేయాలని చెప్పింది అమలు జరిగిందా అని మంత్రిగారిని అడుగుతున్నాను. వారు ఆర్డరు వేశారు, అక్కడ అసలు జరగడం లేదు. సంవత్సరం అయింది ఒక నెల రోజుల లోపల యివన్నీ చేస్తాము అన్నారు. Increment కు సంబంధించిన బాకీలు చెల్లిస్తున్నారు. కొంతవరకు చేశారు సంతోషమే. కాని Provident fund కు సంబంధించినది యింతవరకు అమలు జరపలేదు. వారు వేసిన ఆర్డర్లే యింతవరకు అమలు జరపలేదు. Electricity department లో ఉండే ఫోర్‌మన్స్ యొక్క categorisation, వాళ్ళయొక్క జీతాలు fix up చేస్తాము అన్నారు. ఇంతవరకు Fix up కాలేదు. fix up అయిన తరువాత ఎవరో question mark వేశారట మళ్ళీ క్రిందికి పోయింది. Work charged, nominal muster roll వీటిని గురించి వెంటనే చేస్తాము 2 నెలలు కాకపోతే మూడు నెలలలో చేస్తాము అన్నారు. నేను, ఆ సంఘంయొక్క అధ్యక్షులు మంత్రిగారి వద్దకు వెళ్ళి అనేక పర్యాయములు చెప్పుకున్నాము. చెప్పుకున్నప్పుడల్లా వెంటనే phone తీసుకుని యిది scandalous గా ఉన్నది, దీనిని గురించిన కాగితాలు ఏమి చేశారు అంటే ఏదో సమాధానం వస్తుంది. Phone లో మరల నెల రోజులలో చేస్తాము అంటారు. నెల, నెల అని సంవత్సరం అయింది. ఇప్పుడు ఏ దశలో ఉన్నది? Nominal muster roll, work charged వాళ్ళు ఏరోజు పని ఆరోజు చేసుకుని పోయేవాళ్ళు కాదు. 5 ఏండ్లు 7 ఏండ్లనుంచి ఉన్నవాళ్ళు. మూడేళ్ళు ఏండ్లు ఉన్నవారికి కొన్ని facilities యివ్వండి. Permanant workers కు

ఏ scales యిస్తారో వీళ్ళకు ఆ scales యివ్వండి. ప్రాజెక్టు పూర్తి అయి ఉద్యోగాలు లేకపోతే క్రొత్త ప్రాజెక్టులలో preference యివ్వండి అని చెప్పాము. ఇవి reasonable కోరికలే అన్యాయం ఏమి లేదు. గొంతెమ్మ కోరికలు కావు అంటారు. కాని యింతవరకు అమలులోకి రాలేదు. ఏఉద్యోగస్థులు ఈమంత్రివర్గానికి అడ్డంవస్తున్నారు? ఈవిధంగా ఎందుకు ఆలస్యం జరుగుతున్నది. మంత్రిగారు చేసిన వాగ్దానం ప్రకారం "మేము యివ్వం" అని ఒకమాట చెప్పండి. కాని కాగితం నాదగ్గరికే రావడంలేదు అనిచెప్పడం ఏరీతిగా న్యాయం అవుతుంది? అదేవిధంగా Highways workers విషయం. Highways workers కు తెలంగాణాలో ఉన్న రేటే ఆంధ్ర ప్రాంతంలోకూడ యివ్వండి. తెలంగాణాలో రు. 42-45 యిస్తున్నారు. అది చాలదు. ఎక్కువచేయమని వాళ్ళు అడుగుతున్నారు. కనీస వేతనం క్రింద పట్టణాలలో 60 రూపాయలు, మిగతా స్థలాలలో 56 రూపాయలు ఉండాలని ప్రభుత్వం అంగీకరించింది. Pay Committee అంగీకరించింది. రు. 60 చాలదు, 90 రూపాయలు కావాలి అవసరాలనుబట్టి అని చెప్పుకుంటున్నారు. ఆ 90 రూపాయల సంగతి అటు ఉంచి ఈలోపల దీనినికూడ అమలుజరపలేదు. ఈసెషన్ ఆగస్టు 12వ తేదీదాకా ఉంటుంది. కాబట్టి మంత్రిగారు త్వరగా చేయాలి. లేకపోతే రోజు వారిదగ్గరకు వెళ్ళి ఏమిచేశారు అని కనుక్కోవలసిన పరిస్థితి వస్తుంది. వారి అమూల్యమైన time పాడుచేయడం అవుతుంది. కాబట్టి త్వరగా దానిని పరిష్కారం చేయించే మార్గం చూడమని చెపుతున్నాను. అన్ని రాష్ట్రాలలో కరువుభత్యం nominal గా 5, 10 రూపాయలు మినహాయించి మిగిలినది అంతా జీవితంలో కలిపారు. మనప్రభుత్వం 'ఆలోచిస్తున్నాం ఆలోచిస్తున్నాము' అంటున్నారు తప్పితే దానిని ఎప్పుడు అమలుజరుపుతారో తెలియదు. ఆఖరికి మాకు డబ్బులేదు దీనివల్ల ఒకకోటి అవుతుంది 2 కోట్లు అవుతుంది కాబట్టి సాధ్యంకాదు అంటారు. కేంద్ర ప్రభుత్వం యిచ్చిన స్కేల్స్ చాలవని ఆందోళన జరుపుతూ ఉన్నారు. కేంద్రప్రభుత్వం స్కేల్సుకు మన స్కేల్సుకు చాలతేడా ఉన్నదనే సంగతి అందరకు తెలుసు. కనీసం ఆచుట్టుప్రక్కల రాష్ట్రాలలో చేసినమేరకు అయినా చేసేందుకు మనప్రభుత్వం తయారుకాకపోతే ఈసమస్యలు ఎట్లా పరిష్కారం అవుతాయి? అంతా సవ్యంగా అమలు జరుగుతున్నదని గవర్నరుగారికి ఎలా ఆత్మ సంతృప్తి వచ్చిందో నాకు అర్థంకావడంలేదు.

*మిస్టర్ స్పీకరు:*—మొదట మంత్రులు వ్రాసిపెట్టారు అన్నారు. ఇప్పుడు గవర్నరుగారు అనడం న్యాయంకాదు.

*శ్రీ వి. సుందరయ్య:*—గవర్నమెంటు ఈరకంగా చెపితే గవర్నరుగారు check up చేయాలి. Private గానైనా సలహాచెప్పి ఉండాలి. వారుకూడ tours ఎక్కువచేస్తూ ఉంటారు. వారికీ పరిస్థితులు తెలుసు. కనుక సలహాచెప్పి ఆరకంగా చేయించకపోవడం విచారకరము. వర్కర్సుకు సంబంధించి చెప్పవలసిన విషయములు యింకా చాల వున్నాయి. ఆ విషయములను నేను ప్రత్యేకంగా తెలియజేయదలచుకొన్నాను. కార్మికులకు సంబంధించిఅలాగే ప్రభుత్వోద్యోగులకు సంబంధించి మేము నెగోసియేషన్సకమిటీ

ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం చెప్పింది. సమాధానము కనుక రాకపోయినట్టయితే ప్రభుత్వం దానిని గుర్చి నిర్ణయిస్తుందని, దాని నిర్ణయం ప్రకారం వినాలని చెబుతున్నారు. ఇంక నగ సిటిజన్ కమిటీ ఎందుకు? అది ప్రభుత్వం యిప్పుడు చేస్తున్నపనే. క్రొత్తగా చేసించేదేమి అని నేను అడుగుతున్నాను. భేదాభిప్రాయం వచ్చినప్పుడు, అంగీకారం కుదరనప్పుడు ఆర్బిట్రేషన్‌కు పంపించాలనే సూత్రాన్ని శ్రీ నందా గారు కూడ అంగీకరిస్తున్నారు. ఇక్కడ మాత్రం దానిని అంగీకరించకపోవడం సరికాదు. దానిని గుర్చి ప్రభుత్వం ఆలోచించాలి.

ఇక తెలంగాణాకు ఖర్చు పెట్టిన డబ్బు గూర్చి గత సమావేశంలో చెప్పారు. తెలంగాణాకు వున్న సెక్యూరిటీస్, రెవిన్యూ సర్‌ప్లసులోని డబ్బు ఆంధ్ర ప్రాంతంలో ఖర్చు పెట్టడం జరిగింది. గవర్నరుగారి ఉపన్యాసంలో దీనిని గూర్చి సెలవనే లేదు. తెలంగాణాలో అనుకున్నదానికంటే నాలుగుకోట్లు అధికంగా ఖర్చు పెట్టామని అన్నీ సవ్యంగానే వున్నాయని మాత్రమే వక్కాణించారు. అయితే తెలంగాణాకున్న 12 కోట్ల సెక్యూరిటీ రెవిన్యూ సర్‌ప్లస్‌లోని 12 కోట్లు యింకా నాలుగైదు కోట్లు అదనంగా కలిపి యీ అయిదు సంవత్సరములలో ఖర్చు పెట్టినట్లైతే తెలంగాణా యిప్పటికంటే చాల అభివృద్ధి అయివుండేది. కాని ఆ మొత్తానికి సరిపడా యివ్వకుండా, అభివృద్ధి కాస్త జరిగినా దానిలోని లాభం అంతా యిప్పటికీ యింకా చాల బాకీపడివున్నట్లు తేలుతుంది. వారి డబ్బు మనం ఖర్చు పెట్టుకుని వడ్డీ కూడ యివ్వలేదు. వెనుకబడిన ప్రాంతం అంటూ ఒక ప్రక్కన చెబుతూ, రెవిన్యూ సర్‌ప్లసెస్ అంతా ఆవిధంగా చేస్తుండడం ఆంధ్ర ప్రదేశ్‌కు లాభకారం గాని ఐక్యతకు దోహదం కాని ఎంతమాత్రం కాదని మనవి చేస్తున్నాను. ఈసమయంలో నాదొక సూచన వుంది ప్రభుత్వం ప్రణాళిక రు. 305 కోట్లకు వేసుకొని అందులో 200 కోట్లు ఆంధ్రకు, రు. 105 కోట్లు తెలంగాణాకు ఖర్చు పెట్టదలమ నున్నది, యీ ప్రపోర్షన్ మార్చి 170 కోట్లు యిక్కడ ఖర్చు పెట్టి, 130 కోట్లు అక్కడ ఖర్చు పెట్టితే కొంత వరకయినా అభివృద్ధి జరుగుతుంది. అదిసరిపోదు అనుకుంటే ధనవంతులపై పన్ను వేయండి. కేంద్ర ప్రభుత్వముతో దెబ్బలాడి యింకా తీసుకురండి. అంతేగాని, తెలంగాణా రిజర్వ్స్, సర్‌ప్లసెస్ అన్ని ఆంధ్రప్రాంతములో ఖర్చు పెట్టేసి, మీకు భవిష్యత్తులో అభివృద్ధి చేస్తాం అనడం ఎవరికీ సంతృప్తిని కలగించే విషయం కాదు. ఇది చాలసీరియస్ క్వశ్చన్. అధ్యక్షా, దీనిపై డిబేటుకు అవకాశం యివ్వవలసిందిగా బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో మీముందు ప్రతిపాదిస్తాం. మంత్రిగారు కూడ అంగీకరిస్తారనుకుంటాను. దానిని సవ్యంగా అన్ని పార్టీలు చర్చించి యీ అనుమానాలు పోగొట్టడానికి ఒక మార్గం చూడాలి. లేకపోతే యిది ఎప్పుడూ రాజుతువుండే మంట వలె తయారవుతుంది. ప్రజలలో చీలికలు మరింత వృద్ధి చెందుతవని మనవి చేస్తున్నాను. దీనిని గూర్చి ఆలోచించవలసిందిగా కోరుచున్నాను.

ఈ సందర్భములో సెక్రటేరియట్ బిల్డింగ్సు గూర్చి చెబుతాను. ఇప్పుడు [illegible] లక్షల రూపాయలు అద్దెగా యిస్తున్నాం, ఈ బిల్డింగు కడితే. ఒక కోటి యాభై లక్షల రూపాయలతో వడ్డీతోసహా ఏడున్నర లక్షలు మిగులుతుంది, మాకు [illegible] పుంటుంది అని అంటున్నారు, ఇవి చాల తప్పుడు ఆర్థిక [illegible] ఈ కోటి యాభై లక్షలు ఒక ప్రాజెక్టు

నిర్మాణానికి ఖర్చు పెడితే దీనివలన మన రాష్ట్రానికి వచ్చే ఆదాయం, లాభం ఎంత వుంటుందో ఆలోచించండి. ఒక ఎకరం సాగు చేయడానికి సగటు 500 రూపాయలు అవుతుందనుకోండి. కోటి రూపాయలకు 20 వేల ఎకరాలు సాగవుతాయి. ఎకరానికి పది బస్తాల చొప్పున 20 ఎకరాలకు రెండు లక్షల బస్తాలువస్తాయి. బస్తా 25 రూపాయలు చొప్పున వేస్తే, 50 లక్షల రూపాయలు వస్తుంది. అంటే ఈ విధంగా కోటి యాభై లక్షలు ఖర్చు పెడితే దానిపై 75 లక్షలు వస్తుందన్నమాట. దానిలో ఎకరానికి 15 రూపాయలు పన్ను వేస్తే 30 వేల ఎకరాలకు 6 లక్షల రూపాయలు వస్తుంది. ఇంకా అందులో సర్‌చార్జివగైరాలున్నాయి. సంవత్సరానికి 71 లక్షల రూపాయల పంట వస్తుంద. కనుక ప్రభుత్వం తలపెట్టినది చాలా నష్టకరంగా వుందని చెబుతున్నాను. ఈ రకమైన స్కీమ్సు వుండగా, దానినిముందు తీసుకొనడం సమంజసమైన విషయంకాదు. వ్యవసాయం గాకపోతే పరిశ్రమలమీద యీ మొత్తం పెట్టుబడిగా పెడితే యింకా ఎక్కువ రిటర్న్ వస్తుంది. కొంతకాలం ప్రజలకు తిండి, గుడ్డ సమస్యతీరేంతవరకు, దీనిని ఆపండి. కొంతకాలం అద్దె బిల్డింగులోనే వుండనివ్వండి. హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్సు కొరకు మనమెట్లాగు ప్రదక్షిణచేయక తప్పదు. ఈరోజు మన ఆర్థిక పరిస్థితినిబట్టి కూడ యిప్పుడు ఆ బిల్డింగ్సు కొరకు ఖర్చు పెట్టడం అనవసరం. అంతగా కావాలనుకుంటే 50 లక్షలతో అక్కడనే 7 అంతస్థులతో ఒక building కట్టండి. అది చాలకపోతే యింకొక ఫ్లోర్ వేసుకోవచ్చు. ఈరోజున M.L.A. క్వార్టర్సు కొరకు 30 లక్షల రూపాయలు ఖర్చుపెట్టారు. తిరిగి అక్కడ 30 లక్షలతో కట్టాలనుకునేది యిదేమి ప్లాను? అని అడుగుతున్నాను. ముందు ప్రజలకు తిండి, గుడ్డ, ఉద్యోగావకాశాలు కలుగజేసిన తరువాత వంద ఎకరాలను, వెయ్యి ఎకరాలు తీసుకొని బ్రహ్మాండమైన బిల్డింగు కట్టండి, మొదట, యిప్పుడున్నచోట, దీనిప్రక్కనే కడతామన్నారు. అది అంతా కొండలుదాటింది. తరువాత బేగంపేట చెరువులోకి వచ్చింది. రేపు యింకా ఎక్కడకు పోతుందో తెలియదు. మొదట కోటి రూపాయలన్నారు. ఎయిర్‌కండిషన్‌తో కోటి యాభై లక్షలు అంటున్నారు. హైదరాబాదులో మే నెలలో తప్ప ఎయిర్‌కండిషన్ చేయవలసిన అవసరమేమి వచ్చింది. కోటి యాభై లక్షలన్నది అది పూర్తియేసరికి సులభంగా రెండు, మూడు కోట్లకు అయిపోతుంది. కనుక దీనిని విరమించకోవాలని నా అభిప్రాయం

ఇంక గుల్హాతీ కమిషన్ విషయముంది. ఈ విషయములో ఎవరికీ భేదాభిప్రాయంలేదు. ఈ రోజు పేపర్లో మైసూరు పి. డబ్లు. డి. మంత్రి ఏమి చెబుతున్నారో చూడండి. ఈ కమిషన్ ఏమి చెప్పినాసరే కేంద్ర ప్రభుత్వం ఏమి చెప్పినాసరే మేము కోర్టుకు పోతాం అంటున్నారు. ఇది వచ్చినవెంటనే మీరు కేంద్ర ప్రభుత్వాన్ని అడగవలసి వుంటుంది. ఈ విధంగా మీరు-51 ఒడంబడిక గుర్తించము, కమిషన్ వారు చెప్పినాసరే, కేంద్ర ప్రభుత్వం ఏమి చెప్పినాసరే, కోర్టుకు పోతాం అని తీర్మానం చేసినప్పుడు ఈ కమిషన్ యింక ఎందుకు? అని అడుగుతున్నాను. 51 ఒడంబడికకు నిలబడతారా లేదా అని మన ప్రభుత్వం ఎందుకు అడగదు? ఇదివరకు విశ్వనాథంగారు (ప్రజా పార్టీ వారు) ఈ కమిషన్‌తో కో-ఆపరేట్ చేయకండి అని చెపితే పున్నసంగతింతా

చెప్పి మనకేసు ఆర్గ్యుచేస్తాం అన్నారు. ఇలా మొండికేసే వాళ్లతో ఏమి ఆర్గ్యు చేస్తాం? సంప్రదింపులు ద్వారా రాష్ట్ర సమస్యలకు పరిష్కారం చేసే యీ కమీషన్ నియామకము జరిగింది. కాని యీ కమీషన్ ఏమి చెప్పినాసరే, కేంద్ర ప్రభుత్వం ఏమి చెప్పినసరే, 41 % నీరు వచ్చేవరకు కోర్టుకు వెళతాం అని అంటుంటే యింక యీ కమిషన్ ఎందుకు అని నేను అడుగుతున్నాను.

దానినిగురించి తగినచర్యలు మంత్రివర్గ స్థాయిలోనే తీసుకోవచ్చు. కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకంగా బహిరంగంగా ఇతరపక్షాలు గుల్హాటీ కమిషనువల్ల రాబోయే చిక్కులగురించి ప్రచారం చేస్తూనేవున్నాయి. ప్రమాదంవున్నది. అది మైసూరు పి. డబ్ల్యు. డి. మంత్రి చేసిన ఉపన్యాసములతో యీప్రమాదం మరింత ఎక్కువగ కనిపిస్తున్నది. నేను యిది ఒక పార్టీసమస్యగాకుండా కాంగ్రెసు పార్టీవారుకూడ ప్రజలలోనికిపోయి యీప్రమాదం గురించిచెప్పి జాగ్రత్తగా వుండమని చెప్పాలి. అట్లా చేయక, ఏమి జరుగడంలేదని యిప్పుడు ప్రజలకు చెప్పితే, తీరా ప్రమాదం జరిగితే చేతులు కాలినతరువాత ఆకులుపట్టిన రీతిగానే వుంటుంది. మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వమును అడుగుతూ వుండవచ్చు, జాబులు వ్రాస్తూండవచ్చు కాని అంతమాత్రాన ప్రజలకు తెలియదు. మనం మన ప్రజలకు చెప్పవలసివుంటుంది. దురదృష్టవశాత్తు సుప్రీము కోర్టుకు రిఫర్ చేస్తే పోతుందని సంజీవరెడ్డిగారు ఒక స్టేటుమెంటు యిచ్చారు. అందుముందు 1951 ఒప్పందానికి నిలబడాలంటారు. సర్దుబాట్లు కావాలంటే కూర్చుని చేసుకోడానికి నాకు అభ్యంతరం లేదు. ఇప్పుడు సుప్రీం కోర్టుకు పోతాం అంటున్నారు నేను ఒక్క ఆంధ్రనుమాత్రమే దృష్టిలో పెట్టుకుని చెప్పడంలేదు, మొత్తం భారతదేశ మును దృష్టిలో పెట్టుకుని దీనిని జరుగనివ్వటం నష్టంఅని చెబుతున్నాను, అందుచేత ప్రజలను కాన్ఫిడెన్సులోకి తీసుకొని యీవిధానం తప్పుఅని చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం మనంచెప్పినమాట ఎట్లాగూ వినడంలేదని స్పష్టంగా కనబడుతోంది. మనతో సంప్రదించకుండానే కమిటీని వేసింది. మనం రీజనబుల్ సూచనలు యిచ్చినప్పటికీ ఒకప్రక్క రీజనబుల్ అని అనుకుంటూ కూడ వాటిని త్రోసి పుచ్చారు. రీజనబుల్ ప్రపోజల్సు మన ప్రభుత్వం ఇతరపార్టీలు — అన్నీ యిస్తు న్నప్పటికీకూడ మన ప్రజలలో విచ్ఛిన్నం తేవడానికి వారు ప్రయత్నంచేస్తున్నారు. ఈ పరిస్థితులలో పరిశ్రమలగురించి నేను ఒకటి రెండు మాటలుచెప్పి ముగిస్తాను. ముఖ్యమంత్రిగారు హెవీ ఎలక్ట్రికల్ ప్లాంటును చీల్చడానికి వీలులేదు, ఒకచోటే యిక్కడ పెట్టాలి అన్నారు, పెట్టకపోతే ప్రభుత్వం ఏమి చేస్తుంది? కేంద్రం అనేక వాగ్దానాలు చేస్తున్నది. సింగరేణి కాలరీసును రెండవ ప్రణాళికలో విస్తృతం చేయాలని మూడేండ్లుగా దెబ్బలాడితే, అది ప్రభుత్వం స్వాధీనంలో వుండాలి అంటే కాదు పెత్తనం మాకు యిస్తేకాని డబ్బుయివ్వము అని రెండు సంవత్స రాలు ఆలస్యంచేశారు. ఈనాడు 30 లక్షల టన్నులు తయారుచేయవలసినది 29,25 లక్షల టన్నులకు దిగజారే పరిస్థితి కేంద్రప్రభుత్వమే తెచ్చింది. ఈమధ్య ఒక వార్త పత్రికలలో వచ్చింది. దానిని ఎక్స్పాండ్ చేయడంకోసం 20 కోట్ల రూపాయలు కావలసివస్తే ఆ ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వానికి చేతికి యిస్తేతప్ప ఆ 20 కోట్లు యివ్వము అని అంటున్నారు, రెండు పరాయిదేశాలు దెబ్బలాడు కుంటున్నట్లుగా మద్రాసు, వ్యాపారస్థుల ధోరణితో కేంద్రప్రభుత్వం వ్యవహరిస్తోంది.

దీనినిబట్టి ఆంధ్రప్రభుత్వం, ఆంధ్రదేశం ప్రజలు ఇండియాలో భాగం కాదన్నమాట. కేంద్రం యీరకంగా మాకేతికి యిస్తేతప్ప పెత్తనం మాకుయిస్తే తప్ప డబ్బు యివ్వను అంటుంటే దీనిని మన ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించవలసి వుంటుంది. పెన్సిలిన్ ఫ్యాక్టరీ పెట్టమన్నాము, లోకార్బనైజేషను ఫ్యాక్టరీ పెట్టమన్నాము, బోధనులో న్యూస్‌ప్రింటు కాకపోయినా ఆర్డినరీ పేపరు మిల్లు అయినా పెట్టమన్నాము. గవర్నరుగారి ఉపన్యాసములో లక్షటన్నులు తయారుచేసే యినుము, ఉక్కుపరిశ్రమలు నెలకొల్పడానికి కృషిచేస్తున్నామన్నారు. ఊరికే చెప్పడంతో సరికాదు, వచ్చే అవకాశాలు ఏమిటి? మహారాష్ట్రంవారిది 390 కోట్ల ప్రణాళిక అయితే 110 కోట్లు కేంద్ర ఖర్చుచేస్తుంది. అసలు 500 కోట్లవరకు స్టేటు సెక్టారులోనే జరుగుతుంది. ప్రయివేటు సెక్టారులో అక్కడవున్న కోటీశ్వరులనుబట్టి 200, 300 కోట్లు పెట్టుకోడానికి అవకాశం వుంటుంది. మహారాష్ట్ర జనాభా మూడు కోట్ల తొంబది లక్షలు. మనరాష్ట్ర జనాభా మూడుకోట్ల అరువది లక్షలు. 30 లక్షలే ఎక్కువ. అయినా, మనకు 305 కోట్ల ప్రణాళికా. సెంట్రలు సెక్టారులో ఎంతవుందో తెలియదు. హెవీ ఎలక్ట్రికల్స్ యివన్నీ యిచ్చినప్పటికీ 50 కోట్లకు మించదు. మహారాష్ట్రవారికి 110 కోట్లు అంటున్నారు. ఇది దేశాన్ని ఇంటెగ్రేట్ చేయడంగాని, వెనుకబడివున్న ప్రాంతాన్ని ముందుకు తేవడం కాని కాదు. ఆంధ్రరాష్ట్రంకంటే వెనుకబడిన వాటికి యింకా ఎక్కువయిస్తే నాకు అభ్యంతరం లేదు. బిర్లా యజమాన్యం క్రింద సర్‌సిల్క్‌ను expand చేయడానికి ఒక అప్లికేషను పెట్టారని ప్రభుత్వానికి వచ్చింది. ప్రభుత్వంవారు అనేక పర్యాయాలు శాసనసభా వేదికలో చెప్పారు. బయట టన్ను వెదురు 30-50 రూ॥ లు అమ్ముతుంటే 1½-3 రూ॥ లకు వారికి యివ్వడానికి ఒక శాశ్వత అగ్రిమెంటు ఉన్నది. అదేరకంగా పవర్ ఆల్కహాల్ కూడ బయట రూపాయలు 1-12-0, 1-00 అమ్ముతుంటే 10 అణాలకు 14 అణాలకుయిచ్చే ఒడంబడిక తెలివితక్కువగా వ్రాసుకోడం జరిగింది. తీరా జరిగిన తరువాత దానిని అంత మేరకే వుంచిన తప్ప యింకా Expand చేసే దానికి కూడ యివ్వకూడదు. అట్లచేస్తే మన రిసోర్సెస్ ఒక ప్రయివేటు ఇండస్ట్రియల్‌కు యిస్తున్నాము తప్ప యింకొకటి కాదు. దీనిని కూడ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. నేను గత శాసన సభలో చెప్పాను. యిప్పుడు కూడ చెబుతున్నాను. హైదరాబాదులో నిరుద్యోగం ఎక్కువగా వుంటోంది. Proportionate గా ముస్లిమ్ ప్రజానీకంలో యిది ఎక్కువగా వుంటున్నది. హిందువులలో అసలు లేదని కాదు. దీనిని ఉపయోగించుకొని కొన్ని కుల తత్వాలు పెరుగుతున్నాయి. అందువల్ల ముఖ్యంగా హైదరాబాదులో నిరుద్యోగాన్ని పోగొట్టడానికి ప్రయత్నాలు చేయాలి. ఇందుకోసమే ఇండస్ట్రియల్ ఎస్టేటు పెట్టామనీ, కొన్ని కార్పరేషనులు పెట్టామనీ, 5 లక్షలు ఖర్చుపెట్టి ఎదో పెట్టామని అంటున్నారు. పెట్టినంతవరకు బాగానే వున్నది. పెద్దెత్తున హైదరాబాదులో నిరుద్యోగాన్ని తొలగించడానికి స్కీములు వేయాలి. Slums (మురికి పేటలు) బాగు చేయడానికి కృషి చేయకపోతే సమస్య పరిష్కారం కాకుండా గొడవలు వస్తాయి.

గవర్నరుగారు Law and Order విషయమై చాలసంతృప్తి వెల్లిడించారు. నేను ఎక్కువ చెప్పడం లేదు కాని ఒక్కవిషయమున్నది. ఈ మధ్య ఎం.ఎల్.ఎ. అయిన మల్సూరు ఎన్నికలు జరిగిన ఒక చోట నుంచి 2 మైళ్ళలోగల మరొక చోటకు పోతుంటే 10 మంది అడ్డం వచ్చి కర్రలతో కొట్టారు. ఈ రోజుకు కూడ ఒక చెవి వినపడకుండా పోయింది. (ఎవరు కొట్టేరనే విషయం అక్కర లేదను కోండి) పంచాయతీ ఎన్నికల సందర్భంలో పిచ్చిరెడ్డి అనే కమ్యూనిస్టు కార్య కర్తను ఒక గ్రామంలో కొట్టారు. ఎం. ఎల్. ఎ. అయిన బి. నర్సింహారెడ్డి మీద అట్లాగేదారుణ పరిస్థితి జరిగింది. దివి తాలూకాలో గ్రామంలో పోలీసు క్యాంపు వున్నది. ఉండగాకూడ ఒక్క మే నెలలో ఒక్క గ్రూపును 4 పర్యాయాలు దాడిచేసింది. గత పర్యాయం కూడ యిటువంటి ఉదాహరణలు కొన్ని యిచ్చాను. ఇప్పటికే ఆలస్యయం అయినది కాబట్టి వీటితో లాభం లేదు. ఇక ఎన్నికలు రాబోతున్నాయి. పలుకుబడిగలవారు దౌర్జన్య పద్ధతులవలంబించి ప్రతిపక్షాలను అణచడానికి ప్రయత్నిస్తారు. దీనికి ప్రభుత్వ బాధ్యత ప్రత్యేకంగా వుంటుంది. ప్రతిపక్షాలు అన్యాయాలు చేస్తున్నారు, ఉపన్యాసాలు చేస్తున్నారు అనే సంగతి కాదు. శాంతి భద్రతలు గవర్నరుగారనుకొన్నట్లుగా లేవు. మామూలు పరిస్థితులలోనే అనేక చిక్కులు కలుగుతున్నాయి. ఎన్నికలు వచ్చేసరికి మరింత ఎక్కువయ్యే ప్రమాదం వుంటుంది. అందుచేత రూలింగు పార్టీవారు తమ పార్టీని బలపరిచేవారి మీద ప్రత్యేకంగా ఒక కన్ను వేసి వుంచవలసి వుంటుంది. ప్రతిపక్షాలవారు యిటువంటి దారుణాలు చేయడం కష్టం. అధికారపార్టీ తరఫున వున్నవారు చేయడం తేలికైనపని. అన్యాయాలు, దౌర్జన్యాలు జరుగుతున్నప్పుడు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. లేకపోతే రాబోయే నెలలలో దేశంలో శాంతిభద్రతలు లేకుండా పోతాయి. నిష్పక్షపాతమైన ఎన్నికలకు కూడ వీలు లేకుండా పోతుంది. నల్లగొండ జిల్లాలో పంచాయతీ మీటింగు పెట్టుకోవాలంటె యిప్పుడూ కూడ పోలీసు పర్మిషను కావాలి. ఇదేమి స్వాతంత్ర్యమో, ఏమి civil liberties అనేది నాకు అర్థం కావడంలేదు. దీనిని గురించి ప్రభుత్వంవారు శ్రద్ధతీసుకోవాలని కోరుతున్నాను. గవర్నరుగారి ఉపన్యాసం లేకపోతే ప్రభుత్వం గవర్నరు ద్వారా యిప్పించిన ఉపన్యాసం ఉష్ట్రపక్షి సామెతలావున్నదె తప్ప యింకొకటి కాదని నా అభిప్రాయమును పునరుద్ఘాటిస్తూ ప్రజలు ఎదుర్కొనే సమస్యల గురించి జాగ్రతగా ఆలోచించాలని కోరుతూ నేను విరమిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— రేపు ఉదయం 8½ గంటలకు మళ్లా సమావేశం అవుదాము.

(The House then adjourned.)